

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM గుంటూరు : fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-5-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 113 పేజీలు: 12 వెల: 8.00

ఇరాన్‌పై మళ్లీ అమెరికా దాడి! 9లో

నల్లకోటు న్యాయవాదుల్లో 40% నకిలీలే!

# గొడ్డలి పార్టీ డ్రామాలు చెల్లవు

కోడికత్తి, గులకరాయితో ప్రజలను మోసం చేయలేరు..

వివేకా హత్యలో లబ్ధిదారు ఎవరో ప్రజలకు తెలుసు

దళిత డ్రైవర్‌ను హత్య చేసిన నిందితునికి వైకాపా రక్షణ

మాజీ సిఎం జగన్‌పై సిఎం చంద్రబాబు నిశిత వ్యాఖ్యలు



శనివారం 14 కండ్రిగ సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**చిత్తూరు, మే 23 ప్రభాతవార్త:** రాష్ట్రంను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్తుండటంతో గొడ్డలి పార్టీ ఫ్రస్టేషన్‌తో తట్టుకోలేక పోతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లా యాదమరి మండలం 14 కండ్రిగ గ్రామ సమీపంలో శనివారం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గొడ్డలి పార్టీనే అని వాఖ్యలు చేశారు. రాష్ట్రంను ఐదేళ్ళ పాటు పరిపాలించిన వైకాపా పార్టీ అకృత్యాలను వివరిస్తూ అదే గొడ్డలి పార్టీ నైజం అని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నోరు తెరిస్తే అపద్దాలు చెప్తున్నాడని, రెండు రోజుల క్రితం మీడియా ముందు వచ్చిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాయ నాటకాలు వేసి వెళ్ళారని ఆరోపించారు. తాను 48 సంవత్సరాలుగా రాజకీయాల్లో వున్నానని, తనపై నక్సలైట్లు తిరుపతి వద్ద 23 క్లైమోర్ మైన్స్ పెట్టి దాడి చేశారని, వెంకటేశ్వరస్వామి తనకు పునర్జన్మ ఇచ్చారన్నారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీలకు చోటు లేదని, సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం అన్నారు. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్ అంటూ సిఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరిగిన వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు సంబంధించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాటకాలు ఆడుతున్నారని, ఈ హత్యకు సంబంధించి అంతిమ లబ్దిదారులు ఎవరనే విషయం అందరికి తెలు సునన్నారు. వైఎస్ వివేకానందరెడ్డిని తాను హత్య చేసినట్లు ఇప్పుడు వచ్చి వైఎస్ జగన్ నంగనాచి మాటలు మాట్లా డుతున్నారని విమర్శించారు. అలాగే కోడికత్తి, గులకరాయి డ్రామాలు ఆడుతూ ప్రజలను మోసం చేసే ఎత్తుగడను వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవలంభించారన్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలో వున్న సమయంలో దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను హత్య చేసి డోర్ డెలవరీ చేశారని, డ్రైవర్‌ను హత్య చేసిన నిందిదుడికి వైకాపా అండగా నిలిచిందన్నారు. అలాగే కరోనా సమయంలో మాస్క్ అడిగిన పాపానికి ఓ దళిత డాక్టర్‌పై దాడి చేసి ఆపై వైకాపా ప్రభుత్వం ఆ డాక్టర్‌ను వేధించి ప్రాణాలు తీసిందని ధ్వజమెత్తారు. మరోవైపు కుటుంబ బంధాలపై సైతం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గొడ్డలి వేటు వేశారని, తల్లికి, చెల్లికి ఆస్తి ఇవ్వకుండా వేధిస్తున్నారని, తల్లికి తిండి పెట్టని వాడు పిన్నమ్మకు బంగారు గాజులు ఇస్తాడంట! అని ఎద్దేవా చేశారు. తల్లి, చెల్లిని చూడని వారు ప్రజలను ఎలా చూస్తారో చెప్పాలని ఆయన ప్రజలను ప్రశ్నించారు. అలాగే హిందూ దేవాలయాలపై దాడులు, అపవిత్ర కార్యక్రమాలు చేపట్టి ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. మరోవైపు పోలవరం, అమరావతి, పెట్టుబడులు, అభివృద్ధిపై గొడ్డలి పార్టీ అసత్య ప్రచారాలు చేస్తోందని ధ్వజమెత్తారు. వైకాపా అధికారంలో వున్న సమయంలో రాష్ట్రంలో నడి రోడ్డుపై పలువురి పీకలు కోసి వైకాపా నాయకులు వారి రక్తదాహం తీర్చుకున్నారని ఆరోపించారు. మరోవైపు రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌ను ప్రోత్సహించి రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేలా చేశారని, జంతు రక్తంతో కటౌట్‌లకు అభిషేకాలు చేసి రప్పా.. రప్పా.. అంటూ రంకెలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. అలాగే వైకాపా నాయకులు కారు కింద సొంత పార్టీ కార్యకర్త సింగయ్యను తొక్కించారని, కడపలో వైఎస్ వివేకానందరెడ్డి హత్య వ్యవహారంలో కీలకమైన పెద్ద దస్తగిరిని హత్య చేశారని ఆరోపించారు. మరోవైపు కులాలు, మతాలు,ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి వైకాపా >>2

## బిజెపికి రాజ్యసభ టిక్కెట్టు ఇవ్వలేం

తేల్చిచెప్పిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో త్వరలో జరుగనున్న రాజ్యసభ స్థానాల ఎన్నికల్లో తమకు ఒక సీటు కేటాయించాలన్న బిజెపి అభ్యర్ధనకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు నో చెప్పినట్లు సమాచారం. ఇప్పటికే బిజెపికి రాజ్యసభ సీటు కేటాయించిన క్రమంలో మళ్లీ సీటు ఆశించడం సరికాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారంటున్నారు. గత వైఎస్సార్సీపీ హయాంలో ఆ పార్టీ తరఫున రాజ్యసభకు ఎన్నికైన పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీతో పాటు, కూటమి అధికారంలోకి వచ్చాక టీడీపీ తరఫున రాజ్యసభకు వెళ్లిన సానా సతీశ్ పదవీ కాలం వచ్చే నెలలో ముగుస్తోంది.దాంతో శాసన సభలో మెజారిటీ దృష్ట్యా ఈ నాలుగు స్థానాలూ కూటమికే దక్కేఅవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. సీఎం చంద్రబాబు రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై ఇంకా పూర్తిస్థాయిలో దృష్టి సారించలేదు. మహానాడు పూర్తయ్యాక, >>2



## మూడోసారి పెట్రో షాక్

పెట్రోలు 87 పైసలు, డీజిల్ 91 పైసలు పెంపు

పది రోజుల్లో దాదాపు రూ. 5 పెరిగిన ధర

**ముంబయి,మే 23:** సామాన్య, మధ్య తరగతి ప్రజలపై మరోసారి ఇంధన ధరల భారం పడింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇవాళ పెట్రోల్, డీజిల్ ధరలను మళ్లీ పెంచాయి. తాజా పెంపుతో పెట్రోల్‌పై లీటర్‌కు 87 పైసలు, డీజిల్‌పై 91 పైసలు పెరిగాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ. 99.51కి చేరగా, డీజిల్ ధర రూ. 92.49కి చేరుకుంది. గత 10 రోజుల వ్యవధిలో ఇంధన ధరలను పెంచడం ఇది మూడోసారి. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలకారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన ముడిచమురు ధరల భారాన్ని చమురు కంపెనీలు దశలవారీగా వినియోగదారులకు బదిలీ చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఈనెల 15న లీటరుకు ఏకంగా రూ. >>2



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో

## కీలక చర్చలు

ప్రధాని మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో భేటీ

ఇరాన్ సంక్షోభం ప్రత్యేక ప్రస్తావన

**న్యూఢిల్లీ, మే 23:** నాలుగు రోజుల భారత పర్యటనకు వచ్చిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో శనివారం ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. వాణిజ్య, భద్రత సహా కీలక రంగాలపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ట్రంప్ తరఫున మోడీని వైట్‌హౌస్‌కు ఆహ్వానించారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక భారత్‌అమెరికా మధ్య వాణిజ్యం విషయంలో విభేదాలు తలెత్తిన విషయం >>2

## గాలివాన బీభత్సం

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో శనివారం సాయంత్రం తరువాత భారీ గాలివాన బీభత్సం సృష్టించింది. ఏపీలోని అనకాపల్లి, కాకినాడ, తెలంగాణలోని నాగర్‌కర్నూలు జిల్లాల్లో గాలితో కూడిన వర్షం అల్లకల్లోలం సృష్టించింది. గాలివాన బీభత్సం కారణంగా ఏపీలో ఇద్దరు, తెలంగాణలో ఒకరు మృత్యువాత పడ్డారు. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.అనకాపల్లి జిల్లా నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో దాదాపు అరగంట పాటు గాలి, వాన రావడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. రమణయ్యపేట, ముకుందరాజుపేట, దోసల పాడు, చీడిక, జి.జగన్నాథపురం, గొడిచర్ల, దొంకాడ, చినదొడ్డిగల్లు, కాగిత జాతీయ, రహదారి వంటి >>2



వీచిన ఈదురు గాలులకు నారువ గ్రామంలో నేలకొరిగిన అరటి పంట

## ఈదురు గాలులకు భారీగా పంటనష్టం

అరటి రైతులకు కోలుకోలేని దెబ్బ

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), మే 23 ప్రభాతవార్త:** అది నిన్నటి దాకా ఆ పచ్చని తోటలను చూసి మురిసిపోయిన కళ్లు.. చేతికందే పంటతో అప్పులు తీరిపోతాయని, ఇల్లు గడుస్తుందని ఆశపడ్డ గుండెలు. కానీ, ఆ ఆశలన్నీ ఒక్క రాత్రిలోనే గాల్లో కలిసిపోయాయి. ప్రకృతి కన్నెర్ర జేయడంతో రణస్థలం మండలం నారువ గ్రామంలోని అరటి రైతులు కోలుకోలేని ఆవేదనలో మునిగిపోయారు. శుక్రవారం రాత్రి ఒక్కసారిగా వీచిన ఈదురు గాలులు నారువ గ్రామ రైతుల పాలిట శాపంగా మారాయి. ఎంతో కష్టపడి, కంటికి రెప్పలా కాపాడుకుంటూ పెంచిన సుమారు 60 ఎకరాల అరటి తోటలు ఈ గాలుల ధాటికి పూర్తిగా నేలకొరిగాయి. పచ్చగా కళకళలాడాల్సిన తోటలన్నీ ఇప్పుడు విరిగిపడి స్మశానాన్ని తలపిస్తుంటే, ఆ దృశ్యాన్ని చూసి రైతులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. **ఒక్క రాత్రిలో అపార నష్టం:** ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా గ్రామానికి చెందిన నిద్రబంగి సూరిరెడ్డి, బోయి >>2



## ప్రభుత్వ విప్‌కు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా

**విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ఆర్ కడప జిల్లా రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన ప్రభుత్వ విప్ పదవికి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి అందజేశారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో శనివారం రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తనపై వచ్చిన పలు ఆరోపణలు, నెలకొన్న వివాదాలపై వివరణ ఇచ్చారు. అనంతరం వ్యక్తిగత కారణాలతో విప్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు పవన్‌కు తెలిపారు.అవన్ని పరిష్కరించుకున్న తరువాత బాధ్యతాయుతమైన పదవులను ఇస్తే నిర్వహిస్తానని శ్రీధర్ తమ పార్టీ >>2

## డబులింజన్ సర్కార్ వల్లే ఇబ్బడి ముబ్బడిగా ఉద్యోగాలు

ఎపికి ఎక్కువ నిధులు తేవడంలో సిఎం చంద్రబాబు సక్సెస్

రోజ్‌గార్ మేళాలో పాల్గొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

ఇప్పటి దాకా 12లక్షల మంది నియామకాలు పూర్తి



శనివారం గుంతకల్లులో నూతనంగా ఎంపికైన ఉద్యోగులకు నియామక పత్రాలు పంపిణీ చేస్తున్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**అనంతపురం, మే 23, ప్రభాతవార్త బ్యూరో :** దక్షిణ భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెంతుతోందని, డబుల్ ఇంజన్ సర్కార్‌లో కేంద్రం నుంచి నిధులు ఎక్కువ తీసుకురావడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సఫలీకృతులయ్యాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు మించి ఉద్యోగ కల్పనలో ముందుందని, వైరవిలకు, అవినీతికి ఆస్కారం కల్పించకుండా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ దేశ సేవకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా 47 ప్రాంతాల్లో ఒకేసారి రోజ్ గార్ మేళా కార్యక్రమం నిర్వహణతో 51,000 మందికి పైగా యువతకు నియమక పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం గుంతకల్లు రైల్వే ప్రభాత్ క్లబ్‌లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన యువతకు నియామక పత్రాల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన రోజ్‌గార్ మేళా కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, ఎడిఆర్ఎం బి.ఎస్.శివప్రసాద్, డివిజనల్ పర్సనల్ అధికారి హెచ్.ఎల్.ఎన్ ప్రసాద్, తదితర రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోజ్‌గార్ మేళాలో ఉద్యోగ నియామక పత్రాలు పొందుతున్న పలువురు అభ్యర్థులను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్, అధికారులు వర్చువల్‌గా వీక్షించారు..ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కల్పన మరియు రోజ్‌గార్ మేళా భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ చేపట్టిన అతిపెద్ద కార్యక్రమం 'రోజ్‌గార్ >>2



## మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదం

కోట్లల్లో ఆస్తి నష్టం

**ముంచంగిపుట్టు మే 23 ప్రభాతవార్త:** మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో ప్రాజెక్టుకు కోట్లల్లో ఆస్తి నష్టం సంభవించింది. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆంధ్ర ఒడిస్సా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వ హిస్తున్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో ఆరు జనరేటర్ల సహాయంతో 120 మెగా >>2

## ఐక్య ఉద్యమాలతో ఫాసిస్ట్ శక్తుల కట్టడి

అభ్యుదయ రచనలతో ప్రజల్లో చైతన్యం

అరసం 23వ రాష్ట్ర మహాసభల్లో వక్తలు



**తిరుపతి,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ప్రగతిశీల శక్తులు, వామపక్ష వాదులు తమ ఎజెండాలను పక్కనపెట్టి ఐక్య ఉద్యమాలు నిర్మిస్తేనే దేశంలో ఫాసిస్ట్ శక్తులను కట్టడి చేయవచ్చునని ప్రజాస్వామ్య రచయితల వేదిక జాతీయ సమన్వయకర్త ఆచార్య కాత్యాయని విద్మహే పేర్కొన్నారు. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర 23వ మహాసభలు తిరుపతిలో శనివారం ప్రారంభమయ్యాయి. గంధమనేని శివయ్య కృష్ణారెడ్డి భవన్ లో ఉదయం అరసం జెండాను రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ పి సంజీవమ్మ ఆవిష్కరించారు.అనంతరం జరిగిన ప్రారంభ సభలో డాక్టర్ కాత్యాయని విద్మహే మాట్లాడుతూ ఫాసిజానికి వ్యతిరేకంగా కమ్యూనిజం ను సుస్థిర పరచేందుకు అరసం ఏర్పడింది అన్నారు. నాటి నుండి రచయితలు చేసిన అనేక రచనలు సమాజం లో చైతన్యం తీసుకు వచ్చాయని అన్నారు. నేడు ప్రగతి శీల శక్తులు అనైక్యంగా ఉన్నాయని, ఫాసిస్టు శక్తులు మాత్రమే ఐక్యంగా ఉన్నాయని తెలిపారు. ఈ ధోరణి దేశానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రగతి శీల శక్తులకు ఎవరి ఎజెండాలు వారికి ఉన్నా, ఐక్య కార్యాచరణను బలంగా ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. అభ్యుదయ ఉద్యమాల్లో అస్తిత్వం ఉండడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని,

ఐక్య వామపక్ష ఉద్యమాలు బలపడితే దేశాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. ప్రశ్నించే వారిపై అర్బన్ నక్సలైట్లు అని ముద్రవేసి, కేసులు పెట్టడాన్ని తప్పుపట్టారు. ఈ నేపథ్యంలో లౌకిక, ప్రజాస్వామ్య, వామ పక్ష వాదులు ఏక తాటి పైకి వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సభాధ్యక్షుడు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయమైన భారతదేశం ఏర్పడుతుందని సంఘసంస్కరణ ఉద్యమం నిరూపించిందని అన్నారు. విచ్చలవిడి తనంతో అసమానతలు పెరిగి , దోపిడి దారులు ఎక్కువ అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు ప్రజాస్వామ్యం అని, అధికారం లోకి వచ్చాక తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. మతాల పరంగా రచనలు చేసి సోషల్ మీడియాలో రెచ్చ గొడుతున్నారని విమ ర్శించారు. నేడు అరసం మహాసభల్లో కూడా రచయితల ఐక్యత అనివార్యం అని తీర్మానాలుచేయడం శుభ పరిణామమన్నారు. సమాజం >>2



## ఎండ మంటలు

కృష్ణా జిల్లా కానుమోలు: 45.8°

అనకాపల్లి జిల్లా మాకవరపాలెం: 45.5°

**విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. రోజు,రోజుకు ఎండలు ముదురుతున్నాయి.ఇంచుమించు రాష్ట్రమంతటా ఒకే వాతావరణం కన్పడుతుంది.ఎండకు ప్రజలు బయటకు రాలేని పరిస్దితి.నిత్యజీవనం భాగంగా చిరు వ్యాపారాలు నిర్వహించే వారు ఎండలో అల్లాడుతున్నారు.ముఖాలకు ముసుగులు వేసుకుని, ఎండ వేడిమి తట్టుకునే చలువ కళ్ళాద్దాలు పెట్టుకుని బయటకు వస్తున్నారు.వడదెబ్బకు అనారోగ్యంతో ఉన్న వృద్దులు మృత్యువాత పడుతున్నారు. ఒకటి రెండు చోట్ల భవన నిర్మాణ,కార్మికులు,వాహనచోదకులు వడదెబ్బతో మరణించారు.నుడు ఒక్క రోజూ వివిధ జిల్లాల్లో ఆరుగురువడదెబ్బతో మృత్యువాత పడ్డారు.వడదెబ్బ మరణాలను అధికారికంగా ఎటువంటి నిర్దారణ జరుగలేదు,ఇప్పటి గత నెల రోజులుగా వడదెబ్బకు సుమారు 400ల మంది మరణించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.ఇక శనివారం కృష్ణా జిల్లా కానుమోలు 45.8 డిగ్రీలు, అనకాపల్లి జిల్లామాకవరపాలెంలో 45.5 డిగ్రీలు నమోదైందనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో 45.5,ఏలూరుజిల్లా కుక్కునూరు, పోలవరం జిల్లా కూనవరం, పల్నాడుజిల్లా శ్రీనగర్ 45,ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడులో 44.6,తూర్పుగోదావరిజిల్లా చిట్యాలలో 44.3,విశాఖ జిల్లా రూరల్లో 42.8, అల్లూరిజిల్లా రామరాజుపాలెం, కాకినాడజిల్లా >>2

24-05pg2exHMNWJQE 2_24-05pg2exHMNWJQE.qxd 24/May/26 12:01 AM Page 1





శనివారం క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా విజయవాడలో స్వయంగా రోడ్లు ఊడుస్తున్న మంత్రి నారాయణ

# మున్సిపాలిటీల్లో ఆపరేషన్ 'క్లీన్ స్వీప్'కు శ్రీకారం

## పూర్తి స్థాయిలో పరిశుభ్రంగా మార్చడమే కార్యక్రమ లక్ష్యం..

### పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లు ఊడ్చిన మంత్రి నారాయణ

**విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, డంప్‌యార్డ్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మున్సిపల్ వ్యవహారాల శాఖ నాలుగు వారాల ప్రత్యేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలోని సాంబమూర్తి రోడ్డులో గల కూర్మయ్య బ్రిడ్జి వద్ద నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రారంభ కార్యక్రమాన్ని మంత్రి పి. నారాయణ, స్థానిక శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కే. పట్టాభిరామ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి.లక్ష్మీశ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి బి. అనిల్ కుమార్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ జి.సమరం లతో కలిసి ప్రారంభించారు. ..ఈ సందర్భంగా పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ.ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి వారంలో రోడ్లు, పబ్లిక్ ప్రదేశాల శుభ్రత చేపడతారన్నారు. రెండో వారంలో ప్రజల భాగస్వామ్యంతో కాలువల క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో వారంలో ఇళ్ళు, కమర్షియల్ సంస్థల వద్ద చెత్త వర్గీకరణ (సెగ్రిగేషన్)పై అవగాహన కల్పిస్తారు. నాలుగో వారంలో పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 అక్టోబర్ 2 న మచిలీపట్నంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ప్రతి మూడో శనివారం ఒక జిల్లాను సందర్శిస్తూ ముఖ్యమంత్రి స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర ఉద్యమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా అమలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రతలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఎనిమిది వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, 107 వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు. డోర్ టు డోర్ చెత్త సేకరణను సమర్థవంతంగా అమలు చేస్తూ, 2000 ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగంలోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు.పరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచుతున్నామని పేర్కొన్నారు. గత సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో రాష్ట్రానికి ఐదు అవార్డులు లభించాయని, ఈసారి మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సూపర్ లీగ్‌లో స్థానం సంపాదించుకోవడం సంతోషకరమని పేర్కొంటూ, స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనకు అందరూ సమిష్టిగా పనిచేస్తున్నారని తెలిపారు. స్వర్ణాంధ్ర సాధనలో స్వచ్ఛాంధ్ర కీలక పాత్ర పోషిస్తుందని మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ విజయవాడలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నగరపరిశుభ్రత కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. విజయవాడలో 3600 మంది శానిటేషన్ సిబ్బంది ప్రతిరోజూ కష్టపడి పనిచేస్తున్నారని,వారికి ప్రజలు సహకరించాలని కోరారు. చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా డస్ట్ బిన్లలో వేయాలని సూచించారు.ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా రెడ్, ఎల్లోస్పాట్ల నిర్మూలన, డ్రైన్ల శుభ్రత,పబ్లిక్ టాయిలెట్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.

# తిరుపతిలో కలకలం: కానిస్టేబుల్‌ను చంపించాలంటూ న్యాయవాది ప్రేరేపణ!

**తిరుపతి,మే 23ప్రభాతవార్త:** తిరుపతిలో తనకు ప్రత్యర్థిగా ఉన్న ఓ పోలీస్ కానిస్టేబుల్‌ను హత మార్చాలంటూ చట్టపరిధిలో ఉన్న ఓ న్యాయవాది వ్యాఖ్యలు తిరుపతిలో కలకలం రేపాయి. ఓ కేసులో పట్టుబడిన ముద్దాయిలతో ఈ వ్యాఖ్యలు చేసిన న్యాయవాది.ఇందుకు ముద్దాయిలు కాదనడంతో న్యాయవాది ఉదంతం వెలుగు చూసింది. గంజాయి కేసులలో అరెస్ట్ అయిన వారితో ఈ ఒప్పంద ప్రయత్నాలు జరిపాడనే కోణంలో అందిన ఫిర్యాదుతో తిరుపతి అలిపిరి ఎస్ఐ దుర్గాప్రసాద్ ఫిర్యాదుతో క్రైమ్ నెంబర్ 180/2026 కేసు నమోదు చేశారు.బెయిల్‌పై బయ టకు వచ్చిన ముగ్గురు యువకుల స్టేట్ మెంట్‌లు వీఆర్వోల సమక్షంలో నమోదు చేశారు. న్యాయవాది గుణశేఖర్‌పై తదుపరి చర్యలకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.ఈ వ్యాఖ్యల ఉదంతం తిరుపతిలో పోలీస్ వర్గాల్లో కలకలం రేపుతోంది, చట్టపరిధిలో ఉన్న రెండు కీలక శాఖల ఉద్యోగులు ఇలా మాట్లాడుకోవడం ఇప్పుడు ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే.

# ఇరాన్‌పై మళ్లీ ఒకేసారి తీవ్రయుద్ధం: ట్రంప్

**వాషింగ్టన్, మే 23:** అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం ఈసారి మరింత తీవ్రస్థాయిలో జరుగుతుందన్న అంచనాలు పెరుగుతున్నాయి. గత కొంతకాలంగా దాడుల గురించిన ప్రచారం జరుగుతున్నప్పటికీ ప్రస్తుత దౌత్య చర్చలు విఫలమైతే ఇరాన్‌పై సరికొత్త సైనిక దాడులు చేయడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇరాన్ వివాదానికి శాశ్వతంగా ముగింపు ఇచ్చేవిధంగా ఒకే ఒక్క భారీ నిర్ణయాత్మక దాడి చేసేందుకు ఆయన మొగ్గు చూపుతున్నట్లు వాషింగ్టన్ వర్గాలు చెబుతున్నాయి.దీనిపై తన జాతీయ భద్రతా బృందంతో ట్రంప్ అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించి, సైనిక పరమైన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ట్రంప్ తన వీకెండ్ ప్లాన్స్‌ను మార్చుకొని వాషింగ్టన్‌లోనే ఉండిపోయారు. తన పెద్ద కుమారుడి వివాహ వేడుకకు కూడా వెళ్లకుండా వైట్‌హౌస్‌కే పరిమితం కావడం అక్కడి తాజా పరిస్థితికి అద్దం పడుతోంది.

# ఐక్య ఉద్యమాలతో ఫాసిస్ట్ శక్తుల కట్టడి

>> ఏమోతుందో అన్న ఆవేదన ప్రతిఒక్కరి లో ఉంది అని పేర్కొంటూ, అరసం నాయకత్వం వహించి అభ్యుదయ భావజాలం తో రచనలు చేస్తున్న అందరినీ ఒక గొడుగు కిందకు తీసుకొని రావాలి అని కోరారు. విరసం రాష్ట్ర బాధ్యులు బాబ్జీ మాట్లాడుతూ అనేక నిర్బంధాలు, ఆటుపోట్లను ఎదుర్కొని రచనలు చేయడం అంత సులభం కాదని అన్నారు. కాలానికి మరింత పదును పెట్టాల్సిన నేపథ్యం నేడు దేశం లో నెలకొందని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు నేటి పాలకులు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మతాన్ని ప్రజల పై రుద్దుతోన్న పరిస్థితులను ప్రజల్లోకి తీసుకెళ్లే రచయితలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. అరసం కు విరసం తరపున సహకారం ఉంటుందని పేర్కొన్నారు. అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తొమ్మిది దశాబ్దాలుగా అరసం ఆధ్వర్యం లో అనేక రచనలు చేసి సమాజం లో చైతన్యం తీసుకొచ్చేందుకు రచయితలు కృషి చేశారని అన్నారు. అభ్యుదయ వేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సాకం నాగరాజు స్వాగత ఉపన్యాసం చేస్తూ వామ పక్ష భావజాలానికి కాలం చెల్లింది అనే వారికి తగిన సమాధానం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమానికి వేదిక పైకి అతిథులకు గంటా మోహన్ స్వాగతం పలికారు. వల్లూరి శివకుమార్ గత మహాసభల నుండి ఈ మహాసభల వరకు మృతి చెందిన రచయితలకు వల్లూరి శివ ప్రసాద్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ మహాసభల్లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు చిన్నం పెంచలయ్య,నాగరాజు, చారులత, గుర్రప్పలు ఆలపించిన ఉద్యమ గేయాలు అక్కట్టుకున్నాయి.

# ఈదురు గాలులకు భారీగా పంటనష్టం

>> రమణ, జీరు రమణ, జీరు గోవింద, జీరు సుందరరావు, జీరు తవిటయ్య, కురిమిన అప్పన్న, నిద్రబంగి కురమయ్య, కురిమిన అప్పలరామయ్య, నిద్రబంగి రాములతో పాటు సుమారు 150 మందికి పైగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరాకు వేల రూపాయల పెట్టుబడి పెట్టి, రెక్కల ముక్కలు చేసుకుని సాగు చేసిన పంట చేతికందే సమయానికి ఇలా నేలమట్టం కావడంతో ఏం చేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తమ శ్రమంతా మట్టిపాలైందని, తాము అప్పులపాల య్యామని రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

**బాధితులకు అండగా ప్రభుత్వానికి విజ్ఞప్తి:** విషయం తెలుసుకున్న బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జీరు గురునాథ్ రెడ్డి శనివారం నారువ గ్రామంలో పర్యటించారు. ధ్వంసమైన అరటి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కన్నీరు పెట్టుకుంటున్న రైతులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని రైతన్నలను ప్రకృతి ఇంతలా దెబ్బతీయడం అత్యంత విచారకరమన్నారు. లక్షలాది రూపాయల పెట్టుబడి కోల్పోయి వీధిన పడిన ఈ 150 మంది రైతు కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు నష్టపరిహారం అందించి, వారిని ఆర్థికంగా గట్టెక్కించాలని ఆయన కోరారు.

# ఎండ మంటలు



>> కోటనందూరులో 42.6, మార్కాపురం జిల్లా నందనామారెళ్లలో 42.5, ప్రకాశంజిల్లా కొండపిలో 42.4, గుంటూరుజిల్లా రాయపడి 42.3డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 28 జిల్లాలకుగాను 13 జిల్లాల పరిధిలోని 95 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు.ప్రజలు వీలైనంత వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 4 మధ్య ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. తప్పనిసరి ప్రయాణాల్లో మంచినీరు వెంట తీసుకుని వెళ్లాలన్నారు.ఈ నెల 24న 21 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 214 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలో బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని సూచించారు. నిమ్మకాయ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, మంచి నీరు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు.

**ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర వరకు కొనసాగుతున్న ద్రోణి:** ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా ఉత్తరాంధ్ర వరకు ద్రోణి కొనసాగుతోందని ఏపీఎస్ఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. దీని ప్రభావంతో నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మన్యం, అల్లూరి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.ఉరుములతో వర్షం పడేటప్పుడు పొలాల్లో పనిచేసే రైతులు, పశుకాపరులు చెట్ల క్రింద నిలబడరాదని వెంటనే సురక్షిత భవనాల్లోకి వెళ్లాలని సూచించారు.

# మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో అగ్నిప్రమాదం

>> వాట్ల విద్యుత్ ఉత్పత్తిని నిర్వహిస్తున్నారు. అయితే 1,2,3,4,5, నెంబర్ల జనరేటర్ల సహాయంతో 110 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేస్తూ ఆరవ నెంబర్ జనరేటర్ చిన్నపాటి మరమ్మత్తులు చేస్తూ వినియోగంలోకి తెచ్చేందుకు సిబ్బంది అంతా పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ఆ సమయంలో ప్రాజెక్టులోని వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్లో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు చెల్లరేగాయి. అయితే ఆ సమయంలో ప్రాజెక్టులో విధుల్లో సుమారు 20 మందికి పైగా ఉద్యోగులు, కార్మికులు విధుల్లో ఉన్నారు. మధ్యాహ్నం 12:30 కావడంతో షిఫ్టులు మారే క్రమంలో ఉద్యోగులు కొంతమంది బయటకు వరాగా కొంతమంది లోపలికి వెళ్తున్నారు. అదే సమయంలో ఒక్కసారిగా బ్రేకర్లో షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగడంతో. కొంతమంది బయటకు పరుగులు తీశారు. కొంతమంది ప్రాజెక్టు లోపల చిక్కుకుపోయారు. అయితే పూర్తిగా ప్రాజెక్ట్ అంతా పొగలు కమ్మేయడంతో లోపల కొంతమంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలియడంతో ప్రాజెక్టు వర్గాలు హుటాహుటిన అక్కడికి చేరుకొని లోపల మంటల్లో చిక్కుకున్న కార్మికులను ఉద్యోగులను అతి కష్టం మీద బయటకు తీసుకు రాగలిగారు. ఈ ఘటనలో ఐదుగురు ఉద్యోగులకు గాయాలు అవ్వడంతో పాటు అస్వస్థతకు గురి కావడంతో వారిని హుటాహుటిన ప్రత్యేక అంబులెన్స్ లో వైద్య సేవ నిమిత్తం లమతా పుట్టు ఆసుపత్రికి తరలించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది ప్రాజెక్టు సిబ్బంది అతి కష్టం మీద మూడు గంటల పాటు శ్రమించి ప్రాజెక్టులో చెలరేగిన మంటలను పొగను అదుపు చేశారు. మాచ్ కండి ప్రాజెక్టుకు అనుకొని ఉన్న విద్యుత్ యార్డులో ఉన్న 11 కె.వి వాక్యూమ్ సర్క్యూట్ బ్రేకర్ వద్ద భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో ఒక్కసారిగా మంటలు యార్డును చుట్టుముట్టడంతో అది గమనించిన ప్రాజెక్టు సిబ్బంది ట్రాన్స్ఫార్మర్ నుండి ఎగిసిపడుతున్న మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆ మంటలు కాస్త కేబుల్ ద్వారా ప్రాజెక్టులోకి చేరడంతో ప్రాజెక్టులో ఉన్న ప్యానల్ బోర్డులు సైతం షార్ట్ సర్క్యూట్ అయి తీవ్రమైన మంటలు చెలరేగి కేబుల్ మొత్తం పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆ సమయంలో ప్రాజెక్టులో అండర్ గ్రౌండ్ భాగంలో ఆరవ నెంబర్ జనరేటర్ మరమ్మత్తులు చేస్తున్న ఉద్యోగులు అందులో చిక్కుకుపోయారు. టర్బైన్ ఫ్లోర్లో చిక్కుకున్న నలుగురు ఉద్యోగులను అక్కడే ఉన్న సెక్యూరిటీ గార్డులు కార్మికులు ప్రాణాలకు తెగించి వారిని ప్రాణాలతో బయటకు తీసుకువచ్చారు. ఘటన విషయాలను ప్రాజెక్టు ఉన్నత అధికారులకు సమాచారం అందించడంతో సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఈ సంఘటన కారణంగా మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో నాలుగు జనరేటర్ల సహాయంతో ఉత్పత్తి జరుగుతున్న 110 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఒక్కసారిగా నిలిచిపోయింది. దీంతో ప్రాజెక్టు షడ్ డౌన్ అయింది. సంఘటన విషయం తెలుసుకున్న లమతా పుట్టు, నంద పూర్ నుండి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘట స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రాజెక్టులో 5, 6 వ నెంబర్ జనరేటర్లు విచక్షణ కోల్పోయి వేగంగా **తిరగడంతో నీటి ప్రవాహం పెరిగిపోయింది.** ఈ విషయం తెలుసుకున్న ప్రాజెక్ట్ ఎస్ ఈ సిహెచ్. అప్పాజీ హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటల్లో ఉన్న ప్రాజెక్టును పరిశీలించారు. గాయాల పాలైన వారి వివరాలను తెలుసుకొని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రాజెక్ట్ అధికారులకు సూచించారు. జరిగిన సంఘటనపై ప్రాజెక్టు అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు 6 గంటల పాటు అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలను అదుపు చేశారు. ఈ ఘటనతో ప్రాజెక్టుకు కోట్లల్లో భారీ ఆస్తి నష్టం సంభవించింది. జల విద్యుత్ కేంద్రంలో కంట్రోల్ ప్యానెల్ బోర్డులు పూర్తిగా దగ్ధమైపోయాయి. ప్రాజెక్టు పునరుద్ధరణకు చర్యలు చర్యలు చేపడుతున్నామని. ప్రాజెక్టుకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడం జరుగుతుందని. త్వరలోనే ప్యానెల్ బోర్డులను కేబుల్‌లను మరమ్మతులు చేసి ప్రాజెక్టును మరల పునరుద్ధరించేందుకు చర్యలు చేపడుతున్నామని ఎస్ ఈ సిహెచ్. అప్పాజీ తెలిపారు. అయితే ఈ సంఘటనలో ఎవరికి ఏమి జరగకపోవడం ప్రాణనష్టం సంభవించకపోవడంతో అందరితో పాటు ప్రాజెక్టు వర్గాలు సైతం ఊపిరి పీల్చుకున్నాయి.

# టిక్కెట్టు ఇవ్వలేం

>> మిత్రపక్షాలకు ఎన్ని స్థానాలు కేటాయించాల్సి వస్తుందన్న అంశంపై స్పష్టత వచ్చిన తర్వాతే దీనికి సంబంధించిన కసరత్తును ప్రారంభించే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఏపీ బిజెపి చీఫ్ మాధవ్, బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ గత రాత్రి ఉండవల్లిలోని సీఎం క్యాంపు కా ర్యాలయంలో సీఎంతో భేటీ అయ్యారు. పార్టీకి సీటును కేటాయించడంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి కొన్ని స్థానాలు కేటాయించాలని కోరారు.కూటమిగా ముందుకు సాగుతున్నప్పుడు కోటాలు ఉండవని సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు సమాచారం. ఇప్పటికే తమ పార్టీలో అనేక మంది రాజ్యసభ సీట్లు పోటీ పడుతున్నారని సీఎం తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈసారి బీజేపీకు అవకాశం ఇవ్వలేమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీకి ఎక్కువ స్థానాలు కేటాయించాలని మాధవ్ కోరినట్ల తెలిసింది. గెలుపే ప్రామాణికంగా అభ్యర్థుల్ని ఎంపిక చేద్దామని, ఎవరెన్ని స్థానాల్లో పోటీ చేశామన్నది ముఖ్యం కాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెం బరులో నిర్వహించే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు చెప్పినట్టు తెలిసింది.

# ఇబ్బడి ముబ్బడిగా ఉద్యోగాలు

>> మేళా' అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ గతంలో ప్రకటించిన విధంగా 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోందన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా వివిధ దఫాలుగా దాదాపు 12 లక్షల మందికి కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో నియామకాలు పూర్తి చేయడం విశేషం అని తెలిపారు. తాజాగా నేడు నిర్వహిస్తున్న కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించి, ఒకే రోజు 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను గొప్ప పండుగ వాతావరణంలో అందచేస్తున్నారని అన్నారు. నూతనంగా విధుల్లో చేరుతున్న ఉద్యోగులకు దిశానిర్దేశం చేస్తూ, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతను వివరిస్తూ, దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి,విధుల్లో ఉత్తమంగా రాణించడానికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే కేవలం అధికారం కాదని, అది ప్రజలకు సేవ చేసే ఒక గొప్ప అవకాశమని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, అప్పుడే దేశం నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోగలమని వివరించారు. గత పాలనలో ఉన్న అవినీతి, పైరవీల సంస్కృతిని విడనాడి, మోదీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాల నుండి పాలన వరకు అంతా పారదర్శకంగా సాగుతోందని చెప్పారు.. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ఏ నిర్ణయం తీసుకున్నా, ఏ పని చేసినా ఖిదేశ ప్రయోజనాలే పరమావధిఖిగా ఉండాలని, తర్వాతే కుటుంబమని భావన ఉండాలని పేర్కొన్నారు. ఇరాన్ అమెరికా యుద్ధం నేపథ్యంలో మన దేశ ప్రధాని పిలుపు మేరకు సప్త సూత్రాలను మనం ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన ఆవశ్యకత ఉన్నదని దేశ ఉజ్వల భవిష్యత్తుకు మనం అందరం కలిసి కృషి చేయాలని పేర్కొన్నారు. సాధ్యమైన చోట్ల వర్క్ హోం ను ప్రోత్సహించాలనీ, పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలనీ ప్రజారవాణా, మెట్రో, ఈవి వాహనాలు ఉపయోగించాలనీ, ఒక సంవత్సరం పాటు అనవసర విదేశీ ప్రయాణాలను నివారించాలనీ,స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలనీ, వంటనూనె వినియోగాన్ని తగ్గించాలనీ, రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గించి సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనీ, అనవసరంగా బంగారంకొనుగోళ్లు తగ్గించాలనీ దేశాన్ని సంక్షోభంలోకి వెళ్లకుండా సహకరించాలని కోరారు.



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని కుటుంబ సమేతంగా కలిసిన కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

# ప్రధానిని కుటుంబ సమేతంగా కలిసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోదీని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం కుటుంబంతో సమేతంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తల్లి ప్రధానమంత్రికి మొక్కను బహుకరించారు.కుటుంబంతో కలిసి ప్రధాని మోదీని కల వటం పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో 'ఈ రోజు మా కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే ఓ భావోద్వేగక్షణం. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కుటుంబ సమేతంగాకలిసే అదృష్టం కలగడం ఎంతో ఆనందంగా, గర్వంగా భావి స్తున్నాను. ఆయన అసాధారణ వ్యక్తిత్వం, ఆప్యాయత మా కుటుంబంలోని మూడు తరాలను ఒకేలా ఆకట్టుకుంది.మాతో గడిపిన అమూల్యమైన సమయానికి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు'అని అన్నారు.

# గొడ్డలి పార్టీ డ్రామాలు చెల్లవు

>> నాయకులు రోజుకో నాటకం ఆడుతున్నారని, పాస్టర్లతో దాడి డ్రామలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ నిద్ర లేకుండా చేసిందని, తనను సైతం ఎలాంటి నోటీసులు పంపకుండా జైలుకు పంపారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు స్వేచ్ఛ లభించిందని, భయం పోయిందని, తెలుగుదేశం, ఎన్డీఎ ప్రభుత్వం ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించడానికి చర్యలు తీసుకుంటుందన్నారు.

## అరవ శ్రీధర్ రాజీనామా

>> నేతకు స్పష్టం చేసారు.తాను పార్టీ ప్రతిష్టంకు భంగం కలిగించే చర్యలకు పాల్పడనని పార్టీనేత ఎదుట శ్రీధర్ వివరణ ఇచ్చినట్లు తెలిపారు.ప్రజలు ఇచ్చిన బాధ్యతను వీడనాడి సమస్యలు తెచ్చుకోవద్దని,అటువంటి వాటిని పార్టీ సహించదని పవన్ శ్రీధర్‌కు స్పష్టం చేసినట్లు సమాచారం.కొన్ని రోజులుగా హర్ష వీణ, ఎమ్మెల్యే శ్రీధర్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. తనను పెళ్లి చేసుకుంటానని శ్రీధర్ మోసం చేశారంటూ ఆమె సోషల్ మీడియా వేదికగా పలు సంచలన వీడియోలు రిలీజ్ చేశారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై కేసు నమోదు కాగా దర్యాప్తు కొనసాగుతోంది. అరవ శ్రీధర్‌పై తాజాగా మరికొన్ని రాజకీయపరమైన ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే నైతిక బాధ్యత వహిస్తూ ప్రభుత్వ విప్ పదవికి ఎమ్మెల్యే శ్రీధర్ రాజీనామా చేసినట్లు తెలుస్తోంది.

## గాలివాన బీభత్సం

>> గ్రామాల్లో ఇళ్లు దెబ్బతిన్నాయి. సత్యవరం గ్రామంలో కొబ్బరిచెట్లు నేలకూలి తమలపాకులు సేకరించే ఇద్దరు కూలీలు ప్రాణాలు కోల్పోయారు. ముకుందరాజుపేటలో ఇంటి రేకులు పడిఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. కాకినాడజిల్లా తునిప్రాంతంలో తలు పులమ్మ తల్లి లోవ ఆలయమార్గంలో కారుపై చెట్లు విరిగి పడ్డాయి. ఈ ఘటనలో ఎవరు గాయపడలేదు.

# పెట్రో షాక్

>> 3 పెంచగా, మళ్లీ 19న మరో 90 పైసలు పెంచారు. తాజా పెంపుతో కలిపి ఈ 10 రోజుల వ్యవధిలోనే పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు దాదాపు రూ. 5 మేర పెరిగాయి. ఇక దేశంలోని ఇతర ప్రధాన్కనగరాల్లోనూ ధరలు భారీగా పెరిగాయి. కోల్‌కతాలో లీటరు పెట్రోల్ ధర రూ. 110.64,డీజిల్ రూ.97.02గా ఉంది. ముంబైలో పెట్రోల్ రూ. 108.49, డీజిల్ రూ. 95.02కు చేరింది. చెన్నైలో పెట్రోల్ ధర రూ. 105.31, డీజిల్ ధర రూ. 96.98 వద్ద కొన సాగుతోంది. ఇక తాజాపెంపుతో హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.112.81కు చేరగా, లీటర్ డీజిల్‌ధర రూ. 100.94కి పెరిగాయి. విశాఖ పట్నంలో లీటర్ పెట్రోల్ ధర రూ. 113.53కు, లీటర్ డీజిల్ ధర రూ.101.27కి చేరాయి. వరుస పెంపులతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కీలక చర్చలు

>> తెలిసిందే. మరోవైపు ఇరాన్ ఉద్రిక్తతలు కొనసాగుతున్న తరుణంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ చర్చల్లో పాల్గొన్న అమెరికా రాయబారి సెర్గియో గోర్ భేటీ అనంతరం సోషల్‌మీడియా వేదికగా స్పందించారు. ప్రధాని మోడీతో సమావేశం అద్భుతంగా సాగింది. భద్రత, వాణిజ్యం, కీలక సాంకేతిక రంగాల్లో అమెరికా-భారత్ సహకారాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి. ఈ రంగాలు ఇరు దేశాలను పటిష్ఠం చేయడమే కాకుండా.. స్వేచ్ఛా, బహిరంగ ఇండో పసిఫిక్ రీజియన్‌ను ముందుకు తీసుకెళతాయి. అమెరికాకు భారత్ అత్యంత కీలకమైన భాగస్వామి అని పోస్ట్ చేశారు. ప్రపంచ శాంతి భద్రతలపై చర్చించినట్లు ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించిన శాంతి చర్చలు విఫలం కావడంతో ఇరాన్‌పై మళ్లీ దాడులు చేయడానికి ట్రంప్ యోచిస్తున్నారనే వార్తల నడుమ ఈ భేటీ జరిగింది. చర్చల్లో భాగంగా ఇరాన్ సంక్షోభం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ప్రపంచ శ్రేయస్సు కోసం భారత్, అమెరికా కలిసి పనిచేస్తాయని మోడీ పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

24-05-2026, అధికజ్యేష్ఠ ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, రోహిణి కార్తె
నవమి తె.4.31
పూర్వఫల్గుణి రా. 2.52
వర్జ్యం : ఉ.11.38-మ.12.30
దు.సా. 5.12-సా. 6.40
రాహుకాలం - సా. 4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** పెద్దల బాగోగుల విషయమై కుటుంబంలో అభిప్రాయ భేదాలు వాగ్వివాదాలు సంభవం. శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం:** ప్రత్యక్ష, పరోక్ష సంపాదన పెరుగుతుంది. వాహనం స్వయంగా నడిపేటప్పుడు చాలా జాగ్రత్తలు అవసరం.

**మిథునం:** ఆర్థికంగా సంకట స్థితి కాదు. కావలసిన ధనం, ఇవ్వవలసిన వాళ్ళు సమయానికి అందుబాటులో ఉండవు.

**కర్కాటకం:** చూసేవారికి సన్నిహితులకు, కుటుంబసభ్యులకు, మీ శ్రమ మాత్రమే కనిపిస్తుంది. సమావేశాలలో పాల్గొంటారు.

**సింహం:** దుష్ప్రచారములు శత్రు పీడల మూలముగా కొంత మానసిక ఆందోళనకు అవకాశమున్నది. ఆరోగ్యం జాగ్రత్త.

**కన్య:** విదేశీయానే ప్రయత్నములు, కంప్యూటర్ విద్య మరియు తత్సంబంధమైన వాటికి సఫల సూచనలు గోచరిస్తున్నాయి. వస్త్ర లాభం.

**తుల :** వాణిజ్య ప్రకటనలకు ఇంటర్వ్యూలకు ప్రచురణలకు అనుకూల సమయము. దూరప్రాంత ప్రయాణాలు చేస్తారు.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల ఆరోగ్య విషయములో జాగ్రత్త వహించండి. ముఖ్యమైన డాక్యుమెంట్స్‌పైన సంతకాలు చేస్తారు.

**ధనుస్సు:** వాతావరణ మార్పిడి, స్థలమార్పిడి జరిగే అవకాశముల ఉన్నవి. ఉద్యోగపరంగా బాధ్యతలు పెరుగుతాయి.బంధువుల కలయిక.

**మకరం:** కొత్త మిత్రులతో పరిచయములు అధికముగా ఉంటాయి. కొంతమంది ప్రోత్సాహము ఎంతో చైతన్యమును కలిగిస్తుంది.

**కుంభం:** అతిధి మర్యాదలకు గృహ అవసరములకు విలాస వస్తువులను కొనుటకు అధిక ధనమును ఖర్చుచేస్తారు.

**మీనం:** ధైర్యముతో చేయవలసిన పనిని సఫలము చేయగలుగుతారు. చిన్న పనికీ, పెద్దపనికీ ఒకే విధంగా శ్రమచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

24-5Pg3exHMNWJQE 3_24-5Pg3exHMNWJQE.qxd 23/May/26 11:14 PM Page 1



# ప్రజలను నమ్మించడానికి వైసిపి అసత్యాల ప్రచారం:

## మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలను నమ్మించడానికి వైసిపి అసత్యాలను ప్రచారం చేస్తూంటుందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు.ఆ పార్టీకి గత ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పినా వైసిపి నేత జగన్ విధానం మార్చుకోవడంలేదన్నారు. పయ్యావుల విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ వైఎస్ కుటుంబం సమాజంలో నిందితులే కానీ బాధితులు కాదని నేరమయ రాజకీయాలకు ఆద్యులే జగన్ కుటుంబమని ఆరోపించారు. ఫ్యాక్షన్‌ను రాజకీయాల్లోకి విస్తరించింది జగన్ తాత రాజా రెడ్డి. రాజకీయాల్లో హింసను కొత్త పుంతలు తొక్కించిన కుటుంబం జగన్‌ది అన్నారు. వినే వారుంటే స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబమని జగన్ చెబుతారు. పులివెందుల పరిణామాలపై పుస్తకం విడుదల చేసే యోచనలో ఉన్నాం. గొడ్డలి పార్టీ వల్ల సమాజంలో తరాలు నష్టపోతున్నాయి. సమాజానికి గొడ్డలి పార్టీ హానికరమని గట్టిగా చెప్తున్నాం. అన్ని వ్యవస్థలపై గొడ్డలి వేటు వేసినందునే జగన్‌ది గొడ్డలి పార్టీ. జగన్ మంచివాడంటూ సెల్ఫ్ సర్టిఫికేట్ ఇచ్చుకోవటం విడ్డూరంగా ఉంది. రాష్ట్రంలో నేరమయ రాజకీయాలను మొదలుపెట్టింది, కొనసాగిస్తున్నదీ జగన్ కుటుంబమేనని మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. వైఎస్ కుటుంబం సమాజంలో నిందితుల స్థానంలో ఉందని, ఎంతమాత్రం బాధితులు కారని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ వల్ల సమాజంలో తరాలు నష్టపోతున్నాయని అన్నారు. అందుకే పార్టీ సమాజానికి హానికరమని చెబుతున్నామన్నారు. శాంతిభద్రతలు, పరిశ్రమలు, రాజ్యాంగ వ్యవస్థలపై గొడ్డలి వేటు వేసిన పార్టీ కాబట్టే జగన్‌ది గొడ్డలి పార్టీ అని ధ్వజమెత్తారు. పొక్లెయిన్లు, బుల్‌డోజర్లను జగన్ కూల్చివేతలు, విధ్వంసానికి వాడితే.. చంద్రబాబు నిర్మాణం, అభివృద్ధికి వినియోగించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ముద్దాయిని చేసిందే జగన్, తండ్రిని ముద్దాయిగా చేర్చా లని జగన్ కోర్టుకెళ్లిన విషయాన్ని ఉండవల్లి అరుణ్‌కుమార్ బయట పెట్టారు. రాజశేఖర్‌రెడ్డిని ముద్దాయిగా చేర్చిన న్యాయవాదికి ఉన్నత పదవి ఇవ్వలేదా, ప్రజలు జగన్ క్షుద్ర రాజకీయాలను గ్రహించినందునే ప్రతిపక్ష స్థానం కూడా ఇవ్వలేదు.

# సెకండరీ ప్రభుత్వాసుపత్రుల్లో సంక్లిష్ట శస్త్రచికిత్సల పరంపర

### - రిఫరల్స్ తగ్గించి సదరు ఆసుపత్రుల్లోనే రోగుల ఆరోగ్యానికి వైద్యుల భరోసా - మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందనలు - 32 వైద్య బృందాలకు ప్రశంసా లేఖలు పంపిన డి.ఎస్.హెచ్ కెవిఎన్ చక్రధరబాబు

**విజయవాడ,మే 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రాంతీయ, ప్రాథమిక వైద్య కేంద్రాలు(ప్రభుత్వ సెకండరీ) ఆసుపత్రుల్లో సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను వైద్యులు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. సాధ్యమైనంత వరకు కేసులను రిఫర్ చేయకుండా కష్టతరమైన శస్త్రచికిత్సలను సైతం వైద్యులు సెకండరీ ఆసుపత్రుల్లో చేసేస్తున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది జనవరి 31 నుంచి ఇటీవల వరకు జరిగిన వాటిలో 32 సంక్లిష్ట శస్త్ర చికిత్సలు ఉన్నట్లు నిశిత పరిశీలన అనంతరం డైరెక్టర్ ఆఫ్ సెకండ్ హెల్త్ ప్రధాన కార్యాలయం గుర్తించింది. అలాగే జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమల్లో 18 ఆసుపత్రులు ఉత్తమ పనితీరు కనబరిచినట్లు వెల్లడయింది. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేవీఎన్ చక్రధరబాబు మొత్తం 50 వరకు అభినందన లేఖలు పంపారు. గిరిజన ప్రాంతంలో ఉన్న రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో టోటల్ నీ రీప్లేస్మెంటు జరిగింది. చింతపల్లి ఏరియా ఆసుపత్రిలో రెక్టల్ ప్రొలాప్స్, భారీ ఫైబ్రాయిడ్ హిస్టరెక్టమీ శస్త్రచికిత్సలను అక్కడ వైద్యులు విజయవంతంగా ముగించారు. ఇలా ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని, సహచరులు కూడా ఇదేవిధంగా స్పందిస్తే రోగుల ఆరోగ్యానికి భరోసా మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. టీచింగ్ ఆసుపత్రుల్లో మాదిరిగా దీబీబీ ఆసుపత్రులో ఆధునిక సౌకర్యాలు, ఆపరేషన్ థియేటర్లు, సూపర్ స్పెషాల్టీ వైద్యులు పూర్తి స్థాయిలో ఉండరు. అయినప్పటికీ దీబీబీ వైద్యుల్లో కొందరు వృత్తిపట్ల నిబద్ధతను పాటిస్తూ పెద్దాసుపత్రులకు కేసులు రిఫర్ చేయకుండా స్థానికంగానే పరిమిత సౌకర్యాల మధ్య శస్త్రచికిత్సలు చేసేందుకు మొగ్గుచూపుతున్నారని డీఎస్ హెచ్ కేవీఎన్ చక్రధరబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల రోగులకు వ్యయప్రయసాలు తగ్గుతున్నాయని, వారిపై ఆర్థిక భారం తగ్గుతుందని, విలువైన సమయం ఆదా అవుతుందని తెలిపారు. అలాగే అనారోగ్యం నుంచి త్వరగా కోరుకుంటున్నారని తెలిపారు. వృత్తిపట్ల నిబద్ధతను పాటించే వారిని తగిన ప్రమాణాలతో గుర్తించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు అనుసరించి ఎప్పటికప్పుడు అభినందన లేఖలు పంపుతున్నామని వివరించారు. అన్నమయ్య జిల్లా రాజంపేట ఏరియా ఆసుపత్రి వైద్యులు కూడా సిజేరియన్ ద్వారా జరగాల్సి న ప్రసవాన్ని సహజ విధానంలో జరిగేలా చేశారు. ఓ మహిళకు తొలి కాన్పు సిజేరియన్ విధానంలో జరిగింది. రెండో కాన్పు కోసం ఇక్కడికి రాగా.. సహజ విధానంలో జరిగేలా వైద్యులు, నర్సులు కృషిచేశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో ఓ రోగికి అరుదైన శస్త్రచికిత్స జరిగింది.

ఆసుపత్రిలో చేరిన సదరు రోగి శరీరం పై ఉన్న చర్మంలో 26 ఒకచోట తొలగించి, మరోచోట ట్రాన్స్ ప్లాంట్ చేశారు. ఇదే ఆసుపత్రిలో అరుదైన హెర్నియా రిపేర్స్ (స్పైజిలియన్, ఆభూరేటర్, సయాటిక్), సర్జరీ జరిగింది.

ఎమ్మిగనూరు ఏరియా ఆసుపత్రిలో కంటి వైద్యులు 16 నెలల్లో 511 క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు చేశారు.

# జూన్ 21న వినూత్నంగా 'యోగాంధ్ర - 26'

## 14 రోజులపాటు విస్తృతంగా యోగాపై ప్రచారం

**విజయవాడ,మే 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈ ఏడాదిజూన్ 21న వినూత్నంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరిలో యోగా పట్ల అవగాహన కల్పించే దిశ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు,మానసిక, శారీరక ఒత్తిడి గురయ్యే ప్రతి ఒక్కరిని యోగా లో భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వం దశలవారి ప్రణాళికను సిద్ధం చేసింది. యోగా ప్రాధాన్యం గురించి తెలిపేలా ఆసనాలు, ప్రయోజనాలు, సందేశాలు, ఆరోగ్యకరమైన జీవనంపై అవగాహన కల్పించేలా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రతి ఒక్కరూ పాల్గొనేందుకు భారీ అవకాశాలు కల్పిస్తుంది. అదేవిధంగా ఈ ఏడాది కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం "యోగాంధ్ర2026" పేరుతో ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. జూన్ 7 నుంచి జూన్ 20 వరకు మొత్తం 14 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలతో పాటు ప్రచార కార్యక్రమాలు కూడా నిర్వహించనుంది. జూన్ 21న అమరావతిలో 25,000 మంది భాగస్వామ్యంతో రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమం జరపనుంది. గ్రామాల నుంచి జిల్లా కేంద్రాల వరకు కోటి (10 మిలియన్ల) మంది ప్రజలను యోగా కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సారి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కొత్తగా కార్యక్రమాన్ని నిర్వహించాలని పూనుకుంది. అందుకోసం ప్రతి జిల్లాకూ ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని లేదా సమూహాన్ని వారికి నచ్చిన థీమ్‌ఎంచుకుంటూ "యోగాంధ్ర" కార్యక్రమాన్ని వినూత్న రీతిలో నిర్వహించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఉదాహరణకు విగిళి జిల్లాలో పోలీసు సిబ్బందితోనూ, తూర్పుగోదావరి జిల్లాలో ఖైదీలతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. అయితే రాష్ట్రంలో 28 జిల్లాలు ఉన్నాయి. ఈ కార్యక్రమం ప్రతి ఒక జిల్లా నిర్వహిస్తుంది కాబట్టి, ప్రతి జిల్లా నుంచి 28 వినూత్న థీమ్‌లను చూసే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందనే చెప్పవచ్చు. అంతేకాకుండా తప్పనిసరిగా ప్రతి జిల్లా కేంద్రంలోనూ కనీసం 1,000 మంది పాల్గొనేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లావారిగా ఎన్టీఆర్ పోలీసులు,తూర్పుగోదావరి ఖైదీలు, అంబేడ్కర్ కోనసీమ రైతులు, విశాఖపట్నం సైనికులు, మాజీ సైనికులు, అన్నమయ్య అంగన్వాడీ ఆరోగ్య కార్యకర్తలు. చిత్తూరు వైద్యులు, వైద్యాధికారులు, కృష్ణా ఆటో, లారీ డ్రైవర్లు,వైఎస్సార్ కడప కుటుంబాల్లో అన్ని తరాలతో, శీకాకుళం మత్స్య కారులు, అల్లూరి సీతారామరాజు గిరిజనులు, పల్నాడు ఆశా, ఏఎన్ఎంలు, కాకినాడ ఉపాధ్యాయులు, నెల్లూరు రెసిడెన్షియల్ అసోసియేషన్, ఎన్జీవోలు, పోలవరం అటవీ ఉద్యోగులు,అటవీ కమిటీ సభ్యులు,. బాపట్ల యువత, సాంస్కృతిక కళాకారులు, విజయనగరం ఉపాధి హామీ శ్రామికులు శ్రీ సత్యసాయివ్యాపారులు అనకాపల్లిపారిశ్రామిక కార్మికులు.ఏలూరువిద్యార్థులు, అనంతపురం దివ్యాంగులు కర్నూలుపారిశుద్ధ్య కార్మికులు తిరుపతిసెలబ్రిటీలు నంద్యాలయోగా అసోసియేషన్ గుంటూరు ఇంజినీరింగ్ విద్యార్థులు పశ్చిమ గోదావరిఅథ్లెటిక్స్, క్రీడా బృందాలు ప్రకాశం డ్వాక్రా మహిళలు, మార్కాపురంపాడి రైతులు, పార్వతీపురం మన్యం వృద్ధులు అంశాలుగా యోగ కార్యక్రమాలు జరుగుతాయి. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో యోగా పోటీలు ప్రభుత్వం నిర్వహిస్తుంది. విద్యార్థులు, క్రీడాకారులు, మహిళా స్వయం సహాయక బృందాలు, ఆరోగ్య కార్యకర్తలు, పారిశ్రామిక కార్మికులు, సమాజంలోని ఇతర వర్గాల ప్రజలు ఇందులో చురుకుగా పాల్గొనే అవకాశాలు ఉన్నాయి.

# రాహుకేతుదోష నివారణ పూజలు నిర్వహించిన కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప

**శ్రీకాళహస్తి,మే 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణపూజల్ని కర్నాటక మాజీ ముఖ్యమంత్రి యాడ్యూరప్ప కుటుంబసభ్యులతో కలసి జరుపుకున్నారు. ఆయనతో పాటు షిమోగా ఎంపి రాఘవేంద్ర ఉన్నారు. వారికి రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ సారధ్యంలో ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. కాగా దక్షిణ గోపురం వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయిప్రసాద్ సారధ్యంలో ఆలయ మర్యాదలతో వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని యాడ్యూరప్ప కోరగా కోలా ఆనంద్ సారధ్యంలో ప్రత్యేక రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరాలయం వద్ద పూజలు జరిపించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.పూజల అనంతరం వారికి ఆలయ మర్యాదలతో మృత్యుంజయ స్వామి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. వారికి కోలా ఆనంద్ సారధ్యంలో ధర్మకర్తల మండలి సభ్యుడు వాకచర్ల గురప్పశెట్టి,మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కండ్రిగ ఉమ,గరికపాటి రమేష్‌బాబు, వెంకటరమణానాయుడు,చాగణం శైలజలు స్వాగతం పలికారు. దేవస్థానం తరపున ఎఇఒ మోహన్, ఎపిఆర్ఒ రవి, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్‌లు స్వాగతం పలికారు. మాజీ ముఖ్యమంత్రి యాడ్యూరప్ప అతిధి గృహంలో కొంత సేపు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌తో చర్చించారు. అంధ్ర ప్రదేశ్‌లో బిజెపి పార్టీ



శ్రీకాళహస్తీశ్వరుని ప్రసాదాలను అందిస్తున్న ఎఇఓ మోహన్

అభ్యున్నతిని అలాగే కర్నాటకలో రాబోవు ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తుందని అధికారం చేపడుతుందని యాడ్యూరప్ప కోలా ఆనంద్‌కు వివరించారు. నేడు భారత దేశంలోనూ, ప్రపంచ దేశాల్లో మన ప్రధాని నరేంద్రమోదీ విధానాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో పార్టీని బలోపేతం చేసుకోవటానికి ఎంతో దోహద పడుతుందని మాజీ ముఖ్యమంత్రి కోలా ఆనంద్‌కు వివరించారు.

# అది రాజకీయ పార్టీ కాదు.. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఫోరం మాత్రమే

### కొత్త పార్టీ ప్రచారంపై క్లారిటీ ఇచ్చిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

**విజయవాడ, మే 23,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ నేత, ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు తన కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నారనే ప్రచారాన్ని పూర్తిగా ఖండించారు. గత రెండు మూడు రోజులుగా సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో జరుగుతున్న ప్రచారంపై స్పందిస్తూ ఆయన స్పష్టత ఇచ్చారు. తాను రాజకీయ పార్టీ పెట్టబోతున్నానంటూ కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని రఘురామకృష్ణంరాజు మండిపడ్డారు. ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించేందుకు మాత్రమే 'తెలుగువీర లేవరా' పేరుతో ఒక ఫోరం ఏర్పాటు చేశామని తెలిపారు. కొంతమంది న్యాయవాదులతో కలిసి ఈ ఫోరమ్‌ను ప్రారంభించామని చెప్పారు. ప్రత్యేకంగా తప్పుడు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి న్యాయ సలహాలు, మార్గదర్శకత్వం అందించడమే ఈ ఫోరమ్ ముఖ్య ఉద్దేశమన్నారు. తాను ఎదుర్కొన్న అనుభవాల దృష్ట్యా ఇతరులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ వేదికను ఏర్పాటు చేసినట్లు వివరించారు. అల్లూరి సీతారామ రాజు స్ఫూర్తితోనే 'తెలుగువీర లేవరా' అనే పేరును ఎంపిక చేశామని చెప్పారు.

### మండే ఎండల్లో పెరుగుతున్న

# బీర్ అమ్మకాలు

**విజయవాడ, మే 23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో బీర్ అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. మండుతున్న ఎండల కారణంగా ప్రజలు చల్లని పానీయాలతో పాటు బీర్ వైపు మొగ్గు చూపుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఏప్రిల్ 2025తో పోలిస్తే ఏప్రిల్ 2026లో బీర్ అమ్మకాలు 31.44 శాతం పెరిగాయి. గత ఏడాది ఏప్రిల్‌లో 22.73 లక్షల కేసులు అమ్ముడవగా, ఈ ఏడాది అదే నెలలో 29.88 లక్షల కేసులు విక్రయమయ్యాయి. అలాగే మే నెలలో కూడా అమ్మకాలు భారీగా పెరిగాయి. మే 2025లో తొలి 22 రోజుల్లో 16.42 లక్షల కేసులు అమ్ముడవగా, మే 2026లో అదే కాలానికి 22.21 లక్షల కేసుల అమ్మకాలు నమోదయ్యాయి. ఇది 35.27 శాతం వృద్ధిని సూచిస్తోంది. తీవ్రమైన ఎండలు, అధిక ఉష్ణోగ్రతలు, వేసవి సీజన్ ప్రభావంతో బీర్‌కు డిమాండ్ పెరిగిందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. సాయంత్రం వేళల్లో వైన్ షాపులు, బార్ల వద్ద వినియోగదారుల రద్దీ కూడా పెరిగినట్లు సమాచారం.



డి.సిఎం పవన్ కల్యాణ్‌తో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

# నాలుగు వారాల్లో పనితీరు చక్కదిద్దుకోండి

### పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం

**విజయవాడ, మే 23,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీకి అప్రతిష్ఠను తీసుకుని వచ్చే అంశాలను సహించేది లేదనిఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.వ్యక్తిగత విషయాలతో బజారున పడటం బాధ్యత యుతమైన ఎంఎల్‌ఏ స్థాయిలో ఉన్న వారికి తగదన్నారు. పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా.. పోలవరం ఎమ్మెల్యేగా ఆయన పని తీరుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. పోలవరం నియోజకవర్గం పరిధికి సంబంధించి పార్టీ దృష్టికి వచ్చిన విషయాలు, ఆరోపణలపై ఎమ్మెల్యేను పవన్ వివరణ అడిగినట్లు తెలుస్తోంది. తన వ్యక్తిగత విషయాలను కుటుంబ సభ్యులతో కలిసి కూర్చొని చక్కదిద్దుకొనేందుకు కొంత గడువు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా,నాలుగు వారాల్లోగా చక్కదిద్దుకోవాలని పవన్ సూచించినట్లు సమాచారం. పోలవరం నియోజకవర్గంలోని పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు రూ.147 కోట్లు కేటాయించారు. ఆ పనుల పురోగతిపైనా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. పనుల సకాలంలో వేగంగా పూర్తి చేయకపోవడంపై పవన్ ప్రశ్నించారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేస్తానని, వ్యక్తిగత వ్యవహారాలు చక్కదిద్దుకుంటానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు బాలరాజు చెప్పారు.

# తిరుపతిలో రోడ్డు ప్రమాదం

### - ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

**తిరుపతి(నారాయణవనం), మే 23 ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుపతి జిల్లా పుత్తూరు-చెన్నై జాతీయ రహదారిలోని నారాయణవనం మండలం వెత్తలతడుకు పంచాయతీ రాళ్లకాలువ బ్రిడ్జి వద్ద శనివారం సాయంత్రం మోటారుసైకిల్‌ను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు. మృతి చెందిన వారిలో నారాయణవనం మండలం అరణ్యంకండ్రిగ పంచాయతీ గోవిందప్ప నాయుడుకండ్రిగ గ్రామానికి చెందిన ఎస్ యువరాజు(1'8), మరో విద్యార్థి ఎ యువరాజులుగా గుర్తించారు. అదే మోటారుసైకిల్‌పై ప్రయాణిస్తున్న మరో విద్యార్థికి తీవ్రగాయాలవడంతో పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. ఈ ప్రమాద సంఘటనకు సంబంధించి నారాయణవనం ఎస్ఐ గిరిబాబు కథనం మేరకు వివరాలు..జిఎన్‌కండ్రిగ గ్రామానికి చెందిన హరిబాబు కుమారుడు ఎస్ యువరాజు(18) డిగ్రీ మొదటి సంవత్సరం తిరుపతి ఎస్‌జి ఆర్ట్ కళాశాలలో చదువుతున్నాడు. వెంకటేష్ కుమారుడు ఎ యువరాజు ఇంటర్ చదువుతున్నాడు. అదే గ్రామానికి చెందిన ఉదయ్ డిగ్రీ చదువుతున్నారు. వీరు ముగ్గురు శనివారం సాయంత్రం స్థానకంగా వున్న శింగిరికోన లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి మోటారుసైకిల్‌లో వెళ్లారు. దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో రాళ్ల కాలువ బ్రిడ్జి వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కారు మోటారు సైకిల్‌ను కొన్నది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడక్కడే దుర్మరణం చెందగా, మరోకరికి తీవ్రగాయాలు ఏర్పడినది. మృతదేహాలను పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి శవ పంచనామా కోసం తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్ఐ గిరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమల సమాచారం

### ముక్కోటి దేవతలకు ఆహ్వానంగా

# ధ్వజారోహణ మహోత్సవం



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** వేద ఘోషలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ తిరుపతి గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం మిథున లగ్నంలో ధ్వజారోహణ మహోత్సవంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గరుడ చిత్రం తో అలంకరించిన ధ్వజపటాన్ని ధ్వజ స్తంభంపై ప్రతిష్ఠించి బ్రహ్మోత్సవాలకు శుభారంభం పలికారు. అనంతరం స్వామి వారి ఆస్థానం ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ధ్వజపటం, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు వెండి తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఈ దివ్య ఊరేగింపుతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారే స్వయంగా పర్యవేక్షి స్తారనే ఆధ్యాత్మిక విశ్వాసం భక్తులను అలరించింది. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షాబంధనం తదితర వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. మిథున లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించి 18 గణాలు, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఆ తరువాత ఉదయం 10.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు వైభవంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు.

## వెంకన్నసేవలో విద్యాసాగరతీర్థస్వామి



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం ఉడిపి కృష్ణాపురమఠం పీఠాధిపతి విద్యాసాగర తీర్థ స్వామి శిష్యులతో కలసి దర్శనం చేసుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న స్వామికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్‌రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన విద్యాసాగరతీర్థస్వామి శిష్యులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రజలంతో భక్తితో ఉండాలని, స్వామినామస్మరణతోనే ముక్తికలుగుతుందని తెలిపారు.

## మే 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి అనుబంధంగా ఉన్న తిరుపతి జిల్లా నారాయణవనంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ శుద్ధి మహోత్సవం ఈనెల 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం వైభవంగా నిర్వహించనున్నారు. ఉదయం 8.15 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పవిత్ర కార్యక్రమం జరుగనుంది. 28 నుండి జూన్ 5వ తేదీ వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయ పవిత్రత, శోభను మరింత పెంపొందించే ఉద్దేశంతో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆలయ సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను శుద్ధి జలాలతో పరిశుభ్రం చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలను కలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం అనంతరం మధ్యాహ్నం 2.30 గంటల నుండి భక్తులను సర్వదర్శనానికి అనుమతించనున్నారు.

## తిరుమల చరిత్రలో రికార్డు స్థాయి దర్శనాలు - 87,689 మంది భక్తులు పరవశం



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం అత్యంత ప్రాధాన్యమైన విశిష్టమైన అభిషేకసేవలో రికార్డుస్థాయిలో భక్తులు దర్శనం చేసుకున్నారు. తిరుమల చరిత్రలోనే శుక్రవారం రోజు 80వేలమందికి మించి దర్శనాలు కల్పించలేదు. అలాంటిది ఓ వైపు వేసవిసెలవులు కొనసాగుతుండటం...సాధారణ సర్వదర్శనాలకు 30గంటలు సమయం నిరీక్షిస్తున్నా శుక్రవారం వేకువజామున గోవిందుని అభిషేకసేవలోనూ సామాన్యభక్తులను సర్వదర్శనంలో అనుమతించి దేవుని దర్శనం చేయించడంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,ఆలయవర్గాలు సఫలీకృతులయ్యారు. శుక్రవారం వేకువజామున నుండి అర్ధరాత్రి వరకు 87,689 మంది భక్తులు ఇష్టదైవాన్ని సంతృప్తికరంగా దర్శించుకోవడం విశేషం.మేనెలలోనే 1వతేదీ శుక్రవారం రోజు 71,008మంది భక్తులు, 8వతేదీ శుక్రవారం 67,222మంది భక్తులు, 15వతేదీ 75,688మంది భక్తులు మాత్రమే మహాలఘులో శ్రీవారిని దర్శించుకున్నారు. అలాంటిది 22వతేదీ శుక్రవారం ఏకంగా 87,689 మంది భక్తులు దర్శనం చేసుకోవడం రికార్డుగా నమోదైంది. కానుకల రూపంలో హుండీ ఆదాయం కూడా 4.29కోట్లు రూపాయలు చేకూరింది. వేసవిసెలవుల్లోనూ అనూహ్యంగా తిరుమలకు చేరుకుంటున్న భక్తులకు సాఫీగా, సంతోష దర్శనం చేయించడంలో అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నారు.

## వైభవంగా గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని ఆలయ పరిసరాలను దివ్య విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శ్రీహరి దశావతార మహిమను ప్రతిబింబించే ఈ ప్రత్యేక అలంకరణలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ బ్రహ్మోత్సవాల వైభవాన్ని మరింత రెట్టింపు చేస్తున్నాయి. అనంతపద్మనాభ స్వామి, మహావిష్ణువు దశావతార రూపాలను కళాత్మక విద్యుత్ కాంతులతో తీర్చిదిద్దారు. మత్స్యావతారం, కూర్మావతారం, వరాహస్వామి, నరసింహావతారం, వామనావతారం, పరశురామావతారం, బలరామావతారం, హనుమాన్ రూపాలు దర్శనమిచ్చేలా రూపొందించిన విద్యుత్ అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. రైల్వే స్టేషన్ సమీపంలో వామనావతారం, రాయలచెరువు గేట్ జంక్షన్ వద్ద బలరామావతారం, బేరీవీధిలో పరశురాముడు, పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద హనుమంతుని దివ్య రూపాలు ఆధ్యాత్మిక కాంతులను వెదజల్లుతున్నాయి. రామావతారం, కృష్ణావతారం, కల్కి అవతారం రూపాలు భక్తులకు భగవద్భక్తిని మరింతగా చాటుతున్నాయి. నాలుగు మాడవీధుల్లో విద్యుత్ ఆర్చ్‌లు, ఫ్లడ్‌లైట్లు, శోభాయమాన తోరణాలు, బాంబ్ స్టిక్స్, నడకదారుల వెంట ప్రత్యేక విద్యుత్ పందిళ్లు ఏర్పాటు చేశారు.

## పద్మావతి అమ్మవారి ఆశీస్సులందరిపై ఉండాలి

### - టిడిపి నేత దేవినేని ఉమా మహేశ్వరరావు



**తిరుపతి,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** సిరుల తల్లి తిరూచానూరు పద్మావతి అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, అమ్మవారి కరుణాకటాక్షాలతో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని మాజీమంత్రి, టిడిపి నేత దేవినేని ఉమా మహేశ్వరరావు ఆకాంక్షించారు. ఆయన కుటుంబంతో కలసి శనివారం ఉదయం తిరుచానూరుకు చేరుకున్నారు.ఆలయం వద్ద తుడ చైర్మన్ ,టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ సి. దివాకర్ రెడ్డి దంపతులు ఉమా మహేశ్వరరావు దంపతులకు స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న వీరికి ఆలయ అర్చకులు అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎల్‌నినో సూపర్ ఎల్‌నినోగా మారనుందా?

క్లైమేట్ ప్రిడెక్షన్ సెంటర్ తెలిపిన వివరాల ప్రకారం పసిఫిక్ మహాసముద్రంలో 0.5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగింది. ఈ నెలఖరునాటికి ఇదిఒకటి నుంచి రెండు డిగ్రీలు వరకు పెరిగే అవకా శాలు 96శాతం వరకు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే ఎల్‌నినో సూపర్ ఎల్‌నినోగామారి నవంబర్, జనవరిల మధ్యపరిస్థితులు ఘోరంగా తయారవుతాయని భయపడుతున్నారు. దీని ప్రకారం ఏయే ప్రాంతాలు తడిబారిన పడతాయి, ఏయే ప్రాంతాలు పొడిగా మారి కరవుతో ఎడారిల పరిస్థితులను తలపిస్తాయనేదిఅంచనా కూడా వేసినట్లు తెలుస్తోంది. ఆ అంచనాలను ఉదహరిస్తూ ప్రముఖ మెట్రలజీస్ట్ జాన్ బరానిక్ ప్రపంచవ్యాప్తంగా ఖండాలు, ప్రాంతాల వారీగా నివేదికను వెల్లడించారు. ఆయన నివేదిక ప్రకారం ఆసియాఖండంలో పొడివాతావరణం తీవ్ర మవుతుంది. సూపర్ ఎలినినో పసిఫిక్ సముద్రంలో బలపడుతుందని ఆయన ధ్రువీకరించారు. సాధారణంగా పశ్చిమాసియా, తూర్పు ఆసియాలతోపాటు భారతదేశంలోనూ సాధారణ పరిస్థితుల్లో జూన్ నుంచిజనవరిల మధ్య మంచివర్షాలు కురవాల్సి ఉంది. కానీ ఇప్పుడు ఉష్ణోగ్రతలు పెరుగుతూ, రుతుపవనాలు దాదాపు అంతరించిపోయేవాతావరణం నెలకొంటోంది. దీని వలన భారీ వర్షాలు పడే ప్రాంతాలు సైతం వర్షాభావ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని జాన్ తననివేదికలో పేర్కొన్నారు. ఫలితంగా రాయలసీమ జిల్లాల్లో వాతావరణం అనుకూలించక కరవు పరిస్థితులతో నీటిప్రభావం ఫలితంగా కరవులుఏర్పడి వ్యవసాయం దెబ్బతింటుందన్నారు. ఈ ప్రభావం వర్షాకాలం అనంతరం వచ్చే శీతాకాలంపైన కూడా ప్రభావం చూపుతుందని అంచనా వేశారు. అంటే శీతాకాలంలో చలి తక్కువగా ఉంటుందని మనం అనుకోవచ్చు. మొత్తానికి ఈ అంచనాలే వాస్తవం అయితే తీవ్ర కరవు పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రజలు, ప్రభుత్వం ముఖ్యంగా రాయలసీమ రైతులు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉంది.

రాచమల్ల భోగేశ్వర్ రెడ్డి

వాతావరణ ఉష్ణోగ్రతల్లో ఏర్పడుతున్న పరిస్థితుల ఆధారంగా ఎల్‌నినో ప్రభావం ఎక్కువ వర్షాభావ ప్రాంతంగా గుర్తింపు ఉన్న రాయలసీమ జిల్లాలపై తీవ్రంగా పడుతుందా అన్నది రైతుల్లో ఆందోళన నెలకొంది. ఎల్‌నినో రాబోయే రోజుల్లో సూపర్ ఎలిమినోగా మారే అవకాశం లేకపోలేదని కొందరు శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో రాయలసీమ జిల్లాలపై ఆ ప్రభావం ఏ మేరకుఉంటుంది. నిజంగానే ఎల్‌నినో ప్రభావం ఉంటుందని అనుకుంటే ఎలాంటి పంటలు సాగు వేసుకోవాలి? అందుకు ముందస్తుగా చర్యలేం తీసుకోవాలన్నది సీమరైతుల్లో బలంగా చర్చ సాగుతోంది. ఎల్‌నినో ప్రభావం దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలపై ఏదో విధంగా ప్రభావం చూపే అవకాశం ఉన్నప్పటికీ వర్షాభావ ప్రాంతమైన రాయలసీమ జిల్లాలపై ఇంకా ఎక్కువ చూపే అవకాశం ఉందని రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. రాయలసీమ జిల్లాల్లో దాదాపు 34 లక్షల హెక్టార్ల సాగు భూమి 85 లక్షల ఎకరాల భూమి ఉంది. ఇందులో అనంతపురం శ్రీసత్యసాయి జిల్లాల్లో దాదాపు పది లక్షల హెక్టార్ల సాగు భూమి, కర్నూలు నంద్యాల జిల్లాల్లో ఆరు నుంచి ఏడు లక్షలు ఎట్టాల సాగు భూమి, వైయస్సార్ కడప జిల్లాలో నాలుగు లక్షల హెక్టార్ల సాగు భూమి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో దాదాపు 3.9 లక్షలు హెక్టార్ల సాగు భూమి ఉంది. రాయలసీమ జిల్లాల్లో 15 నుంచి 20 శాతం భూములకు మాత్రమే చెరువులు, కాలువల ద్వారా శాశ్వత సాగునీరు అందుతుంది. దీంతో 80 శాతం సాగు భూములకు వర్షాధారంగా మెట్ట పంటలపైనే రైతులు ఆధారపడతారు. ఈ పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావం వల్ల వచ్చే ఖరీఫ్‌సీజన్లో వర్షపాత పరిస్థితులు ఎలా ఉంటాయో అన్నది సీమ రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇప్పటికే అనంతపురం శ్రీ సత్యసాయి లాంటి జిల్లాల్లో పలు మండలాల్లో భూగర్భ జలాలు పలు మండలాల్లో ఆందోళనకర పరిస్థితిలో ఉన్నాయి. వర్షాభావ పరిస్థితుల వల్ల గతంలో ఎన్నో కరవు కాటకాలను సీమ ప్రజలు ఎదుర్కొన్నారు. గత రెండు దశాబ్దాల కాలాన్ని పరిశీలిస్తే రాయలసీమ జిల్లాలో 2002-2003, 2004-2005, 2009-2010, 2011-2012, 2014-2015, 2018-2019 సంవత్సరాల్లో కరవులు వచ్చినట్లు గత పాలక ప్రభుత్వాలు కూడా గుర్తించాయి. ఈ పరిస్థితుల్లో ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు వల్ల ఎల్‌నినో సూపర్ ఎల్‌నినోగా మారుతూ వస్తే సీమ ప్రజల ముఖ్యంగా రైతుల పరిస్థితి ఏంటి అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న చర్చ వల్ల అవకాశం ఉందని ఇటీవల ప్రకటించింది. ఐఎండి తన అంచనాలను శాస్త్రీయంగా ప్రకటిస్తుంది. ఉపగ్రహ అధ్యాయనం ద్వారా వాతావరణ మార్పులను రాడార్ గుర్తిస్తుంది. దాని ఆధారంగా అధ్యయనాలు వెల్లడిస్తారు. గతం కన్నా ఇప్పుడు శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ఎక్కువగా అందుబాటులోకి రావడం, వాతావరణ పరిస్థితులను ముందుగానే పసిగడుతున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏప్రిల్, మే నెలలో జరిగే మార్పులు ప్రపంచవాతావరణాన్ని ఏవిధంగా ఉండాలనేది నిర్దే



రానున్న వర్షకాలంలో మన ప్రాంతంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందా? ఆమె రైతులు ఎక్కడ చూసినా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే ఫసిఫిక్ మహా సముద్రంలో నెలకొంటున్న వాతావరణ మార్పులను బట్టి ప్రపంచ వ్యాప్తంగా ఎల్‌నినో విస్తరించే ప్రభావం ఉంటుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థలు హెచ్చరించాయి. మన భారత వాతావరణ సంస్థ ఐఎండి ప్రకటించిన వర్షపాత వివరాలు ప్రకారం దేశంలో తక్కువ వర్షాలు లేదా సాధారణం కన్నా తక్కువగా పడే శిస్తాయి. ఈసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రత తక్కుగా ఉంటే లానినో అంటారు. దీనివల్ల అధిక వర్షాలు, వరదలు సంభవిస్తాయి. దాదాపు గత కొన్నేళ్లుగా మనం లానినోనే ఎదుర్కొంటున్నాము. అక్కడి సముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రత పెరిగితే ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో ఎల్‌నినో ఏర్పడుతుంది. దీనివల్ల రుతుపవనాలు దిశ, దశ మార్చుకొని గందరగోళంగా మారిపోయి సకాలంలో వర్షాలు పడకపోవడం, లేదాతక్కువగా కురవడం లాంటిది సంభవిస్తుంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1999, 2003 సంవత్సరాల మధ్య ఎల్‌నినో ప్రభావం తీవ్రమై భయంకరమైన కరవులను రైతులు, ప్రజలు చవిచూశారు అని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈఏడాది కూడా ఎల్‌నినో సంభవిస్తుందని అంచనా వేయగా తాజాగా ప్రముఖ మెట్రాలజీస్ట్ క్రిష్ దోల్సే తన అధ్యాయనం ప్రకారం ఎల్‌నినో వేగంగా బలపడుతూ విస్తరిస్తోందని అంచనాలకన్నా తీవ్ర స్థాయిలో ఉందని నివేదించారు. ఇంతవరకు ఎప్పుడు లేని విధంగా సూపర్ ఎల్‌నినో కావొచ్చని దోల్సే అంచనా వేశారు. ఆయన కథనాన్ని అంతర్జాతీయ సీఎన్ఎన్ వెథర్ చానెల్ ఈ నెల 15వ తేదీన ప్రముఖంగా టెలికాస్ట్ వేసింది అని తెలియవచ్చింది. ఎల్‌నినోలో రెండు మూడు మార్పులను గమనించడమే కాకుండా పసిఫిక్ సముద్రంపై బాగా బలంగా విస్తరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, దీనివల్ల గాలులు దిశ, దశ పూర్తిగా మారిపోయి వాతావరణం పొడిగా అవుతోంది. తద్వారా రుతుపవనాలు బలపడే అవకాశాలు తగ్గిపోయాయి. మనకు పసిఫిక్ సముద్రం నుంచి ఇండియన్ ఓషియన్ మీదుగాశ్రీలంక, మాల్దీవుల నుంచి అరేబియా సముద్రానికి రుతుపవనాలు విస్తరిస్తాయి. అక్కడి నుంచి కేరళ తీరానికి తాకి తద్వారా దేశం అంతా విస్తరిస్తాయి. కాస్త అటు ఇటుగా మేనెలాఖరుకు కేరళ తీరానికి రెండు తెలుగురాష్ట్రాలకు ముఖ్యంగా రాయలసీమ జిల్లాలకు చేరడానికి వారం, పదిరోజులు పడుతుంది. ఈ ఏడాది మే 29నాటికి కేరళ తీరానికి తాక వచ్చని ఐఎండి ప్రకటించింది. ఎల్‌నినో బలపడి విస్తరిస్తే రుతుపవనాలు తీరాన్ని సకాలంలో తాకినప్పటికీ వర్షాలు పడే అవకాశాలు తగ్గిపోతాయి. వర్షాలు పడినప్పటికీ తక్కువగా కురవడం లేదా తక్కువ రోజులు పడడం సహజంగా మారిపోతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే వాతావరణంలో ఉష్ణోగ్రత పెరిగి, గాలిలో తేమశాతం తగ్గిపోవడం లాంటి కారణాలవల్ల పొడివాతావరణం విస్తరించి కరవు పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇదే జరిగితే మన దేశంలో వర్షాధారంగా పంటలు పండించే ప్రాంతాలు ఎడారులుగా మారిపోతాయి. నదుల్లో నీటి లభ్యత తగ్గి జలాశయాలు వెలవెలపోతాయి. తద్వారా ఆయకట్టుకునీరు లభించదు. పంటలు పండవు. ఆఖరికి తాగు నీటి సమస్య సైతం ఎదురవుతుంది. దీని ప్రభావం వ్యవసాయ ఉత్పత్తిపైనే ఎక్కువ పడుతుందని మేధావులు అభిప్రాయపడు తున్నారు. ఈపరిస్థితుల్లో ఎల్‌నినోఎదురైతే రైతులు ఇబ్బందిపడతారు. ●

---

రాష్ట్రం

తమిళనాడు

# కొత్త 'గేమ్' మొదలు!

ఎ.వి.వి ప్రసాద్

మెరిసేదంతా బంగారం కానట్లే.. ముఖ్యమంత్రిపదవి కూడా అందరికీ పూల కిరీటం కాదు. కొందరికి ఆ పూల మధ్య ముళ్లు కూడా తగులుతూంటాయి, గుచ్చుకొని బాధ పెడుతూంటాయి. రెండు వారాల క్రితం తమిళ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన జోసెఫ్ విజయ్‌కి ఈ విషయం కొంచెం కొంచెం అర్థమవుతున్నట్లే కనిపిస్తోంది. ఇటీవల ఐదు అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో మిగిలిన నాలుగు చోట్ల సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడగా, ఒక్క తమిళనాట మాత్రమే 'అతుకుల బొంత' తయారయింది. ఎన్టీఆర్, ఎమ్జీఆర్ తర్వాత నిజంగానే విజయ్‌కి ప్రజలు అద్భుతమైన అవకాశం ఇచ్చారు. పెట్టిన పార్టీని రెండేళ్ల లోపునే అధికారంలోకి తెచ్చారు. గతంలో శివాజీ గణేశన్, విజయ్ కాంత్, రజనీకాంత్, కమల్ హాసన్ వంటి అగ్ర సినీ నటులు కూడా ఇలాంటి ప్రయత్నమే చేసినా, వారికి ఇవ్వని సువర్ణావకాశం ప్రజలు విజయ్‌కి పువ్వుల్లో పెట్టి అందించారు. కానీ ఆ పూల మధ్య మిగిలిన కొన్ని ముళ్లే ఇప్పుడు విజయ్‌ని ఎక్కువగా బాధిస్తున్నట్లనిపిస్తుంది. కొన్ని నిర్ణయాలు తీసుకోవడం, అంతలోనే వాటిని ఉపసంహరించుకోవడం అనుభవ రాహిత్యం వల్లనే. ముఖ్యమంత్రి హోదాలో తీసుకునే నిర్ణయాలకు తగిన మద్దతు లభించనప్పుడు ఆ సీటులో కూర్చున్నవారెవరికైనా ఎంత కష్టంగా ఉంటుందో విజయ్‌కి ఇప్పుడిప్పుడే అనుభవంలోకి వస్తోంది. ముఖ్యమంత్రి సింహాసనంపై కూర్చున్న వారికి ఎప్పుడైతే తగిన 'సొంత బలం' లేదో, అప్పుడు చుట్టూ ఉండే 'మిత్రులు' ఆడే ఆట కూడా భిన్నంగానే ఉంటుంది. ఇప్పుడదే కనిపిస్తోంది. 'మిత్రుల' పేరుతో విజయ్ చుట్టూ చాలామందే చేరారు. వారంతా ప్రత్యర్థి పార్టీ మిత్రులు. ఎవరి వద్దకు వెళ్లకూడదనుకున్నారో చివరికి వారి మద్దతునే విజయ్ కోరారు. 35 శాతం ఓట్లిచ్చిన ప్రజలు మరో పది సీట్లు ఇవ్వకపోవడంతో వాటి కోసం విజయ్ పడరాని పాట్లు పడ్డారు. పది రోజుల పాటు కంటిపై కునుకు లేకుండా ప్రయత్నించారు. ఆ 'పది' కనిపిస్తే గాని తాను ఆహ్వానించబోనని గవర్నర్ భీష్మించడంతో విజయ్ తొక్కని గడప లేదనే చెప్పాలి. కరుణానిధి పార్టీతో కొన్ని దశాబ్దాల పాటు కలిసి నడిచిన కాంగ్రెస్ ఆ 'గొడుగు' బయటకు వచ్చి టివికె గూటికి చేరడంతో విజయ్‌కి నిజంగానే తొలుత పెద్ద బలం చేకూరినట్లయింది. ఆ పార్టీకి ఉన్నవి ఐదు సీట్లే అయినా, ఓ జాతీయ పార్టీ తమ వెంట ఉందనే అభిప్రాయం విజయ్‌కి బలం పెంచింది. అయినా 'నంబర్' చాలక డిఎంకె లోని మరికొన్ని మిత్రపక్షాల మద్దతు కోసం విజయ్ ఎడతెగని ప్రయత్నాలు చేశారు. చివరికి ఐయుఎంఎల్, సిపిఎం మద్దతు ఇచ్చినా ఇంకా రెండు సీట్ల దూరంలో విజయ్ నిలబడ్డారు. ముప్పుతిప్పలు పెట్టి చివరికి ఆ రెండు సీట్లను విసికె ఇచ్చాక విజయ్ పీఠం అధిష్ఠించి బల పరీక్షకు సిద్ధమయ్యారు. ఆ దశలో ఆయనకు అనూహ్యంగా 144 మంది సభ్యుల మద్దతు



ముఖ్యమంత్రి విజయ్

లభించడంతో తన 'బలం' పై ఆయన భారీగానే ఆశలు పెంచుకున్నారు. అయితే అసలు 'ఆట' కూడా అప్పుడే మొదలయింది. అన్నాడిఎంకె లోని రెబెల్ వర్గం 26 మంది విజయ్‌కి మద్దతు ఇవ్వడంతో గేమ్ మారింది. అదొక పెద్ద ఆట అని తర్వాత పరిణామాలను బట్టి తెలుస్తోంది. డిఎంకె అధినేత స్టాలిన్ గతవారం ఒక ప్రకటన చేస్తూ విజయ్ ప్రభుత్వం ఏ క్షణంలోనైనా కూలిపోతుందనీ, మధ్యంతర ఎన్నికలకు సిద్ధంగా ఉండాలనీ పార్టీ కార్యకర్తలకు పిలుపునివ్వడం కూడా పెద్ద సంచలనమే సృష్టించింది. ఆట మరో మలుపు తిరుగుతోందని అప్పుడే అనిపించింది. ఎందుకంటే, విజయ్ చుట్టూ ఉన్న మిత్రులందరూ డిఎంకె వర్గమే. విజయ్ ప్రభుత్వం డిఎంకె మిత్రులపై ఆధారపడి నడుస్తోందనీ, అందువల్ల అతడు జాగ్రత్తగా వ్యవహరించాలనీ స్టాలిన్ చేసిన హెచ్చరిక ప్రకంపనలు సృష్టించింది. ఆ వెంటనే విజయ్ గత బుధవారం మంత్రి వర్గాన్ని విస్తరించి కొత్తగా 23 మందిని చేర్చుకున్నారు. వారిలో ఇద్దరు కాంగ్రెస్ వారు కావడం విశేషం. అక్కడితో ఆగకుండా, 48 గంటలు తిరగకుండానే శుక్రవారం మరో ఇద్దరిని కేబినెట్‌లోకి తీసుకున్నారు. దానితో మొత్తం మంత్రులసంఖ్య35కు పెరిగింది. ఐయుఎంఎల్, విసికె పార్టీల నుంచి కూడా కేబినెట్‌లోకి రావడంతో అన్నాడిఎంకె రెబెల్స్ కూడా మంత్రి పదవుల కోసం ఆశపడ్డారు. విజయ్ అందుకు కూడా సిద్ధమైనా, సిపిఎం, విసికె వ్యతిరేకించడంతో మళ్లీ వెనక్కి తగ్గారు. ఇప్పుడిది కొత్త సమస్యగా మారింది. ఇక తమకు మంత్రి పదవులు రావని భావించిన అన్నాడిఎంకె రెబెల్స్ మళ్లీ ప్లేటు మార్చి తాము తమ పార్టీ లోనే ఉన్నామనీ, జయలలిత ప్రభుత్వాన్ని మళ్లీ చూస్తామనీ ప్రకటించడం ఆట ఎటు తిరుగుతోందో తెలుపుతోంది. ఈ కథ నడవడానికి ముందు, రజనీకాంత్ స్టాలిన్‌తో సమావేశం కావడం ఒకసారి గుర్తుచేసుకోవలసి ఉంది. బిజెపి ఆలోచన మేరకు అన్నాడిఎంకె, డిఎంకె మధ్య సయోధ్య కోసం ఆ భేటీ జరిగినట్లు అనుకొన్నారు. దానిలో వాస్తవం లేకపోలేదు. స్టాలిన్ తాజాగా చేసిన హెచ్చరిక, అంతకు ముందు జరిగిన ఆ భేటీ, అన్నాడిఎంకె రెబెల్స్ ప్లేటు మార్చడం తేలికగా తీసివేసే విషయాలు కావు. డిఎంకె సిగ్నల్ ఇస్తే 'మిత్రుల' అభిప్రాయాలు మారిపోవచ్చు. వైరి వర్గాలైన డిఎంకె, అన్నాడిఎంకె మధ్య సయోధ్య కుదురుతుందా, లేదా అన్నది ఇప్పుడే చెప్పలేం. అది విజయ్‌పాలన తీరుపై ఆధారపడి ఉంటుంది. అప్పుడు 'గేమ్' మళ్లీ మొదటికి రావచ్చు. చెప్పలేం. రాజకీయాల్లో ఎవరూ ఎవరికీ 'నిత్య మిత్రులు'కారు. అదే విధంగా శత్రువులూ కారు. ఎవరి ఆట వారిది. ఎన్నికల్లో కంటే ఈ ఆటలో గెలవడమే విజయ్ వ్యూహ నిపుణతకు అసలైన పరీక్ష. అభిమాన సంఘాలు ఎన్నికల్లో ఓట్లు తెచ్చాయి కానీ పాలనలో పదవి చేజారకుండా నిలబెట్టగలవా! ఆట ఎలా మారుతుందో చూడాలి. ●

---

విదేశం

హంగేరీ

# సంస్కరణల దిశగా కొత్తపాలన!

గన్ని మోహన్

మధ్యయూరోప్‌లో ఏడుదేశాల సరిహద్దులు కలిగి ఉన్న అతి చిన్నదేశం హంగెరీలో కమ్యూనిస్టుల పాలన తర్వాత మొదటిసారి స్వేచ్ఛగా ఎన్నికలు జరిగాయి. పీటర్ మాగ్యార్ దేశ నూతనప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దీనితో అప్పటి వరకూ ఉన్న నియతృత్వ పాలన శకానికి తెర పడింది. 16 ఏళ్లపాటు తన నిరంకుశ పాలనతో దేశాన్ని శాసించిన విక్టర్ ఓర్బాన్ గత నెలలో జరిగిన ఎన్నికలలో, మాగ్యార్‌కు చెందిన టిస్జా పార్టీ, ఓర్బాన్ జాతీయవాద పార్టీ అయిన ఫిడెజ్‌ను అనూహ్యంగా ఓడించింది. హంగేరీ కమ్యూనిజం అనంతర చరిత్రలో పార్లమెంటులో మరే ఇతర పార్టీ కంటే కూడా ఎక్కువ ఓట్లు సాధించింది. టిస్జా పార్టీకి పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ లభించడంతో ఓర్బాన్‌కు ఓటమిని అంగీకరించక తప్పలేదు దీనికితోడు ప్రపంచ దేశాలు కూడా ఎన్నికలను స్వాగతించాయి. అలాగే మాగ్యార్ ప్రధాని ఎన్నికపైనా శుభాకాంక్షలు తెలియజేస్తుండటంతో ఇప్పుడు ఓర్బాన్ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోంది. ప్రపంచంలోని ప్రతి స్వేచ్ఛాభిమాని హంగేరియన్‌గా ఉండాలని కోరుకుంటున్నారు. అత్యంత క్రూరమైన నిరంకుశత్వాన్ని కూడా అత్యంత సామాన్య, రక్తమాంసాలు గల ప్రజలే ఓడించగలరని మీరు దేశానికి, ప్రపంచానికి స్పష్టం చేసారని మాగ్యార్ తొలి ప్రసంగంలో పేర్కొనడం చూస్తుంటే ఇకదేశంలో నియంతృత్వ పాలనకు కాలం చెల్లిందన్న హెచ్చరికలు చేసినట్లనిపించింది. హంగేరీ నూతన నాయకుడిగా, ఓర్బాన్ పాలనలో తీవ్రంగా దెబ్బతిన్న ప్రజాస్వామ్య సంస్థలను, ప్రభుత్వ అధికారాల సమతుల్యతను పునరుద్ధరిస్తానని, అవినీతిపై ఉక్కుపాదం మోపాల్సిందేనని మాగ్యార్ ప్రతిజ్ఞ చేశారు. ఆయన పరిపాలన యూరోపియన్ యూనియన్‌లోని రాజకీయ గతిని మార్చివేస్తుందని భావిస్తున్నారు. అక్కడ మాజీప్రధానమంత్రి కీలక నిర్ణయాలను, పొరుగు దేశమైన ఉక్రెయిన్‌కు మద్దతుకు సంబంధించిన నిర్ణయాన్ని, తరచు వీటో చేస్తూ రష్యాకు చేరువ అయిన ఓర్బాన్ విధానాలు పునఃసమీక్షిస్తానని ప్రకటించిన మాగ్యార్ ఆ దిశగా దూసుకుపోతున్నారు. కేవలం రెండేళ్లక్రితమే టిస్జా పార్టీని స్థాపించి అధికారంలోకి తెచ్చిన మాగ్యార్ టిస్జాకు అపూర్వ విజయం తెచ్చారు. హంగేరీలోని 199 స్థానాలు గల పార్లమెంట్‌లో, టిస్జా ఇప్పుడు 141 స్థానాలను సాధించింది. ఓర్బాన్ ఫిడెజ్‌కేడీఎన్‌పీ కూటమి 135 నుండి 52 స్థానాలకు పడిపోయి అధికారం కోల్పోయింది. తన ప్రమాణస్వీకారాన్ని, ఓర్బాన్ శకం ముగింపును పురస్కరించుకుని, కొస్సూత్ స్క్వేర్‌లో జరిగే 'పాలన మార్పు' వేడుకకు హాజరు కావాలని మాగ్యార్ హంగేరియన్లకు పిలుపునిచ్చారు. సామాజిక సమీకరణల ప్రకారం విభజించి పాలించే తీరును తాను అనుసరించబోనన్న వాగ్దానం చేయడంతో ప్రజలు మాగ్యార్‌కు ఓట్లవర్షం కురిపించారు. ఇప్పటివరకూ మహిళలకు



పీటర్ మాగ్యార్

ప్రాతినిధ్యం అంతంతమాత్రంగానే ఉండేది. కానీ మాగ్యార్ హయాంలో హంగేరి పార్లమెంటులో 54మంది మహిళా చట్టసభ్యులున్నారు. వీరిలో ఎక్కువ మంది టిస్జా పార్టీకి చెందినవారే కావడం గమనార్హం. ఈప్రాతినిధ్యం హంగేరి చరిత్రలోనే అత్యధికమని నిపుణులు సైతం అంగీకరించారు. ప్రత్యేకించి ఉక్రెయిన్‌పై అనుసరించే వైఖరుల్లో గతంలోని ఓర్బాన్‌రష్యావైపునకు వెళ్లడం హంగెరీ ప్రజలకు ఎంతమాత్రం రుచించలేదు. ఉక్రెయిన్‌లో గడచిన మూడున్నరేళ్లుగా సాగుతున్న యుద్ధకాండపై హంగేరీ వాసుల్లోను ఉక్రోషం పెరుగుతోంది. అందువల్లనే నియంతృత్వ వాదిగా ముద్రపడిన ఓర్బాన్‌ను ఈసారి ఖచ్చితంగా ఓడించి తీరాలన్న పట్టుదలతోనే మాగ్యార్‌కు పట్టం కట్టారు. ఓర్బాన్ పాలనలో, యూరోపియన్ యూనియన్‌లోని దాదాపు అన్ని ఇతర 26దేశాలతో పోలిస్తే ప్రభుత్వంలో మహిళల సంఖ్య తక్కువగాఉండేది. మహిళలు ఈ కొత్త, అందమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అందుకేవారి ప్రాతినిధ్యం పెంచినట్లు మాగ్యార్ స్వయంగా ప్రకటించారు. యూరోపియన్ యూనియన్‌తో సంబంధాలను పునరుద్ధరించడం ఓర్బాన్ తెగిపోయేంత వరకు నెట్టిన యూరోపియన్ యూనియన్‌తో తన దేశ సంబంధాలను పునరుద్ధరిస్తానని, ఓర్బాన్ రష్యాకు మరింత దగ్గరవ్వడంతో పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాల సరసన హంగేరి స్థానం ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో దానికి పూర్వ వైభవాన్ని తెస్తానని మాగ్యార్ హామీ ఇచ్చారు. అంతేకాదు పార్లమెంటు భవనంపై తొలిసారి ఈయు జెండాను ఎగురవేసారు. హంగెరికి స్వేచ్ఛా ప్రజాస్వామ్య వాతావరణం కల్పిస్తానని హామీలు కుమ్మరించిన మాగ్యార్‌కు ముందున్న ముళ్లబాటలో సవాళ్లు కూడాఅధికమే. శాంతిభద్రతలు, అవినీతి ఆందోళనల కారణంగా ఓర్బాన్ హయాంలో స్తంభింపజేసిన హంగేరికి చెందిన సుమారు 20 బిలియన్ డాలర్ల ఈయూ నిధులను ముందు విడుదలచేయించాలి. గత నాలుగేళ్లుగా సంక్షోభంలో చిక్కుకున్న హంగేరి ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి నిధులు చాలా అవసరం. అంతేకాకుండా వీలైనంత త్వరగా రష్యాప్రభావాన్ని దేశంపై పడకుండా చూసుకోవాలని కూడా ఆయనకు ప్రజలనుంచి వత్తిడి వస్తోంది. టిస్జాకు ఓటు వేసిన దాదాపు 34 లక్షల మంది హంగేరియన్లలో చాలామంది, పదవీ విరమణ చేస్తున్న ప్రభుత్వం దుష్ప్రవర్తనగా భావిస్తున్న దానికి ఫిడెజ్ అధికారులు వారి వ్యాపార మిత్రులను జవాబుదారీగా చేయాలని మాగ్యార్‌ను డిమాండ్‌చేస్తున్నారు. ఓర్బాన్ పదవీ కాలంలో దుర్వినియోగం చేయబడిన ప్రజా నిధులను దర్యాప్తుచేసి, తిరిగి రాబట్టే బాధ్యతతో కూడిన జాతీయ ఆస్తుల రికవరీ, పరిరక్షణ సంస్థ ఏర్పాటుచేసి దేశ ఆర్థికపరిస్థితిని గాడిలోకి తెస్తానని చెపుతున్న ప్రధానికి దేశ ప్రజల నుంచి ఆయనకు సంపూర్ణ మద్దతు లభిస్తున్నా ఈయూ నుంచి ఎదురయ్యే సహకారమే ఇప్పుడు ఆయనకు అత్యంత కీలకం అవుతోంది. ●

---

# నీట్ రద్దుతో విద్యార్థుల కలలకు విఘాతం!

తండ సదానందం

సమాజంలో అత్యంత గౌరవం,హోదా, ప్రతిష్టలు కలిగిన వృత్తి అంటే వైద్యవృత్తి. ప్రాణాలను రక్షించే వారు వైద్యులు. అటువంటి వృత్తిని చేపట్టడానికి విద్యార్థులు బాల్యం నుండే కలలు కంటారు. కలలు కనడమే కాదు వానిని సహకారం చేసుకోవడానికి ఎంతో కష్టపడతారు. విద్యార్థులు మాత్రమే కాదు, వారి తల్లిదండ్రులు కూడా ఎంతో త్యాగం చేయవలసి ఉంటుంది. వైద్య వృత్తిలోకి ప్రవేశించడానికి దేశవ్యాప్తంగా నిర్వహించే నీట్ పరీక్షను రాయవలసి ఉంటుంది. అందుకుగాను లక్షలాది రూపాయలు కుమ్మరించి కార్పొరేట్ కళాశాలలో ఇంటర్‌తో పాటు నీట్ కోచింగ్ తీసుకుంటేనే సీటుసాధించడం సాధ్యమవుతుంది. కాలచక్రంతో పరిగెత్తుతూ లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి నిరంతరం శ్రమించి నీట్‌పరీక్ష బాగానే రాశాము,డాక్టర్ అవుతామని కలలు కంటుంటే ,వారి నెత్తిన పిడుగు పడ్డట్టు నీట్ రద్దు వార్తవచ్చింది. నీట్ ప్రశ్నపత్రం లీక్ అయిందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అక్రమార్కులకు లాభం జరగకూడదని సదుద్దేశంతో నీట్ రద్దు చేస్తున్నామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వాహకులు, సంబంధిత విద్యామంత్రి చావు కబురు చల్లగా అది కూడా విద్యార్థుల ప్రయోజనం కొరకు పాటుపడుతున్నట్లు ప్రకటించడం మొసలి కన్నీరు కార్చడమే. పరీక్ష రద్దు చేయడం వల్ల విద్యార్థులకు మేలు కలుగుతుందా? అహోరాత్రులు కార్పొరేట్ కళాశాలలో తిని తినక చిక్కిశల్యమై, అమ్మానాన్నలు నగలు, ఆస్తులు అమ్మి ఫీజుకడితే ఆ గుండె భారాన్ని తమలోనే దిగమింగుకొని, వారి కష్టాన్ని గుర్తుచేసుకొని, వారి కలలను నెరవేర్చడానికి పరీక్ష బాగా రాసి సీటు వస్తుందని ఆశిస్తున్న విద్యార్థులకు ఆశనిపాతం. ఈ నెల మూడున దేశవ్యాప్తంగా 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు 23 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 96.92 హాజరైనారు. తాజాగా నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయిందని రద్దు చేస్తే అది తట్టుకోలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. విద్యార్థుల బలిదానం కొత్తేమీకాదు, ప్రతి ఏటా ఎంతోమంది విద్యార్థులు ఒత్తిడిని తట్టుకోలేక బలవన్మరణాలకు పాల్పడుతూనే ఉన్నారు. నీట్ పరీక్ష లీక్ అనేది ప్రతి ఏటా ఉత్తరాది రాష్ట్రాలలో జరుగుతుందని నిపుణుల అభిప్రాయం. ఈసారి చేత్తో రాసిన ప్రాక్టీస్ క్యూస్షన్ బ్యాంకులో 281 ప్రశ్నలుంటే 138 ప్రశ్నలు పరీక్షలు వచ్చాయి ఈ పేపరు పరీక్షకు ముందే రాజస్థాన్లో బాగా సర్కులేట్ అయింది. నీట్‌పరీక్ష దేశవ్యాప్తంగా 2017 నుండి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కానీ ఆది నుండి అక్రమాలు జరుగుతున్నాయి. 2024లో భారీ కుంభకోణం, 2025లోను లీక్ అయిందనే వార్త ఇప్పుడు వెలుగులోకి వస్తుంది. 2026 లో మళ్లీ పూనే కేంద్రంగా లీకై రాజస్థాన్ గుండా దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన బడా బాబులకు, కార్పొరేట్ కోచింగ్ సెంటర్లకు అందినట్లు తెలుస్తుంది. నీట్ పరీక్ష నిర్వహణలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పూర్తిగా వైఫల్యం చెందింది. ప్రతి ఏటా లీక్ అవ్వడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడడమే. ప్రతిష్టాత్మకంగా పకడ్బందీగా పారదర్శకంగా దేశవ్యాప్తంగా నిర్వహించాల్సిన పరీక్ష, పేలవంగా ప్రతిసారి లీక్ అవ్వడం అంటే విద్యార్థుల భవిష్యత్తు పట్ల,విద్యా వ్యవస్థ పట్ల నిర్వాహకులకు ఎంత శ్రద్ధ ఉందో అర్థం అవుతుంది. ఎన్ టి ఏ నుండి పేపర్ లీక్ అయితే పరీక్షను పారదర్శకంగా నిర్వహించేది ఎవరు? పేపర్ తయారీ కమిటీ మెంబర్లు పేపర్‌అమ్ముకుంటే పరీక్ష గోప్యతను కాపాడేదెవరు? దీని వెనుక పెద్ద ఎత్తున కోట్లాది రూపాయలు చేతులు మారడం, పెద్ద తలకాయల జోక్యం కూడా ఉండి ఉంటుంది. నీట్ పరీక్ష జరిగిన వెంటనే ప్రతి ఏటా ఆరోపణలు వెలువెత్తుతున్న దొరికితే దొంగ లేకపోతే దొర అన్న రీతిలో పరీక్ష కొనసాగుతూ వచ్చింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యార్థులు వారితల్లిదండ్రులు మొత్తంవ్యవస్థ ప్రభావితమైందని,పరీక్ష వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉండేందుకు మళ్లీ పరీక్ష నిర్వహించాలని నిర్ణ




యించడం జరిగిందని, తప్పు జరిగిందని దానికి తాము బాధ్యత వహిస్తామని ఎన్‌టిఏ డైరెక్టర్ చెప్పడం విడ్డూరంగా ఉంది. విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే తప్పు జరిగింది అంటే సరిపోతుందా? బాధ్యత వహించడం అంటే వారి ప్రాణాలను వెనక్కి తేగలరా? ఉజ్వల భవిష్యత్తు కలిగిన మానవ వనరులుగా దేశానికి సేవ చేద్దామనుకున్నా వారి ప్రాణాలను హరించడం బాధ్యత వహిస్తామని వట్టి మాటలతో చెప్పడం, ప్రతి సంవత్సరం ఇలాగే పునరావృతం అవుతున్నను,మళ్లీ పునరావృతం కాకుండా చూస్తామనడం హాస్యాస్పదం. ఎన్టిఏ ఏర్పడిన నాటి నుండి ఏనాడు ఈ నీట్ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించిన దాఖలాలు లేవు. ప్రతిసారి ఏవో కొన్నిఆరోపణలు అక్రమాలతో నెట్టుకొస్తుంది. సాక్షాత్తు ఎన్ టి ఏ ఆధ్వర్యంలోని నీట్ కమిటీ మెంబర్ల ద్వారా లీక్ అవ్వడం, ఆ తయారీదారులు సొంతంగా కోచింగ్ సెంటర్లు నిర్వహించడాన్ని బట్టి పరీక్షా పారదర్శకతను అర్థం చేసుకోవచ్చు. ఒక హాస్టల్ నిర్వాహకుడు ఎన్ టి ఏ కు సమాచారమిచ్చేదాకా ఈ లీక్ వ్యవహారం వెలుగులోకి రాలేదంటే మన నిఘా వ్యవస్థలు ఎంత నిద్ర పోతున్నాయో, లేదా తెలిసి కూడా కావాలని ఉపేక్షించినాయో వారికే తెలియాలి. పరీక్ష పేపర్ లీక్ వార్త రాగానే మొదట్లో ఎన్టిఏ తేలికగా తీసుకొని కొట్టిపారేయడం,తర్వాత ఒత్తిళ్లకు తలొగ్గి దర్యాప్తు మొదలుపెట్టడం, గతంలో జరిగిన ఘటనల నుండి నేటి వరకు అదే కథ. పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేకపోయాం అన్నది చెప్పకుండా ప్రతిసారి రద్దు అవసరాన్ని చెప్పుకురావడం శోచనీయం. పరీక్ష ఫీజు వాపస్‌తో విద్యార్థులకు జరిగిన అన్యాయం తీరుతుందా? ఈ అన్యాయానికి ఎవరు బాధ్యత వహిస్తారు?ఎలాన్యాయం చేస్తారు? మళ్లీ పరీక్ష నిర్వహించడం న్యాయం ఎట్లా అవుతుంది? కొద్దిమంది అక్రమార్కులు ఉంటే లక్షలాదిమంది విద్యార్థులకు శిక్ష వేయడం ఏన్యాయ సూత్రం? వందమంది దోషులు తప్పించుకున్న ఒక నిర్దోషికి శిక్ష పడవద్దు అనేది సామాజిక న్యాయ సూత్రం. దానికి విరుద్ధంగా రాజ్యం చేసిన తప్పుకుచిన్నారుల భవిష్యత్తు తలకిందులు కావడం అన్యాయమా? న్యాయమా? ఏలికలకే తెలియాలి. మళ్లీ చదవడం, పరీక్ష రాయడం, ఉత్తమ ఫలితం రావడం అనేది విద్యార్థుల మానసిక స్థాయి పై ఆధారపడి ఉంటుంది. విద్యార్థులు అధైర్యపడి డిప్రెషన్స్‌లోనై అసలు పరీక్ష రాయకుండా ఉండే అవకాశం కూడా ఉంటుంది. గతంలో చాలామంది డిప్రెషన్‌కి లోనై వదిలేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆ పసి మనసులకు ఏర్పడినగాయం వారి భవిష్యత్తుకు విఘాతం. ఒకవేళ ధైర్యంగా రాసినా గతంలో కనబరిచిన ప్రతిభ కనబరచకపోవచ్చు. దీంతో డాక్టర్ కావలసిన విద్యార్థులు, ఆ విద్యార్థుల తల్లిదండ్రులు భరించరాని మానసిక వేదనను అనుభవిస్తూమానసిక రోగులుగా మారే ప్రమాదం ఉందని, అలా గత అనుభవాలు చెబుతున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైద్యవృత్తిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల పరిధిలో జరిగేవి. ఆయా రాష్ట్రాలు తమ పరిధిలో పకడ్బందీగా పారదర్శకంగా కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించి ప్రవేశాలు జరిపాయి. 2017తర్వాత కేంద్రీకృతం చేసి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని ఏర్పాటు చేసి నీట్ పరీక్షను నిర్వహిస్తుండడంతో ఈ అనర్థాలు వెలుగులోకి వస్తున్నాయి. దీనిలో స్థానిక భాషలలో ప్రశ్నాపత్రం లేకపోవడం వల్ల వెనుకబడిన రాష్ట్రాల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. నీట్ పరీక్షను పాస్ కాలేక, వైద్యవృత్తిని అందుకోలేక ఎంతోమంది విద్యార్థులు ప్రాణాలను తీసుకుంటున్నారు. దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు, ఆది నుండి తమిళనాడు రాష్ట్రం ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నది. అయినను దీనిపై సమీక్ష చేయకుండా, ఈ అనర్థాలను తొలగించకుండా ప్రజాస్వామ్య విరుద్ధంగా, సమాఖ్య విధానానికి తూట్లు పొడిచి కేంద్రీకృత విధానంతో కొనసాగించడం, ఈ అక్రమాలకు తావు ఏర్పడేలా చేయడం అప్రజస్వామికమే. ప్రతి ఏటా విద్యార్థులు పిట్టల రాలిపోతున్న కనికరం లేకుండా ఈ విధానంలో మార్పులు చేయకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇకనైనా చిన్నారుల భవిష్యత్తును త్రుంచి వేయకుండా విశ్వాసనీయంగా పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించి తద్వారా వ్యవస్థ పై ఉన్న నమ్మకాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

MN 6 PAGE-BPTfff:MN 6 PAGE-BPTfff 01/01/2001 10:38 Page 1



# బాపట్ల జిల్లా వార్త



## చట్టాలపై అవగాహన అవసరం



**రేపల్లె, మే 23, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేపల్లె మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఎదుటి వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవడం, ఫోక్సో చట్టం, బాలికలపై పురుషులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, హక్కులు, సంక్షేమ పథకాలు, చట్టపరమైన రక్షణ వంటి అంశాలపై విద్యార్థులు, మహిళలు అవగాహన కలిగి ఉండాలని పారా లీగల్ వాలంటీర్లు వాగోలు బాబూరావు, కనపర్తి వెంకయ్య, తాహేర్ అహ్మద్‌లు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సమాజ సేవకులు చెరుకూరి లక్ష్మణరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు అందని మత్స్యకార భరోసా భృతి



**రేపల్లె, మే 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మత్స్యకార భరోసా భృతి చెల్లింపు జాబితాలో అర్హులకు చోటులేకుండా పోయిందని ఆంధ్రప్రదేశ్ బిసి అగ్నికులక్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు ఆందోళన వెలుబుచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న రూ.20 వేల మత్స్యకార భరోసా భృతి మత్స్యకారులకు ఉపయోగకరంగా ఉన్నప్పటికీ కొన్ని జిల్లాల్లో అర్హులైన కొందరికి మత్స్యకార భరోసా భృతి అందలేదని చెప్పారు. ఇప్పటికైనా అర్హులకు న్యాయం చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని వెంకటేశ్వరరావు

## మహిళల రక్షణకు ఉమ్మడిగా కృషి చేయాలి

### కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల,మే23,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలపై గృహ హింస నిరోధానికి సమాజంలో అందరూ భాగస్వాములు కావాలని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో గృహహింస



నిరోధక చట్టం జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించడమే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐఆర్డీ సంస్థ రూపొందించిన "బడి పిలుస్తోంది" గోడపత్రాలను (పోస్టర్లను) కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు గృహ హింస నుంచి విముక్తి పొందాలంటే సామాజిక చైతన్యం ఒక్కటే మార్గమన్నారు. వేధింపుల నుంచి బయటపడేందుకు చట్టాలు మహిళలకు పూర్తి స్వేచ్ఛను, రక్షణను ఇస్తాయని భరోసా ఇచ్చారు. బాపట్ల జిల్లాలో మహిళలపై వేధింపులు, దాడులు, అరాచకాలు క్రమంగా తగ్గుముఖం పట్టడం శుభపరిణామమన్నారు. జిల్లాలో మహిళలపై వేధింపుల కేసులు గత ఏడాదితో పోలిస్తే ఈసారి భారీగా తగ్గాయని గణాంకాలను వెల్లడించారు. వేధింపుల కేసులు: గత ఏడాది 485 కేసులు నమోదు కాగా, ఈ సంవత్సరం ఆ సంఖ్య కేవలం 139 కి పరిమితమైం దన్నారు. గడిచిన నాలుగేళ్లలో జిల్లాలో మొత్తం 668 కేసులు నమోదయ్యాయి. ఇందులో 155 కేసులు కోర్టు ద్వారా, 5 కేసులు పోలీసు అధికారుల ద్వారా పరిష్కారమయ్యాయి. ప్రస్తుతం 408 కేసులు కోర్టు పరిశీలనలో ఉండగా, మిగిలిన 101 కేసులు విచారణ దశలో ఉన్నాయి. గత ఏడాది వర్సెస్ ఈ ఏడాది: గృహహింస చట్టం కింద గత ఏడాది 194 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 82 కేసులు మాత్రమే నమోదయ్యాయి. ఆసరాగా ఖి181ఖి కాల్ సెంటర్, ఖిసఖిఖి కేంద్రం వరకట్న వేధింపులను అరికట్టేందుకు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం అందిస్తున్న 181 కాల్ సెంటర్, సఖి కేంద్రాల సేవలను బాధితులు సద్వినియోగం చేసుకునేలా ప్రచారం కల్పించాలన్నారు. విద్యార్థి దశ నుంచే ఈ చైతన్య ప్రక్రియను ప్రారంభించాలని, స్వచ్ఛంద సంస్థలు క్షేత్రస్థాయిలోకి వెళ్లి మహిళల్లో ధైర్యాన్ని నింపాలని సూచించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ రాధామాధవి, డీఎస్పీ పి.జగదీష్ నాయక్, సఖి కేంద్రం ప్రతినిధి ఉషారాణి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పుష్ప, బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా కలెక్టర్‌కు ప్రతిష్ఠాత్మక పురస్కారం

### -పాలనా నైపుణ్యానికి దక్కిన గుర్తింపు -హైదరాబాద్‌లో అవార్డు ప్రదానం చేసిన అజయ్ సేత్

**బాపట్ల,మే23,ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లా పరిపాలనలో విశిష్ట సేవలు అందిస్తూ, సమర్థ పాలనతో ముందుకు సాగుతున్న బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భారత బీమా నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డీఏఐ) ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ సేత్ చేతుల మీదుగా కలెక్టర్ ఈ అవార్డును అందుకున్నారు.

జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారం, పారదర్శకమైన పరిపాలన అందించడంలో కలెక్టర్ చూపిన ప్రత్యేక చొరవ, అంకితభావానికి గుర్తింపుగా నిర్వాహకులు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపించడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని ఈ సందర్భంగా నిర్వాహకులు కొనియాడారు. కలెక్టర్‌కు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కడం పట్ల జిల్లా అధికార యంత్రాంగం, వివిధ శాఖల అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## రైతులకు భారంగా మారిన రొయ్యల మేత ధరలు : సింగరకొండ

**రేపల్లె, మే 23, ప్రభాతవార్త:** డెల్టా తీరప్రాంతంలో ఆక్వా రైతులపై రొయ్యల మేత ధరల పెరుగుదల భారం ఏర్పడిందని బాపట్ల జిల్లా సిపిఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం రేపల్లె



సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రొయ్యల మేత బస్తా ధర రూ.200 పెరిగిందన్నారు. ఇలాగే పెంచుకుంటూపోతే రైతుల ప్రతిఘటన ఎదుర్కోవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నిశితంగా పరిశీలిస్తే నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగి ప్రజలపై ఆర్థిక భారం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో 12 ఆర్టీసీ డిపోలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే చర్యలకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఉపాధికోల్పోయే కార్మిక కుటుంబాలపై ప్రభుత్వానికి ధ్యాసలేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్వారంగంపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు లభించడంలేదని చెప్పారు. రొయ్యలకు గిట్టుబాటు ధర ప్రకటించాలని ఆయన కోరారు. దళారుల ముసుగులో రొయ్యల ఫీడ్, ఉత్పత్తి, కొనుగోలు, విక్రయ వ్యవస్థ కొనసాగుతున్నందున రైతులకు తీరని నష్టం ఏర్పడుతున్నదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పర్యవేక్షణ లేనందున విదేశీ మార్కెట్ వ్యవహారాలలో దళారుల ఆధిపత్యం పెరిగిందని సింగరకొండ వివరించారు. పెట్టుబడి పెరిగినందున రొయ్యల సాగు భారంగా మారిందని చెప్పారు. సిపిఐ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కన్నెగంటి రమేష్‌బాబు మాట్లాడుతూ తీరప్రాంతంలో క్వింటా మొక్కజొన్న ధర రూ.1500 నుండి రూ.1600కే విక్రయించుకోవాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడిందని చెప్పారు. క్వింటా మొక్కజొన్నకు రూ.2400 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులైన మత్స్యకార కుటుంబాలకు మత్స్యకార భరోసా కింద రూ.20 వేలు అందకపోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్‌లో పర్యాటకులకు ఉచిత వైద్యం

### త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు

### అత్యవసర మందులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలి

### తుఫాను రక్షిత భవనంలో పనులను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



**బాపట్ల,మే.23, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన సూర్యలంక బీచ్‌కు వచ్చే పర్యాటకులు, స్థానికులకు అత్యవసర సమయాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఉచిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన సూర్యలంక బీచ్‌లోని తుఫాను రక్షిత భవనంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైద్య కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యలంక బీచ్‌కు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో పర్యాటకులు తరలివస్తుంటారని, వారికి ఏ క్షణంలోనైనా అత్యవసర వైద్య సేవలు అవసరమైతే తక్షణమే స్పందించేలా ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. పీహెచ్‌సీలో అవసరమైన వైద్య సిబ్బందిని నియమించడంతో పాటు, ప్రాథమిక చికిత్స పరికరాలు, అత్యవసర మందులను నిరంతరం అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని (డీఎంహెచ్‌వో) ఆదేశించారు. ఈ కేంద్రం ద్వారా కేవలం పర్యాటకులే కాకుండా స్థానిక ప్రజలు కూడా మెరుగైన ఉచిత వైద్య సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ, ఇన్చార్జ్ జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆనంద సత్యపాల్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. విజయమ్మ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం

**రేపల్లె, మే 23, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయమని ప్రముఖ వ్యాపారవేత్త,



రేపల్లె నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలోని చోడాయపాలెంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ 11 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ, మొదటి వార్షికోత్సవ వేడుక, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మోపిదేవి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శవంతంగా తీసుకోవాలని సూచించారు. బిఆర్ అంబేడ్కర్ పట్ల ప్రజలలో ఆదరణ పెరిగిందని చెప్పారు. ప్రజల సంక్షేమానికి తగిన విధంగా రాజ్యాంగాన్ని రూపొందించడమే ప్రధాన కారణమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యూత్ నాయకులు, వైకాపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ఉరుసు నిర్వహణ అభినందనీయం

**రేపల్లె, మే 23, ప్రభాతవార్త:** రేపల్లె పురపాలక సంఘంలోని 26వ వార్డు వైకాపా ఇన్‌ఛార్జి అబ్దుల్ కుద్దూస్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కాఫీ విత్ కేడర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముస్లింలు పవిత్రంగా జరుపుకునే ఉరుసు కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలు జరి గాయి. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త పీటా నాగ మోహన్‌కృష్ణ మాట్లాడు తూ ఉరుసు ఉత్సవాలలో మొక్కుబడులు తీర్చుకోవడం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మిక



వాతావరణంలో భాగంగా గురువులు దేవునిలో లీనమైన పవిత్రమైన రోజుగా భావించి ఉరుసు కార్యక్రమం నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు, వైకాపా కార్యకర్తలు, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాడి చెట్టుపై నుండి పడి గాయపడ్డ తెదేపా కార్యకర్తకు రూ.లక్ష ఆర్థిక సాయం



**బాపట్ల.,మే 23,ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల మండలం అడవి పంచాయతీ పాండురంగాపురం కొత్త వాడరేవు గ్రామానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు, 108 బూత్ ఇంచార్జీ వారి సుబ్రమణ్యం రెడ్డి ప్రమాదవశాత్తు తాడి చెట్టు మీద నుండి పడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస రెడ్డి శనివారం సుబ్రమణ్యం రెడ్డిని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని కావూరి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కావూరి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, సుబ్రమణ్యం రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల టీడీపీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, ప్రముఖ నాయకులు చెన్నుపాటి కిషోర్, పాండురంగపురం టీడీపీ నాయకులు కుక్కల శ్రీనివాస రెడ్డి, బాల కోటేశ్వరరావు, లక్ష్మారెడ్డి, సమ్మెట మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేగేశన నరేంద్ర వర్మ జన్మదిన వేడుకలు

**బాపట్ల,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తెలుగుదేశం పార్టీ (తెదేపా)



కార్యాలయంలో శనివారం భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పార్టీ శ్రేణులు, యువత ఈ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను అభినందిస్తూ బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస రెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు చేతుల మీదుగా పండ్లు, జ్యూస్ మరియు బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానం:ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా ముఖ్య నాయకులు మందపాటి ఆంధ్రేయ, చెన్నుపాటి కిషోర్, పల్లం సరోజిని, ఇతర అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## టిఎన్టియుసి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఆలపాటి సతీమణి మాధవి జన్మదిన వేడుకలు

**తెనాలి మే23(ప్రభాతవార్త):** తెనాలి నియోజకవర్గ తెలుగు నాడు ట్రేడ్ యూనియన్(టిఎన్టియుసి)అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ సతీమణి ఆలపాటి మాధవి జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. టిఎన్టియుసి సభ్యులు, కార్మికులు, తెదేపా కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆలపాటి మాధవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెనాలి నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తూ క్రమశిక్షణ కలిగిన తెలుగుదేశం పార్టీ నాయకునిగా



శాసన మండల సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ సాధించిన విజయాలుకు వెనకుండి నడిపించిన, ఆయన సతీమణి ఆలపాటి మాధవి సహకారం ఎంతగానో ఉందన్నారు. జిల్లాలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకునిగా ఆలపాటి రాజా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోగలిగారంటే ఆయనకు నిరంతరం వెన్నంటే ఉండి ఆదర్శ సతీమణిగా మీరు తీసుకునే జాగ్రత్తలు, ఆరోగ్యం పట్ల శ్రద్ధను ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమన్నారు. డెల్టా టైగర్, మా ప్రియతమ నాయకులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ వెన్నంటి ఉండే మీరు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుదలకు అధికారుల శ్రమదానం

**రేపల్లె, మే23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ అత్యంత



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ మార్గదర్శకాల ప్రకారం శనివారం రేపల్లె పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. రేపల్లె ఆర్డీవో బి.శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావులు శ్రమదానం చేశారు. ఇరిగేషన్ కార్యాలయం ఆవరణలో శుభ్రం చేశారు. పారిశుధ్య సమస్యను పరిష్కరించారు. ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ పర్యావరణాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగునికి ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ అందజేత

**బాపట్ల,మే 23, ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా బాపట్ల మండలం వెస్ట్ బాపట్ల పంచాయతీకి చెందిన దివ్యాంగుడు భోగి రెడ్డి వెంకటేశ్వర రెడ్డికి కూటమి నాయకులు ప్రత్యేకంగా ఎలక్ట్రికల్ ట్రై సైకిల్‌ను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి, బాపట్ల మండల టీడీపీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు ముఖ్య అతిథులుగా పాల్గొని దివ్యాంగుడికి వాహనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ జన్మదినాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. నిరుపేదలు, దివ్యాంగుల ముఖాల్లో నవ్వులు పూయించడమే నిజమైన పుట్టినరోజు వేడుకని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. బాధితుడు వెంకటేశ్వర రెడ్డికి



ఈ ఎలక్ట్రికల్ ట్రై సైకిల్ ఎంతో జీవనోపాధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముఖాముల శివ. కూటమి ముఖ్య నాయకులు మందపాటి ఆంధ్రేయ, ఆచంట ఆమరేష్, చెన్నుపాటి కిషోర్, పల్లం సరోజినితో పాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల సంక్షేమానికి అంబేడ్కర్ కృషి

**రేపల్లె, మే 23, ప్రభాతవార్త:** జీవితాంతం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్‌కు భారతరత్న పురస్కారం లభించిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగమోహన్‌కృష్ణ అన్నారు. శనివారం మండలంలోని చోడాయపాలెంలో బిఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం వలన ప్రజలకు ప్రయోజనం చేకూరుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ యూత్, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పారాక్వాడ్ డైక్లోరైడ్ అమ్మితే లైసెన్స్ రద్దు

### -ఏడిఏ విజయబాబు

**కొల్లిపర,మే 23 ప్రభాతవార్త:** నిషేదించిన పారాక్వాడ్ డైక్లోరైడ్ మందును ఎరువుల షాపులో అమ్మినట్లు తెలిస్తే కఠినమైన చర్యలు తీసుకోవటంతో పాటు లైసెన్స్ ను కూడా రద్దు చేస్తామని ఏడిఏ విజయబాబు హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, తూములూరు గ్రామాల్లో ఏడిఏ విజయబాబు, మండల వ్యవ సాయాధికారి శ్రీనివాసరెడ్డితో కలసి పురుగు మందుల షాపులను ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా



విజయబాబు మాట్లాడుతూ పారాక్వాడ్ డైక్లోరైడ్ వినియోగం వలన మనుషుల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ఈ మందుకు ప్రస్తుతం ఎటువంటి యాంటిడోస్ అందుబాటులో లేదన్నారు.

## పారాక్వాట్ డైక్లోరైడ్ 24శాతం ఎస్ఎల్ పై నిషేదం

**నిజాంపట్నం, మే 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ంలో పారాక్వాట్ డైక్లోరైడ్ 24శాతం ఎస్ఎల్ మందుపై 60 రోజులు నిషేదం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని మండల వ్యవసాయశాఖ అధికారి చుక్కా విజయరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పారాక్వాట్ డైకోల్లరైడ్ 24 శాతం ఎస్ఎల్ దాని అన్ని ఫార్ములేషన్‌ల మందులపై నిషేదం ఉందన్నారు. కీటకనాశనిచట్టం 1968 సెంట్రల్ యాక్ట్ 46 ఆఫ్ 1968లోని సెక్షన్ 27(1), సెక్షన్ 3లోని క్లాజ్ (ఇ) ప్రకారం నిషేదం తక్షణమే అమలులోకి వచ్చిందన్నారు. అమ్మకం, నిల్వ, పంపిణీ, తయారీ, వినియోగం పూర్తిగా నిషేదించారన్నారు.



## అభ్యంతరాల స్వీకరణ గడువు పెంచాలి : సి.వి.మోహనరావు

**రేపల్లె, మే 23, ప్రభాతవార్త:** రేపల్లె పురపాలక సంఘంలో 36 వార్డుల హద్దులకు సంబంధించి 23వ వార్డు హద్దులను మున్సిపల్ అధికారులు ప్రకటించలేదని రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సి.వి.మోహనరావు చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇలా చేయడం వలన ఏ విధంగా అభ్యంతరాలు తెలియజేయగలమని ప్రశ్నించారు. ఇప్పటికైనా జరిగిన లోపాలను గమనించి 23వ వార్డు హద్దులు ప్రకటించి అభ్యంతరాలు తెలియజేసేందుకు గడువు తేదీని పెంచాలని మోహనరావు కోరారు. సవరణ నోటిఫికేషన్ జారీ చేయాలని మున్సిపల్ అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.



MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/2001 10:38 Page 1



# పల్నాడు జిల్లా వార్త



## సత్యసాయి విద్యావిహార్‌కు చేయూత

**మాచర్ల, మే 23 ప్రభాతవార్త:** స్థానిక ప్రముఖ దంత వైద్యులు సిద్ధాబతఉ్ధని మురహరిరావు సతీమణి కల్పనాదేవి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక సత్యసాయి విద్యావిహార్ అభివృద్ధి కోసం కేసీపీ సీనియర్ జనరల్ మేనేజరు వివి రమణ, ఉదయకుమార్, రోటరీక్లబ్ ప్రతినిధుల సమక్షంలో జక్కా శ్రీనివాసరావుకు రూ.25 వేలు విరాళం అందించారు.ఈ సందర్భంగా విరాళం ఇచ్చిన దంపతులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎలక్ట్ పఠాన్ నాగూర్‌వలి, సెక్రటరీ ఆలేటి కోటేశ్వరరావు, సీనియర్ రోటరీ సభ్యులు చెరుకూరి నరసింహారావు, తెర్లిక శ్రీనివాసరావు, దొండేటి రామసింహారెడ్డి, ఆవుల వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## శతాధిక వృద్ధురాలు కోటేశ్వరమ్మ కన్ను మూత

**నరసరావుపేట, మే 23 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో శనివారంశతాధిక వృద్ధురాలు యన్నం కోటేశ్వరమ్మ (101) కనుమూశారు. ఆమె భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్‌గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, పట్టణ ప్రముఖులు కపలవాయి విజయ్ కుమార్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యన్నం వేంకట నర్సిరెడ్డి లు సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ కోటేశ్వరమ్మ మృతి తీరని లోటు అన్నారు. ఆమె మృతి పట్ల సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోటేశ్వరమ్మ శతవసంతాలు ఎంతో ఆరోగ్యంగా జీవించారని కుటుంబ సభ్యులు రిటైర్డు ఐటిసి పర్సనల్ మేనేజర్ ఎస్ వి ఎస్ రామాంజనేయరెడ్డి, ఎస్ ఎస్ అండ్ ఎన్ కాలేజ్‌లైబ్రేరియన్ పి. రామాంజనేయ రెడ్డి లు తెలియజేశారు.



# అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ వైఎస్ జగన్

## చీఫ్‌విప్ జీ.వీ,డీసీసీబీ మక్కెన

**వినుకొండ,మే23,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతికి కేరాఫ్ అడ్రస్ వైఎస్ జగన్ అయితే నవ్యాంధ్ర ప్రగతికి,అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం కేవలం చెత్త పన్నులు వేసి ప్రజలను పీడించిన ఒక చెత్త ప్రభుత్వమన్నారు. అదే చంద్రబాబు నాయుడు చెత్తను కూడా సంపదగా మార్చి చూపించిన అపర చాణక్యుడని కొనియాడారు. మట్టి, ఇసుక, రేషన్ బియ్యం సైతం వదలకుండా అమ్ముకున్న ఘనత ఒక్క వైసీపీకే దక్కుతుందన్నారు.రాష్ట్రంలో అవినీతికి బ్రాండ్ జగన్ అయితే, వినుకొండ నియోజకవర్గంలో అవినీతికి బ్రాండ్ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గతంలో సొసైటీ బ్యాంకులలో లోన్ల పేరుతో ప్రజల సొమ్మును దోచుకున్నది,ఆ అవినీతి అక్రమాలకు పాల్పడి జైలుకు వెళ్లి వచ్చింది వైసీపీ నాయకులేనని మండిపడ్డారు. కనీసం రోడ్ల గుంతలు కూడా పూడ్చడం చేతకాని వైసీపీ నేతలు, నేడు కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ సూపర్ సిక్స్ పథకాలను పక్కాగా అమలు చేస్తోందన్నారు. అమరావతి అభివృద్ధి, సూపర్ సిక్స్ అమలు చూసి మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు నిద్ర పట్టడం లేదని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల పాలనలో దోపిడీ చేయడమే తప్ప అభివృద్ధి చేయడం చేతకాని వైసీపీ నేతలు కళ్ళు లేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వైసీపీకి ఉన్న 11 మంది ఎమ్మెల్యేలు అమరావతికి వచ్చి ఇక్కడి ప్రగతిని కళ్లారా చూడాలని సవాల్ విసిరారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా వినుకొండలో వార్డుల సంఖ్యను 32 నుండి 36 కి పెంచడం పూర్తిగా శాస్త్రీయంగా జరిగిందన్నారు. వినుకొండ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వచ్చినా సూపర్ సిక్స్ పథకాల హామీల అమలును తాను వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చూపిస్తానని చెప్పిన సవాల్కు తాను నేటికీ కట్టుబడి ఉన్నానన్నారు. వైయస్ జగన్ రాకపోయినా ఆ పార్టీ నాయకుడు బొల్లా బ్రహ్మనాయుడు వచ్చినా చూపిస్తానని చెప్పారు.

డీసీసీబీ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ.....బొల్లా మతిభ్రమించి మాట్లాడుతున్నాడని, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, తాను ఇద్దరం కలిసి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుంటే అసూయ, అక్కస్సుతో బొల్లా అహంకార ధోరణితో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. 3 సార్లు ఎమ్మెల్యేగా, ప్రస్తుత చీఫ్ విప్ గా బాధ్యతలు నిర్వహిస్తూ ముందుకు వెళుతున్న జీవీ ఆంజనేయులును విమర్శించే స్థాయి బొల్లా బ్రహ్మనాయుడుకు లేదన్నారు. ఐదేళ్ల బొల్లా పాలన, అరాచకాలు, దౌర్జన్యాలు, కోపరేటివ్ సొసైటీలలో భారీ అవినీతి జరిగిందని, నేటి సొసైటీలో పాలన, రుణాల మంజూరును బేరీజు వేసుకోవాలన్నారు. ఈపూరులో నాణ్యత ప్రమాణాలతో 11 కోట్ల 30 లక్షలతో కోల్డ్ స్టోరేజీ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. కాగా వైసీపీ హయాంలో బొల్లా సొంత గ్రామమైన వేల్పూరులో నిర్మించిన కోల్డ్ స్టోరేజీ రైతులకు అందుబాటులో లేక తీవ్ర అసౌకర్యంగా ఉన్న కారణంగా నిర్వీర్యంగా మారిందన్నారు. బొల్లా హయాంలో ఓ సొసైటీలో రెండు కోట్ల 70 లక్షల భారీ అవినీతి జరిగితే, ఈ అవినీతికి సంబంధించిన ఉద్యోగిని సస్పెండ్ చేసి కోటి రూపాయల వరకు రికవరీ చేయడం జరిగిందని, అలాగే వైసీపీ హయాంలో సొసైటీలో జరిగిన అవినీతిపై విచారణ జరుపుతూ రికవరీలు చేస్తూ తగు చర్యలు తీసుకుంటున్నారే తప్ప మరోటి కాదని అన్నారు. నేడు 40 పైసలకే విరివిగా రైతు రుణాలు మంజూరు చేస్తున్నామని మక్కెన అన్నారు. ఇక సూపర్ సిక్స్ పథకాలపై నానా యాగీ చేస్తున్న జగన్మోహన్ రెడ్డి, ఇక్కడ బొల్లా బ్రహ్మనాయుడు ఎక్కడ సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదో చూపాలన్నారు. బొల్లా ఐదేళ్ల పాలనలో కొండపై ఘాట్ రోడ్డు నిర్మాణం, గిరి ప్రదర్శన రోడ్డు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, నేడు జీవీ ఆంజనేయులు కోటి 85 లక్షలతో గిరి ప్రదర్శన రోడ్డు నిర్మాణం పూర్తి కావచ్చిందన్నారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లను విమర్శించే స్థాయి బొల్లాకు లేదన్నారు. సమావేశంలో బొంకూరి రోశయ్య, సౌదాగర్ జానీ బాషా, గోవిందరాజులు పాల్గొన్నారు.




# అనుమతులు లేకుండా తరలిస్తున్న కలప

## పట్టించుకోని అటవీశాఖ అధికారులు

**కారంపూడి, మే 23 ప్రభాతవార్త:** చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కొందరు స్వార్థపరులు చెట్లను కొట్టించి యథేచ్ఛగా కలపను సరఫరా చేస్తున్నారు. కారంపూడి, బొల్లాపల్లి మండలాల్లో దట్టమైన అడవులు ఉండటంతో కొందరు వ్యక్తులు చెట్లను నరికించి ప్రైవేటు వాహనాల్లో కారంపూడి ఎన్ఎస్‌పీ కాలువ కట్ట మీద నుంచి పిడుగురాళ్ల టింబర్ డిపోలకు తరలిస్తున్నారు. అక్రమంగా కలపను తరలిస్తున్న వాహనాలను అరికట్టవలసిన అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. మండల కేంద్రమైన కారంపూడిలో అటవీ శాఖ అధికారులు ఉన్నారా? లేరా? అనేది ప్రశ్నార్థకం. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో నిత్యం విధుల్లో ఉండాల్సిన అటవీశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అక్రమ వ్యాపారులు భారీగా చెట్లను నరికించి ప్రైవేటు వాహనాలలో తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. అక్రమ కలప తరలించడంలో అటవీశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శ లు ఉన్నాయి. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని అక్రమంగా తరలిస్తున్న కలపకు అడ్డుకట్టవేసి చెట్లను రక్షించి అడవి పచ్చగా ఉండేవిధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



**పర్యావరణాన్ని రక్షించేది చెట్లు..**

రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఏటా చెట్లు పెంచే కార్యక్రమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉపాధి హామీ పథకం కింద కూడా చెట్లు పెంచాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రోడ్లకు ఇరువైపులా చెట్లు నాటిస్తున్నారు. అడవులు కూడా పచ్చగా ఉండాలని అటవీశాఖ అడవుల్లో లక్షల రూపాయల ఖర్చుతో చెట్లను నాటిస్తుంటే పరిరక్షించాల్సిన అధికారులే రక్షించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి.

**అక్రమ కలప చూసుకోవాల్సిన బాధ్యత బీటు ఆఫీసర్‌దే: డీఆర్ఓ హరికుమార్**

అక్రమ కలప తరలిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత బీటు ఆఫీసర్‌దేనని డీఎఫ్ఓ హరికుమార్ అన్నారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి రూ.80 వేలు, 2025-26 సంవత్సరాలకు సంబంధించి ఏప్రిల్ మాసం నుంచి మొదలైందన్నారు. ఏప్రిల్, మే నెలలో అక్రమ తరలింపుపై ఇలాంటి సమాధానం ఇవ్వలేదు. బీటు ఆఫీసర్‌లే అన్నీ చూసుకోవాలే తప్ప నన్ను అడుగుతారేమని సమాధానమిచ్చారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మే 23 ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం స్థానిక రింగురోడ్డు సెంటర్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆపరేషన్ క్లీన్‌స్వీప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జూలకంటి పాల్గొన్నారు. చీపురు చేతబూని మున్సిపల్ సిబ్బంది, అధికారులు, కూటమి పార్టీల శ్రేణులతో రింగురోడ్డు సెంటర్ నుంచి సాగర్ రోడ్డులో వ్యర్థాలను ఊడ్చి శుభ్రం చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. నెలరోజులపాటు జరిగే ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అలానే మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీలు ఆధునికీకరిస్తామన్నారు.

**క్లీన్ అండ్ గ్రీన్‌కు దాతలు సహకరించాలి!..**

మాచర్ల మున్సిపాలిటీ క్లీన్ అండ్ గ్రీన్‌కు దాతలు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. గత పాలకుల మితిమీరిన అవినీతి మూలంగా మున్సిపాలిటీ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ఇంటి వ్యర్థాల సేకరణకు ప్రజలకు అవసరమైన ప్లాస్టిక్ డస్ట్‌బిన్‌లను ఉచితంగా ప్రజలకు అందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. సామాజిక వ్యర్థాల సేకరణలో తమవంతు పాత్ర పోషించాలన్నారు. పట్టణాన్ని క్లీన్‌తోపాటు గ్రీనిష్‌గా తీర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, వచ్చే వర్షాకాలం నాటికిక గ్రీన్ సిటీకి అడుగులు పడాయన్నారు.



**పారిశుధ్య కార్మికులకు నివేశన స్థలాలు..**

మున్సిపాలిటి పారిశుధ్య కార్మికులను గౌరవిస్తూ, వారికి నివేశన స్థలాలను కేటాయిస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చారు. మున్సిపల్ కార్మికుల పట్ల వివక్ష చూపకుండా, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే సూచించారు. వారికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, యువ నాయకులు గౌతమ్ జూలకంటి, పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ రాజబోయిన మధు, పార్టీ నాయకులు యెనుముల కేశవరెడ్డి, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, శశిరెడ్డి, పోలూరి నరసింహారావు, కొమెర అనంతరాములు, వజ్రంనాయక్, ఒర్సు క్రాంతికుమార్, లాల్‌కిషన్, కొమెర శివ, మైనా, సినిమాహాలు జాని, ముజఫర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో ఆపరేషన్ క్లీన్‌స్వీప్‌ను ప్రారంభించిన చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ,మే23,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణాలు, నగరాలను సంపూర్ణ చెత్త రహిత ప్రాంతాలుగా మార్చేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ వినుకొండలో ఘనంగా ప్రారంభమైంది. ఈ పారిశుధ్య మహోద్యమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు స్వయంగా పాల్గొన్నారు. చీపురు పట్టి వీధులను శుభ్రం చేయడంతో పాటు మొక్కలకు నీరు పోసి ప్రజా చైతన్యాన్ని రగిల్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌తో రాష్ట్ర రూపురేఖలు మారుతున్నాయని, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ప్రకటించారు. స్వచ్ఛమైన వినుకొండ సాధన కోసం ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే 4 వారాల పాటు సాగే ఈ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలో మొదటి వారం సమస్యల గుర్తింపు క్లీనింగ్, రెండో వారం డ్రైనేజీల పూడికతీత, మూడో వారం వ్యాపార సముదాయాలపై ప్రత్యేక నిఘా, నాలుగో వారం సమస్యాత్మక ప్రాంతాలకు శాశ్వత సుందరీకరణ పనులు చేపడతామని అధికారులు తెలిపారు.



# నిరంతర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ప్రత్తిపాటి

## -పట్టణంలో రూ.42 లక్షలతో వేయనున్న సీసీరోడ్లకు శంకుస్థాపన

**చిలకలూరిపేట, మే23, ప్రభాతవార్త:** నిరంతర అభివృద్ధే కూటమిప్రభుత్వ లక్ష్యమని, పట్టణాభివృద్ధిలో ఎక్కడా రాజీపడేది లేదని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలో నూతనంగానిర్మించే సీసీ రోడ్లకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. 8వ వార్డులో రైతు బజార్ వెనక రూ.17.50 లక్షలతో నిర్మించే సీసీరోడ్డుకు, 19వ వార్డులో 24.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. వర్షాకాలం నాటికి రోడ్లు, డ్రైనేజ్ సమస్యను పూర్తిగా తొలగిస్తామని, ప్రజలు కూడా రోడ్లు, కాలువల నిర్వహణపై శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరీముల్లా, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, బేరింగ్ మౌలాలి, షేక్ అబ్దుల్లా, ఏసు బాబు, సుబ్బారావు, రజాక్, రఫీ, మాజీ కౌన్సిలర్లు కొత్త కుమారి, నసీమా బేగం, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# కంభంపాడులో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

**నూజెండ్ల,మే23,ప్రభాతవార్త:** మండలంలోని కంభంపాడు గ్రామం నందు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులతో గ్రామ క్రికెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంభంపాడు ప్రీమియర్ లీగ్ సీజన్4 టోర్నమెంట్ ను సంకురి ఏసుపాదం మాస్టారు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండి క్రీడలో పాల్గొనడం ద్వారా శారీరక మానసికస్తైర్యాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. క్రీడలకు తప్పనిసరిగా సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేసారు. టోర్నమెంట్ నిర్వాహకులు సంకుల లింగారావు మాట్లాడుతూ ఈ టోర్నీకి 32 జట్లను మాత్రమే తీసుకున్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.30,116, రెండవ బహుమతి రూ.20,116, మూడవ బహుమతి రూ.15,116, నాల్గోవ బహుమతి రూ. 10,116 లుగా నిర్ణయించినట్లు తెలిపారు. విజేతలకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతులు కూడా ఉన్నట్లు తెలిపారు. ప్రతిరోజు క్రీడాకారులుకు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సబ్యులు మద్దుల లక్ష్మయ్య, నీలం సతీష్, యం వెంకట నారాయణ, టౌర్నమెంట్ కమిటీ సభ్యులు మాలపాటి వీరనారాయణ, జగదీష్, నరేంద్ర, శ్రీకాంత్ సత్యనారాయణ, శ్రీధర్, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట టౌన్, మే 23, ప్రభాతవార్త :** పట్టణంలోని గడియారం స్తంభం వద్ద శనివారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దివ్య ఆశీస్సులతో జరిగిన ఈ ప్రారంభోత్సవంలో ఏపీ బుల్లియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో ప్రజలకు దాహం తీర్చేందుకు విశ్వబ్రాహ్మణ సంఘం చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయమన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు పిలుపునిచ్చారు. కపలవాయి విజయ్ కుమార్ మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రారంభించిన ఈ చలివేంద్రం నిరంతరాయంగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు, స్థానిక ప్రముఖులు, పట్టణ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేసవి కాలం ముగిసే వరకు ఈ చలివేంద్రం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.



# పోలీసుల మెరుపు దాడి

## కార్డన్ సెర్చ్‌లో 81 బైక్‌లు,1కారు,1ఆటో సీజ్!

**సత్తెనపల్లి టౌన్,మే23, ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలో శనివారం తెల్లవారుజామున పోలీసులు ఒక్కసారిగా రంగంలోకి దిగారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ హనుమంతరావు నేతృత్వంలో పట్టణంలోని కొత్తపేట నాగన్నకుంట ప్రాంతంలో భారీ ఎత్తున ఖికార్డన్ సెర్చ్ఖి అకస్మాత్తు తనిఖీలునిర్వహించారు. సుమారు 180 మంది పోలీస్ అధికారులు, సిబ్బందిఒకేసారి ఈ ఆపరేషన్‌లో పాల్గొనడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది.ఈ ముమ్మర తనిఖీల్లో సరైన పత్రాలు లేని 81 ద్విచక్ర వాహనాలు, ఒక కారు, మరియు ఒక ఆటోనుపోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**గంజాయి ముఠాలే లక్ష్యం అందుకే ఈ రైడ్!**

ఈ సందర్భంగా డీఎస్పీ హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూ, ఈ అకస్మాత్తు తనిఖీల వెనుక ఉన్న అసలు కారణాన్ని వెల్లడించారు:డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం: నాగన్నకుంట ప్రాంతంలో కొందరు కేటుగాళ్లు గంజాయి విక్రయిస్తున్నారని, అమాయక కాలేజీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నారని నమ్మకమైన సమాచారం అందింది. దాంతోనే ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టాం.గతంలోనూ తనిఖీలు:గతంలోనూ ఇలాగే రంగా కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించి శాంతిభద్రతలను కాపాడామని డీఎస్పీ గుర్తుచేశారు.

**తల్లిదండ్రులూ మీ పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి**

కాలేజీలకు వెళ్లే వయసున్న పిల్లల ప్రవర్తన, వారి స్నేహితులు, వారు ఎక్కడెక్కడికి వెళ్తున్నారు అనే విషయాలపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలి. వారు ఎలాంటి చెడు అలవాట్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యం.అని డీఎస్పీ హనుమంతరావు హితవు పలికారు.

**సోమవారం లోపు పేపర్లు చూపించకపోతే కోర్టుకే**

సీజ్ చేసిన వాహనాల విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల యజమానులు తగిన అధికారిక పత్రాలను ఆర్సీ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి) పోలీసులకు సమర్పించి, ధృవీకరించుకుంటేనే వాటిని తిరిగి అప్పగిస్తామని స్పష్టం చేశారు.ఒకవేళ సోమవారం లోగా సరైన పత్రాలు సమర్పించని పక్షంలో, ఆ వాహనాలన్నింటినీ నేరుగా కోర్టుకు అప్పగిస్తామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ మెరుపు తనిఖీలతో పట్టణంలోని అసాంఘిక శక్తుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.







# నరసరావుపేటలో ముమ్మరంగా "ఆపరేషన్ క్లీన్ స్వీప్"

**నరసరావుపేట, మే 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిస్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రఖి మహాయజ్ఞంలో భాగంగా పల్నాడు జిల్లాలో మే 22 నుండి జూన్ 20 వరకు నాలుగు వారాల పాటు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం నరసరావుపేట మున్సిపాలిటీ 2వ వార్డులో సత్తనపల్లి రోడ్డు కోట సెంటర్ నుండి గుంటూరు రోడ్డు బైపాస్ వరకు విస్తృత స్థాయిలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ రమ్య కీర్తన, రెవిన్యూ సిబ్బంది, ఎంఆర్వో, ఆర్డీవో, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం ద్వారా నరసరావుపేట మున్సిపాలిటీని మరింత స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీట్ కార్యక్రమం కంటే ముందుగా నరసరావుపేట నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా ప్రతిరోజు ప్రత్యేక సానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో కూడా ముందుంటామని అన్నారు. ఇంచార్జి కలెక్టర్ సంజన సింహ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నాలుగు వారాల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి వారంలో రెడ్, ఎల్లో బ్లాక్ స్పాట్ల నిర్మూలన, ప్రధాన రహదారులు, జంక్షన్ల శుభ్రతపై దృష్టి సారించారు. ప్రభుత్వం ఈ డ్రైవ్‌ను గిన్నిస్ వరల్డ్ రికార్డుగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దీనికి సంబంధించి జియోట్యాగింగ్, డ్యాష్‌బోర్డ్ నివేదికలు, మైక్రో ప్లానింగ్ వంటి పారదర్శక వ్యవస్థలను అమలు చేస్తున్నారని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములై స్వచ్ఛాంధ్ర లక్ష్యాన్ని సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పిలుపునిచ్చారు.



## ముప్వ ఈశ్వరమ్మ భౌతికకాయానికి నివాళులర్పించిన వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జల

ముప్పాళ్ల మే 23 ప్రభాతవార్త: ముప్పాళ్ళ మండలం చాగంటి వారి పాలెం గ్రామంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు ముప్వ రాజారావు మాతృమూర్తి ఈశ్వరమ్మ స్వర్గస్తులైనారు. సమాచారం తెలుసుకున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డిచాగంటి వారి పాలెం గ్రామంలో ఈశ్వరమ్మ నివాసానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారూరి పద్మావతి రామలింగారెడ్డి , మాజీ జెడ్పిటిసి ఇందూరి నరసింహారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి రెండేద్దుల వెంకటేశ్వర్ రెడ్డి , వనమాల బ్రహ్మారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



MN 8 PAGE-GNT:MN 8 PAGE-GNT 01/01/2001 10:47 Page 1



# ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో భాగంగా,ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

**తెనాలి మున్సిపాలిటీ మే23(ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సాధనలో భాగంగా ఏర్పాటుచేసిన 4 వారాల ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, తెనాలి పట్టణంలోని 23 వార్డు పరిమిరోడ్డులో అసిస్టెంట్ కమిషనర్ జాస్తి



రామారావు తో కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా రోడ్డు మొత్తం శుభ్రంగా ఊడిపించి రోడ్డు మార్జిన్ ఉన్న చెత్త ,మొక్కలు ఇతర వ్యర్థాలను పూర్తిగా తొలగింప చేశారు.ఊడ్చిన చెత్త, ఇతర వ్యర్థాలు ట్రాక్టర్ ద్వారా తరలించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ పై అవగాహన కల్పించేందుకు శానిటరీ సెక్రటరీలు నగరదీపికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ రామ అప్పలనాయుడు మాట్లాడుతూ,నగరాలను , పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం "ఆపరేషన్ క్లీన్ స్వీప్" పేరుతొ నాలుగు వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యాచరణను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.మే నెల 23వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మొదటి వారం రోజుల్లో నగరంలోని "రెడ్ స్పాట్లు (ఎక్కువగా చెత్త పేరుకుపోయే ప్రాంతాలు) మరియు "ఎల్లో స్పాట్లను ప్రత్యేకంగా గుర్తించి, వాటిని పూర్తి స్థాయిలో శుభ్రం చేయించి, ఆ ప్రాంతాన్ని

పరిశుభ్రంగా మార్చడం జరుగుతుందని తెలిపారు.రెండవ వారంలో పట్టణం లోని , ప్రధాన కాలువలు , ఉప కాలువల్లో పేరుకుపోయిన పూడిక, వ్యర్థాలను తొలగించే పనులు చేపడతామని అన్నారు .మూడవ వారంలో నివాస ప్రాంతాలు మరియు వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అక్కడ పేరుకుపోయే చెత్తను పూర్తి స్థాయిలో తొలగించి పరిసరాల పరిశుభ్రతను కాపాడుతామనీ చెప్పారు.. నాల్గవ వారంలో నగరంలోని బహిరంగ మరుగుదొడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు ఇతర ముఖ్యమైన సామూహిక ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడతామని తెలిపారు. తెనాలి పట్టణ ప్రజల ఆరోగ్యం, పట్టణ సుందరీకరణే ధ్యేయంగా ఈ ఖిఆపరేషన్ క్లీన్ స్వీప్ఖి నిర్వహిస్తున్నామని, ప్రతీ రోజు ఉదయం మధ్యాహ్నం ప్రణాళికాబద్ధంగా క్షేత్రస్థాయిలో పనులు జరిగేలా ప్రత్యేక బృందాలను కేటాయించామన్నారు. పట్టణ ప్రజలు కూడా తమ ఇళ్లను, వ్యాపార సంస్థలను శుభ్రంగా ఉంచుకుంటూ, చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా పురపాలక సంఘ సిబ్బందికి అందించి ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.కమీషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ గుమ్మడి ప్రసాద్,శానిటరీ సెక్రటరీలు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు ప్రాధాన్యం : ఎమ్మెల్సీ ఆలపాటి

**తెనాలి, మే23,(ప్రభాతవార్త):** ప్రజల సమస్యలకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి,శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ లో (గ్రీవెన్స్) పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి అర్జీ దారులకు తగు న్యాయం చేస్తామని భరోసా కల్పించారు.సమస్యలతో వచ్చేవారికి, సమస్య పరిష్కరిస్తామనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కల్పిస్తుందన్నారు.



**అనారోగ్యబాధితులకి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ:**

మానవత్వమే ధ్యేయంగా, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత కల్పిస్తున్న శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్.తెనాలి నియోజకవర్గంలోని 11 మంది వైద్య చికిత్స కోసం, తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్,మాజీ మంత్రి,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.4,63,060/ (నాలుగు లక్షల అరవై మూడు వేల అరవై రూపాయలు) మంజూరైంది.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించి శనివారం బాధిత కుటుంబ సభ్యులకు రూ 4,63,060/ అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి.ఖుద్దుస్,రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వార్డులు పై వైకాపా సమావేశం

**తెనాలి మే23(ప్రభాతవార్త:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన,మున్సిపాలిటీ వార్డుల పునర్విభజన నేపథ్యంలో,తెనాలి పురపాలక సంఘ పరిధిలో గతంలో ఉన్న 40వార్డులను, 52వార్డులుగా పెంచినందున, పార్టీ బలోపేతంపై పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో,మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శనివారం పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బూత్ లెవెల్ కార్యకర్తల సమావేశంలో పలువురు నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. పునర్విభజన ప్రభావం వార్డుల పెంపుదల తో ప్రజల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అదేవిధంగా పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేసినట్లు పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందే విధంగా పార్టీ కార్యకర్తలను ప్రజలను సమాయత్తం చేయవలసిందిగా మాజీ ఎమ్మెల్యే శివకుమార్ క్యాడర్ కు సూచించారు వార్డుల పునర్విభజనలు ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే పురపాలక సంఘ కార్యాలయంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణంలోని అన్ని వార్డుల నుండి,బూత్ కన్వీనర్లు, సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెనాలిలో ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్న ఆకతాయిలకు పోలీసుల కౌన్సిలింగ్

**తెనాలి మే23(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలోని నందులపేట ప్రాంతంలో ఆడపిల్లలను వేధిస్తున్న ఆకతాయిలను పోలీసులు అదుపులోకి



తీసుకున్నారు. తెనాలి మండల తహసీల్దార్ కేవీ.గోపాలకృష్ణ కథనం ప్రకారం,శనివారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో నందులపేట ప్రాంతానికి చెందిన ఒక మహిళ తనను సంప్రదించి, కొంతమంది ఆకతాయిలు ఆడపిల్లలను వేధిస్తూ ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారని తాహసిల్దార్ తెలిపారు. తనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, రోజూ బయటకు వెళ్లే సమయంలో పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారని ఆ మహిళ ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.ఫిర్యాదు అందిన వెంటనే తక్షణమే స్పందించి, 2 టౌన్ సీఐ రాముల నాయక్ తో కలిసి నందులపేట ప్రాంతంలో ప్రత్యేక పహారా నిర్వహించినట్లు తెలిపారు. ఈ పహారాలో ఆడపిల్లలను వేధిస్తున్న ఆకతాయిలను గుర్తించి అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారని వెల్లడించారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినట్లు చెప్పారు...భద్రతకు ప్రాధాన్యత..: మహిళలు, చిన్నారుల భద్రతకు పరిపాలన మరియు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని, భద్రతా రీత్యా ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తాహసిల్దార్ గోపాలకృష్ణ స్పష్టం చేశారు. మహిళలను వేధించే ఆకతాయిలపై కఠినంగా వ్యవహరిస్తామని, ఎల్లవేళలా ప్రజల రక్షణ తమ బాధ్యత అని పేర్కొన్నారు.తక్షణ స్పందనతో సమర్థవంతంగా చర్యలు తీసుకున్న 2 టౌన్ సీఐ రాముల నాయక్ కి తాహసిల్దార్ గోపాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవ సమితి సభ్యుల సహకారంతో మృతదేహానికి అంత్యక్రియలు

**తెనాలి, మే23,(ప్రభాతవార్త):** తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాల యందు అనారోగ్యంతో మరణించిన రెడ్డి నాగేశ్వరరావు(75) కి శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. గత కొంతకాలంగా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మరణించిన, మృతుడు రెడ్డి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, ఆర్థిక పరిస్థితి సహకరించక అంత్యక్రియలు చేసే స్తోమత లేదని తమ నిస్సహాయ తను వ్యక్తం చేయడంతో, పట్టణానికి చెందిన శ్రీ శివలింగేశ్వర స్వామి భక్త బృంద సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను,తమ సభ్యుల సహకారంతో పట్టణంలోని బుర్రిపాలెం రోడ్డులో గల మహాప్రస్థానంలో మృతునికి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. అంతేకాకుండా మృతుని అస్థికలను పవిత్ర కాశీలోని మణికర్ణిక ఘాట్ నందు గంగానదిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు కుర్రా శ్రీను మాట్లాడుతూ, గుంటూరు పట్టణానికి చెందిన స్వామి జ్ఞాన ప్రసన్న పిలుపుమేరకు తెనాలి పట్టణంలో గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతిరోజు, పేదలు, నిస్సహాయులు, అనాథలకు, వికలాంగులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,అలాగే నిస్సహాయ స్థితిలో మరణించిన పేదలకు అనాథలకు అంత్యక్రియలు నిర్వహించటం తదుపరి వారి అస్థికలను పవిత్ర కాశీలోని, గంగానది వద్ద మణికర్ణిక ఘాట్లో నిమజ్జనం చేయటం నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు. మహాప్రస్థానం సేవా సమితి కార్యదర్శి జెట్టి శివరామకృష్ణ మాట్లాడుతూ, శ్రీ శివలింగేశ్వర సేవా సమితి భక్త బృంద సేవా సమితి అధ్యక్షులు కుర్రా శ్రీను గత కొన్ని సంవత్సరాలుగా తెనాలి పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రతిరోజు పేదలు, అభాగ్యులు నిస్సహాయులకు అన్నదానం నిర్వహించడమే కాకుండా, ఎవరైనా నిస్సహాయ స్థితిలో మరణించిన మృతులకు, అంత్యక్రియలు నిర్వహించుకోలేని పేదలకు, తమ సేవా సమితి ద్వారా ఉచితంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నారని, అంతేకాకుండా అంత్యక్రియల అనంతరం వారి అస్థికలను కాశీలోని గంగానదిలో నిమజ్జనం చేయటం లాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారని, వారు చేస్తున్న సేవలకు తెనాలి మహాప్రస్థానం సేవా సమితి వారి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మల్లెల వాసు,సింగంపల్లి రాంబాబు, పోతురాజు మరియు సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ పనులను పేదప్రజలు సద్వినియోగించుకోవాలి : ఏపివో వెంకయ్య

**కొల్లిపర,మే 23 ప్రభాతవార్త:** పేద ప్రజలు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగించుకోవాలని డిఆర్‌డిఏ ఏపివో వెంకయ్య అన్నారు.శనివారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి,తూములూరు,చివలూరు,కొల్లిపర గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు.కూలీలకు వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు.ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందన్నారు.పేద ప్రజల కోసమే ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.ఉపాధిపనుల్లో పాల్గొనే కూలీలకు చేసిన పనులను బట్టి వేతనం ఇవ్వటం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో పీల్డ్ అసిస్టెంట్లు వల్లభాపురం బుజ్జిబాబు,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యసభకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించేలా రాజ్యాంగ సవరణ చేయాలి

### సుప్రీంకోర్టు న్యాయవాది.గుమ్మా శ్రీనివాస్ యాదవ్ డిమాండ్

**గుంటూరు విద్య మే 23 ప్రభాతవార్త :** పార్లమెంటులోని ఎగువ సభ అయిన రాజ్యసభకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడానికి రాజ్యాంగ సవరణ చేయాలని సుప్రీం కోర్టు న్యాయవాది గుమ్మా శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యసభ అనే పేరును 1954 ఆగస్టు 23 వ తేదీన సభలోనే ప్రకటించారని, రాజ్యసభ సభ్యుల సంఖ్యను గూర్చి భారత రాజ్యంగంలో నాల్గవ షెడ్యూల్ తెలుపుతుందని మరియు 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని అనుసరించి గరిష్ఠ సభ్యుల సంఖ్య 250 గా నిర్ణయించారని చెప్పారు. భారత దేశం ప్రజాస్వామ్య దేశం, ప్రజా ప్రతినిధులను ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఎన్నుకోవాలి.కానీ రాజ్యసభకు పరోక్ష విధానంలోనే ఎన్నిక జరుగుతుందని చెప్పారు..ప్రస్తుతం రాజ్యసభ సభ్యులను ఎన్నుకునే పద్ధతిని భారతదేశం దక్షిణాఫ్రికా నుండి గ్రహించిందని, నియోజకవర్గాల ప్రాతిపదికన ప్రత్యక్ష ఎన్నికలు జరగడం లేదని చెప్పారు. భారత రాజ్యాంగంలో 83 వ అధికరణ ప్రకారం రాజ్యసభ పదవీ కాలంపై ఎలాంటి ప్రస్తావన పేర్కొనలేదని, ప్రజాప్రాతినిధ్య చట్టము1951 అనుసరించి రాజ్యసభ సభ్యుల పదవీకాలం 6 సంవత్సరాలుగా నిర్ణయించారని చెప్పారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యులను నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో రాష్ట్ర విధాన సభలో ఎన్నికైన సభ్యుల చేత ఎన్నుకోబడుతున్నారని చెప్పారు. ఒక ప్రజాప్రతినిధి మరొక ప్రజాప్రతినిధిని ఎన్నుకోవడం పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతిలో సరికాదని సూచించారు..లోక్ సభ మాదిరిగా రాజ్యసభకు కూడా నియోజకవర్గాల వారీగా ఎన్నికలు జరిగేలా రాజ్యాంగ సవరణ చేసి, సాధారణ ప్రజలకు కూడా భాగస్వామ్యం కల్పించాలని సూచించారు..



# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీకి సిద్దంగా పాఠ్య పుస్తకాలు

**పెదనందిపాడు మే 23 (ప్రభాతవార్త) :** రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించనున్న పాఠ్యపుస్తకాలు మండల కేంద్రానికి చేరాయి. ఈ పాఠ్యపుస్తకాలను పెదనందిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యాశాఖ అధికారులు భద్రపరిచారు. పాఠశాలలు తెరిచిన తొలిరోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మండల విద్యాశాఖ అధికారులు1.2. లు సిహెచ్ రమేష్ బాబు, పోపూరి జాకబ్ లు తెలియజేశారు. మండలంలోని 17 గ్రామపంచాయతీలో 9 జిల్లా పరిషత్,26 ప్రాథమిక పాఠశాలలో ఉన్నాయని తెలిపారు. వీటిలో 1 నుండి 10 తరగతులు చదివే విద్యార్థులు 1,610 మంది ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర పేరుతో అవసరమైన పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. మొదట విడతగా 7,000 వరకు పుస్తకాలు మండలానికి వచ్చాయని తెలిపారు. రెండవ విడతలో పుస్తకాలతో పాటు బూట్లు, యూనిఫాం మొదలగు కిట్స్ పూర్తిస్థాయిలో రానున్నట్లు వారు పేర్కొన్నారు . విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఎలాంటి లోటు, అసౌకర్యాలు లేకుండా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని . పాఠశాలలు ప్రారంభించిన తొలిరోజే మండలంలో పాఠ్యపుస్తకాలతో పాటు, కిట్స్ ను పంపిణీ చేస్తామని తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మండల పరిధిలోని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలను గుర్తించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యాశాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.



# పోలీసులా..తెదేపా కార్యకర్తలా..!

-రైతులకు న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదుస
-త్వరలో ఆమరణ నిరాహారదీక్ష చేపడతాం
-పోలీసులపై చర్యల కోసం మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తాం
-సమన్వయకర్తలు అంబటి, వరికూటి, పీట

**పొన్నూరు, మే 23, ప్రభాతవార్త:** పోలీసులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లా వ్యవహరించడం చూస్తుంటే రాష్ట్రంలో రాక్షసపాలన నడుస్తుందనే అనుమానం ప్రజలకు కలుగుతుందని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు అన్నారు. మామిళపల్లి గ్రామంలోని రైతులను పరామర్శించేందుకు వెళ్ళిన రేపల్లె సమన్వయకర్త పీటా నాగ మోహన్‌కృష్ణను అరెస్టు చేయడం ధారుణమన్నారు. పీట నాగ



మోహన్‌కృష్ణను చేబ్రోలు స్టేషన్‌లో కొంతసేపు, ఆ తర్వాత పొన్నూరు స్టేషన్‌కు తరలించి ఇబ్బందులకు గురిచేశారన్నారు. అదేమని అడగడానికి తాము వస్తే తమపై కూడా పోలీసులు ప్రవర్తించిన తీరు తీవ్ర ఆక్షేపణీయమన్నారు. కొల్లూరులో టిడిపికి చెందినవారు స్టేషన్‌పై దాడికి పాల్పడితే ఇంతవరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. పోలీసులపై తెలుగుదేశం గుండాలు దాడులు చేశారని, అందుకు సీఎం చంద్రబాబునాయుడు సిగ్గుపడాల్సిన విషయమన్నారు. మామిళ్ళపల్లి రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారన్నారు. కొంత మంది పోలీసుల చేష్టల వల్లే పోలీసు వ్యవస్థ దిగజారిపోతుందన్నారు. పోలీసు అధికారుల తీరుపై మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు చేస్తామన్నారు. రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగ మోహన్‌కృష్ణ మాట్లాడుతూ మొక్కజొన్న రైతులకు సంఘీభావం తెలిపేందుకు వస్తే పోలీసులు అక్రమంగా అడ్డుకోవడం



ధారుణమన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన ఉందో, కిమ్ పాలన ఉందో అర్థం కావడం లేదన్నారు. రైతులకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన తమ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ రకరకాల పోలీస్ స్టేషన్లు తిప్పుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అంబటి మురళీకృష్ణకు మద్దతుగా, మొక్కజొన్న రైతులకు సంఘీభావం తెలిపేందుకు రేపటి నుండి నిరసన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ స్థానిక సిఐ, ఎస్సైలు అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. వరికూటి అశోక్‌బాబును స్టేషన్ వద్ద కిందపడేసి లాగడం, అసభ్యంగా ప్రవర్తించడం, చొక్కా చించడం వంటివి సరైన విధానం కాదన్నారు. మామిళ్ళపల్లిలో జరిగిన అన్యాయాన్ని, అక్రమాన్ని ప్రశ్నించడం, వారికి సంఘీభావం తెలియజేయడం నేరమా అని ప్రశ్నించారు. రైతులకు న్యాయం చేయడానికి త్వరలో ఆమరణ నిరాహారదీక్ష చేపడతామన్నారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం అన్యాయమని, అక్రమమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమం ఎట్టిపరిస్థితుల్లోనూ ఆగదని, రైతులకు న్యాయం జరిగేదాక సాగుతుందని హెచ్చరించారు. నాయకులు, కార్యకర్తలు

# నవులూరులో బాటసారులకు మజ్జిగ పంపిణీ

**మంగళగిరి, మే 23, ప్రభాతవార్త :** నవులూరు ట్యాంక్ సెంటర్లో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి వెంకటరావు ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రంను ప్రారంభించారు. చలివేంద్రాన్ని టీడీపీ నాయకులు ప్రారంభించారు. తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. వెంకట్రావు తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడంతోపాటు, తాను సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే దృక్పథంతో వేసవిలో బాటసారులకు దప్పిక తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తొలిరోజు బాటసారులకు మజ్జిగ పంపిణీ చేసి, వేసవి కాలం వరకు ప్రతి రోజు చల్లటి మంచినీరు పంపిణీ చేయాలని నిర్ణయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మర్రి ఏసుబాబు, కొత్త శ్రీను, దేశబోయిన వెంకట్రావు, రుద్రు శ్రీను, ఎస్ కె నజీర్, పొన్నం శ్రీనివాసరావు, తెల్లమేకల నాగేశ్వరరావు, తోట శ్రీను బాబు, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# రత్నాల చెరువులో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**మంగళగిరి, మే 23, ప్రభాతవార్త:** మంగళగిరి రత్నాల చెరువు లో మంత్రి నారా లోకేష్ చొరవతో మంజూరైనా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పట్టణ



పార్టీ నాయకులు పంపిణీ చేశారు,ఉడతా మంగారత్నం కి రూ.55,000 ల విలువైన చెక్కును అందజేశారు,ఈ కార్యక్రమం లో రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి రియాజ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆకురాతి నాగేంద్రం, వార్డ్ అధ్యక్షులు వంగర రమేష్, వడిశా నరేష్, తోకల బాలాజీ, గంటా దుర్గా ప్రసాద్, గుంటి ప్రతాప్, అందె వీరాస్వామి, గోలి మధు, భూదాటి శ్రీను తదితరులు ఉన్నారు

# దేశ ప్రధాని పై అనుచిత వ్యాఖ్యలు తగదు

**గుంటూరు విద్య మే 23 ప్రభాతవార్త :** మన భారతదేశ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి సినీ నటుడు ప్రకాష్ రాజ్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని 140 కోట్ల మంది భారతదేశ ప్రజలకు ప్రతినిధిగా ఉన్నటువంటి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని ఉద్దేశించి చులకన భావంతో మాట్లాడినటువంటి వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని ప్రకాష్ రాజ్ పై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు కట్టాలని భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందనీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తే కనీస డిపాజిట్లు కూడా తెచ్చుకోలేనటువంటి వ్యక్తులు ఈ విధంగా మాట్లాడటం ఎంతవరకు కరెక్ట్ అని ఇటువంటి వ్యక్తులను కఠినంగా శిక్షిస్తే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు కాకుండా ఉంటాయని తెలియజేస్తున్నాం ఈరోజు దేశ ప్రధానమంత్రి ని విమర్శించే స్థాయికి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నందుకు ఇటువంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మరొకసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని గుంటూరు జిల్లా కమిటీ హెచ్చరిస్తుందనీ చెరుకూరి తిరుపతిరావు పేర్కొన్నారు.



# పరిశుభ్రత అందరి బాధ్యత

### -మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు

**పొన్నూరు, మే 23, ప్రభాతవార్త:** పరిశుభ్రత అనేది కేవలం పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని మునిసిపల్ కమిషనర్ పిన్నిబోయిన పోతురాజు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర లక్ష్యంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని శనివారం పట్టణంలో ప్రారంభించారు. స్థానిక అబ్దుల్ కలామ్ మార్గ్ నుండి గాంధీబొమ్మ సెంటర్ వరకు, ఎస్పీపీరోడ్డులో గల దుకాణాల వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పోతురాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టి ఈ నాలుగు వారాల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పొన్నూరును క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చడమే మనందరి లక్ష్యమన్నారు. మొదటి వారంలో గార్బేజిబ్లాక్ స్పాట్స్(చెత్త పేరుకుపోయే ప్రాంతాలు) పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. కార్యక్రమంలో పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, షేక్ యాసిన్‌బాబా, ఆకుల సాంబశివరావు, నన్నపనేని బాలకృష్ణ, గురుబాలు తదితరులున్నారు. నన్నపనేని రఘునాథ్ తదితరులున్నారు.



# సేవా కార్యక్రమాల్లో ముందుంటాం.!

### -ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్

**పొన్నూరు, మే 23, ప్రభాతవార్త:** సమాజానికి సేవ చేయడంలో ఆర్యవైశ్య సంఘం ఎప్పుడూ ముందుంటుందని ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ అన్నారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో వేసవిని దృష్టిలో ఉంచుకొని గత 20 రోజుల నుంచి మజ్జిగను పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా శనివారం విపరీతమైన ఎండ తీవ్రత ఉన్నప్పటికీ అసోసియేషన్ అధ్యక్షుడు కారుమూరితోపాటు పలువురు సభ్యులు మజ్జి పంపిణీ చేశారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో మంచినీరు కంటే చల్లని మజ్జిగ అందించడం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతోనే అధిక సంఖ్యలో ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయాలలో ఆటపాటలతో కూడిన విజ్ఞాన తరగతులు

**అమరావతి,మే23,ప్రభాతవార్త :** శాఖ గ్రంథాలయంలో ఆటపాటలతో కూడిన విజ్ఞాన తరగతులు జరుగుతున్నాయని గ్రంథాలయ శాఖ అధికారి వెంకాయమ్మ తెలిపారు. విద్యార్థులు సెలవు రోజుల్లో ఆటలాడుతూ బయట తిరుగుతూ తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని, వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా శాఖ గ్రంథాలయంలో నిర్వహించే యోగ మెడిటేషన్, సూర్య నమస్కారాలు, కథలో రాయడం కథలు వినడం డ్రాయింగ్ క్లాసులలో పాల్గొని తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.

24-5Pg 9_24-5Pg5.qxd 23/May/26 11:12 PM Page 1



# ఇరాన్‌పై మళ్లీ అమెరికా దాడి!

## దౌత్యయత్నాలు విఫలమైతే సైనిక చర్యకు ట్రంప్ ప్రణాళిక




**వాషింగ్టన్, మే 23:** అమెరికా–ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించి ఏ క్షణంలోనైనా ప్రకటన రావొచ్చని వార్తలు వస్తుండగా మరోవైపు ఇరాన్‌పై మరోసారి దాడులకు అమెరికా సన్నద్ధమవుతుందనే నివేదికలు వెలువడుతున్నాయి. చివరి నిమిషంలో దౌత్య ప్రయత్నాలు విఫలమైతే సైనిక చర్యకు దిగే విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా అధికారులను ఉటంకిస్తూ అక్కడి మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, రక్షణమంత్రి పీట్ హెగ్సెత్‌తోపాటు కీలక అధికారులతో ట్రంప్ శుక్రవారం ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ఇరాన్‌పై తదుపరి తీసుకోవాల్సిన చర్యల గురించి అధ్యక్షుడు వారితో చర్చించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో చర్చలు విఫలమైతే వెంటనే సైన్యాన్ని రంగంలోకి దించే విషయం గురించి వారు మాట్లాడుకున్నారని అధికార వర్గాలు తెలిపాయి. అయితే, దాడులకు సంబంధించి ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని వెల్లడించాయి. ఈ సమావేశం తర్వాత వైట్‌హౌస్ అధ్యక్షుడి కార్యక్రమాలకు సంబంధించి కీలక మార్పులు చేసినట్లు తెలుస్తోంది. మెమోరియల్ డే సందర్భంగా న్యూజెర్సీకి వెళ్లాలని ట్రంప్ తొలుత నిర్ణయించుకున్నారు. అయితే, దాన్ని రద్దు చేసుకున్న ఆయన వైట్‌హౌస్‌లోనే ఉండనున్నారు. ఇక, అమెరికాకు చెందిన పలువురు సైనిక, నిఘా అధికారులు కూడా తమ ప్రణాళికలను రద్దు చేసుకున్నారు.

**నా కుమారుడి పెళ్లి వెళ్లడం లేదు : ట్రంప్**

ఇరాన్‌పై దాడులకు అమెరికా సన్నద్ధమవుతుందనే వార్తల నేపథ్యంలో ట్రంప్ కీలక ప్రకటన చేశారు. తన కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహానికి హాజరుకావడం లేదన్నారు. ట్రంప్ జూనియర్, బెట్టినా ఆండర్సన్‌ల పెళ్లి చూడాలని తనకు ఎంతో ఆశగా ఉందంటూ అధ్యక్షుడు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. అయితే, ప్రభుత్వ కార్యక్రమాల వల్ల తాను అక్కడికి వెళ్లలేకపోతున్నానని తెలిపారు. ఈ కీలక సమయంలో తాను వైట్‌హౌస్‌లోనే ఉండటం అత్యంత ముఖ్యమని భావిస్తున్నట్లు వెల్లడించారు.

# అమెరికా 'గ్రీన్‌కార్డ్'కు స్వదేశం నుంచి దరఖాస్తు!




## నిబంధనల్లో మార్పులు చేసిన ట్రంప్ ప్రభుత్వం

### కొందరిని మినహాయిస్తున్నట్లు వెల్లడి

**వాషింగ్టన్, మే 23:** అమెరికాలో శాశ్వత నివాస హక్కు (గ్రీన్‌కార్డు) కోరే తాత్కాలిక వలసదారులు ఇకపై దరఖాస్తులు సమర్పించడానికి స్వదేశానికి వెళ్లాల్సి ఉంటుందని అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ (యుఎస్‌సిఐఎస్) స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ రూల్ అందరికీ కాదని తెలుస్తోంది. తాజాగా అగ్రరాజ్యం ఇందులో కొన్ని మినహాయింపులు ప్రకటించింది. 'అమెరికా జాతీయ ప్రయోజనాలు లేక ఆర్థిక ప్రయోజనాలు ముఖ్యం అనుకునే వలసదారులకు ఈ రూల్స్ నుంచి మినహాయింపులు ఇస్తాం. గ్రీన్‌కార్డు ఆశావహులు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా మా దేశానికి ప్రయోజనం ఉందని భావిస్తే.. వాటిని మేం పరిగణనలోకి తీసుకుంటాం. దాంతో వారు ప్రస్తుతం నిబంధనల ప్రకారమే కొనసాగే అవకాశం ఉంటుంది. మిగతా వారిని వారి మాతృదేశానికి వెళ్లి దరఖాస్తు చేసుకోమని సూచిస్తాం' అని యుఎస్‌సిఐఎస్ ప్రతినిధి జాక్ కహ్లర్ వెల్లడించారు. అవి తమ దేశానికి ప్రయోజనం కలిగించే వ్యక్తుల నుంచి వచ్చిన దరఖాస్తులు అని ఎలా నిర్ణయిస్తారో మాత్రం వెల్లడించలేదు. ముందురోజు వెలువరించిన గ్రీన్‌కార్డు నిబంధనల ప్రకారం అసాధారణ పరిస్థితుల్లోనే ఇందుకు మినహాయింపు ఉంటుందని జాక్ కహ్లర్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అలాంటి మినహాయింపు కోరుతూ దరఖాస్తు చేసుకొనే వారి విషయంలో అధికారులు అన్ని పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. కొత్త నిబంధనలతో చట్టంలోని లోపాలను ఉపయోగించుకుంటూ ఈ వ్యవస్థను దుర్వినియోగం చేసే అవకాశాలు తగ్గిపోతాయని పేర్కొన్నారు.

# పశ్చిమాసియాలో ముసిరిన యుద్ధమేఘాలు

## గగనతలం మూసివేసిన ఇరాన్



**టెహ్రాన్, మే 23:** అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్ర స్థాయికి చేరాయి. ఇరాన్‌పై కొత్త దాడులు చేసేందుకు అమెరికా సన్నద్ధమవుతోందన్న వార్తల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా ఇరాన్ తమ గగనతలాన్ని పూర్తిగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు నిలిచిపోవడంతో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. రాబోయే 24 గంటల్లో దౌత్యపరంగా కీలక పురోగతి లేకపోతే ఇరాన్‌పై భారీ సైనిక చర్యలకు ఆమోదం తెలిపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొగ్గు చూపుతున్నారు. దాడులపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని కూడా తెలుస్తోంది. ఈ ఉద్రిక్తతల కారణంగా అమెరికా సైనిక, నిఘా వర్గాలకు చెందిన పలువురు అధికారులు తమ మెమోరియల్ డే వారాంతపు ప్రణాళికలను రద్దు చేసుకున్నట్లు తెలిసింది. శనివారం పరిస్థితులు తీవ్రరూపం దాల్చడంతో న్యూజెర్సీలో తన వారాంతపు పర్యటనను రద్దు చేసుకున్న ట్రంప్ హుటాహుటిన వాషింగ్టన్‌కు తిరిగి వచ్చారు. ఈ సంక్షోభం తీవ్రతకు అద్దం పట్టేలా తన కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ వివాహానికి కూడా తాను హాజరుకాలేనని ట్రంప్ స్వయంగా ప్రకటించారు. ప్రభుత్వానికి సంబంధించిన పరిస్థితుల దృష్ట్యా నేను వాషింగ్టన్‌లోనే ఉండటం ముఖ్యమని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఇది ప్రస్తుతం నెలకొన్న గంభీర స్థితిని తెలియజేస్తోంది. గత ఏప్రిల్‌లో ట్రంప్ ప్రకటించిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం ఇప్పటివరకు కొనసాగినప్పటికీ, ఇరు దేశాల మధ్య చర్చలు ముందుకు సాగడం లేదు. ఇరాన్ శుద్ధి చేసిన యురేనియం నిల్వలపై నెలకొన్న ప్రతిష్టంభనే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఇరాన్‌ను అణ్వాయుధం కలిగి ఉండటానికి అనుమతించబోమని, శుద్ధి చేసిన యురేనియం నిల్వలను దేశం విడిచి తరలించాలని అమెరికా పట్టుబడుతోంది. మరోవైపు తమ యురేనియం నిల్వలను విదేశాలకు తరలించే ప్రసక్తే లేదని ఇరాన్ స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి.



## సింధుజలాల వినియోగానికి రూ.22వేల కోట్లతో రెండు భారీప్రాజెక్టులు

**శ్రీనగర్, మే 23:** పహల్గాంవ్ ఉగ్రదాడి అనంతరం ఆపరేషన్‌సింధూర్‌చేపట్టిన భారత్ సింధుజలాల నిలిపివేతను కూడా అమలుచేసి పాక్‌ను చిక్కుల్లోకి నెట్టినసంగతి తెలిసిందే. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్ తో ఉన్న 1960 నాటి సింధు జలాల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. పాకిస్థాన్ లో ఉగ్రవాదం పూర్తిగా అణిచివేసేంత వరకూ ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించలేమని భారత్ స్పష్టం చేసింది. పశ్చిమ నదులపై ముఖ్యంగా చీనాబ్ నదిపై హక్కులను పూర్తిగా వినియోగించుకోవడానికి భారత్ భారీ ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. కేంద్ర ప్రభుత్వం జమ్మూ కాశ్మీర్ లోని చీనాబ్ నదిపై సుమారు రూ. 3,200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన దుల్హస్తీ స్టేజ్2 జలవిద్యుత్ ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు లభించాయి. ఇది గతంలో ఉన్న 390 మెగావాట్ల దుల్హస్తీ స్టేజ్ 1 ప్రాజెక్ట్ కు పొడిగింపుగాఉంది. చీనాబ్ నదిపై అత్యంత కీలకమైన, దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న 1,856మెగావాట్ల సవాల్ కోట్ ప్రాజెక్ట్ పనులకు కేంద్రం వేగవంతం చేసింది. ఈ మేరకు నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఈ డ్యామ్, టన్నెల్స్ నిర్మాణానికి అంతర్జాతీయ టెండర్లను ఆహ్వానించింది. ఈమొత్తం ప్రాజెక్ట్ వ్యయం సుమారు రూ. 22,700 కోట్లు ఉంటుందని అంచనా. ఇక ప్రస్తుతం సింధూ నది జలాలా ఒప్పందం నిలిపివేత నేపథ్యంలో దశాబ్దాలుగా పాకిస్థాన్ అభ్యంతరాల వల్ల ఆగిపోయిన సవాల్ కోట్, పాకల్ దుల్, రాతల్, కిరు వంటి మెగా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి జమ్మూ కాశ్మీర్ ఇంధన అవసరాలను తీర్చాలని భారత్ నిర్ణయం తీసుకుంది.

# భారత్ పర్యాటకులకు థాయిలాండ్ వీసా ఆన్ అరైవల్



**బ్యాంకాక్, మే 23:** భారతీయ పర్యాటకులకు అత్యంత ఇష్టమైన విహారయాత్ర గమ్యస్థానాల్లో ఒకటైన థాయ్‌లాండ్, తన వీసా నిబంధనల్లో సంచలన మార్పులు చేసింది. పర్యాటకాన్ని ప్రోత్స హించేందుకు గతంలో ప్రవేశపెట్టిన 60 రోజుల ఉచిత వీసా పథకాన్ని భారత్ సహా 93 దేశాలకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. వీసా కేటగిరీలను క్రమబద్ధీకరించి, సులభతరం చేయడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు థాయ్‌లాండ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. థాయ్‌లాండ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ ప్రకారం ఈ నెల 19న జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ కొత్త వీసా విధానాలకు ఆమోదం లభించింది. ఒక దేశం, ఒక వీసా మినహాయింపు హక్కులనే కొత్త మార్గదర్శక సూత్రం ఆధారంగా ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ కొత్త నిబంధనలు రాయల్ గెజిట్‌లో ప్రచురించిన 15 రోజుల తర్వాత అమల్లోకి వస్తాయి. ఈ మార్పులతో భారత పర్యాటకులకు ఇప్పటివరకు లభించిన వీసా రహిత ప్రవేశ సౌకర్యం దూరమవుతుంది. జులై 2024లో భారత్‌కు 60 రోజుల ఉచిత వీసా పథకాన్ని థాయ్‌లాండ్ వర్తింపజేసింది. దీని ద్వారా ఎక్కువ రోజులు విహారయాత్రకు ప్లాన్ చేసుకునే వారికి థాయ్‌లాండ్ మరింత ఆకర్షణీయంగా మారింది. తాజా నిబంధనల ప్రకారం, భారతదేశాన్ని వీసా ఆన్ అరైవల్ (వీఓఏ) కేటగిరీకి మార్చారు. ఇకపై భారత పర్యాటకులు థాయ్‌లాండ్ చేరుకున్నాక అక్కడి ఇమ్మిగ్రేషన్ చెక్‌పాయింట్ల వద్ద అవసరమైన పత్రాలు సమర్పించి వీసా పొందాల్సి ఉంటుంది. ఈ కేటగిరీ కింద కేవలం 15 రోజులు మాత్రమే దేశంలో ఉండేందుకు అనుమతి లభిస్తుంది. సుదీర్ఘ సెలవులకు బదులుగా చిన్న పర్యటనలకు మాత్రమే ఇది అనుకూలంగా ఉంటుంది. మొదట పర్యాటకాన్ని, ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు 60 రోజుల ఉచిత వీసా పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ విధానం వల్ల భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయని థాయ్‌లాండ్ ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా అక్రమ ఉపాధి, బినామీ వ్యాపారాలు, అంత ర్జాతీయ నేరాలు పెరిగాయనే ఆరోపణలు వెల్లు వెత్తాయి. పర్యాటకుల సంఖ్య కంటే నాణ్యమైన పర్యాటకులను ఆకర్షించడంపైనే ఇప్పుడు దృష్టి సారిస్తున్నామని, ఆర్థిక ప్రయోజనాలు, దేశ భద్ర తను సమన్వయం చేయడమే తమ లక్ష్యమని థాయ్‌లాండ్ పర్యాటక, క్రీడల శాఖ మంత్రి సురసక్ ఫంచరోయెన్‌వొరాకుల్ గతంలోనే సూచనప్రాయంగా తెలిపారు. వీసా ఆన్ అరైవల్ (వీఓఏ) కేవలం 4 దేశాలకు అజర్‌బైజాన్, బెలారస్, సెర్బియా, భారత్‌లకే పరిమితం. వీరికి 15 రోజుల బసకు అనుమతి ఉంటుంది.

## మేజర్ అభిలాషబార్‌కు ఐక్యరాజ్యసమితి అరుదైన గౌరవం

# మిలిటరీ జెండర్ అడ్వకేట్ అవార్డుకు ఎంపిక



**న్యూయార్కు, మే 23:** భారత రక్షణరంగంలో పనిచేసి యుఎన్ పీస్ కీపింగ్ ఫోర్స్ లో పనిచేసిన మేజర్ అభిలాష బరాక్‌కు అరుదైన గౌరవం దక్కింది. లెబనాన్‌లో ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక మిషన్‌లో పాల్గొన్న మేజర్ అభిలాషను ప్రతిష్టాత్మక మిలిటరీ జెండర్ అడ్వకేట్ అవార్డుకు సమితి ఎంపిక చేసింది. 2025 యునైటెడ్ నేషనల్ మిలిటరీ జెండర్ అడ్వకేడ్ ఆఫ్ ద ఇయర్ అవార్డును గెలుచుకున్నట్లు యూఎన్ భారత విభాగం తెలిపింది. పశ్చిమ ఆసియా దేశాల్లోని మహిళలు, టీనేజీ అమ్మాయిల్లో జెండర్ అంశాల్లో చైతన్యం కలిగించిన నేపథ్యంలో అభిలాషకు ఆ గుర్తింపు వచ్చినట్లు యూఎన్‌లోని ఇండియన్ పర్మినెంట్ మిషన్ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నది. లెబనాన్‌లో ఉన్న భారత బెటాలియన్‌లోని ఫిమేల్ ఎంగేజ్మెంట్ టీమ్‌కు ఆమె కమాండర్‌గా ఉన్నారు. లెబనాన్‌లోని యూఎన్ ఇంటీరియం ఫోర్స్‌లో ఆమె సేవలు అందిస్తోంది. భారతీయ ఆర్మీకి చెందిన మహిళా యుద్ధ హెలికాప్టర్ పైలట్‌గా ఆమెకు రికార్డు ఉన్నది. యూఎన్ పీస్‌కీపర్స్ అంతర్జాయతీ దినోత్సవం సందర్భంగా ఈనెల 29వ తేదీన ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయంలో జరిగే ఈవెంట్‌లో అభిలాషను అవార్డుతో సత్కరించనున్నారు. యూఎన్ పీస్‌కీపర్స్ అవార్డు అందుకున్న మూడవ భారతీయ మహిళగా ఆమె గుర్తింపు పొందారు. గతంలో మేజర్ సుమన్ గవాని, మేజర్ రాధికా సేన్ కూడా యూఎన్ పీస్‌కీపర్స్ అవార్డు గెలుచుకున్నారు.



## లడక్‌లో కుప్పకూలిన హెలికాప్టర్

**లేహ్, మే 23:** లడఖ్ లోని లేహ్ ప్రాంతంలో శనివారం భారత ఆర్మీకి చెందిన ఒక చీతా హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. సాంకేతిక లోపం కారణంగా అది కూలిపోయినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రమాదంలో ఆర్మీ అధికారులు ముగ్గురు త్రుటిలో ప్రాణాలతో బయటపడడం విశేషం. హెలికాప్టర్ పూర్తిగా ధ్వంసమైనప్పటికీ అధికారులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృత్యుంజయుల సెల్ఫీ తీసుకుని విడుదలచేసిన వైనం అన్ని వర్గాలను ఆకర్షించింది. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డ తర్వాత కూలిపోయిన హెలికాప్టర్ శిథిలాల ముందు నిలబడి అధికారులు చిరునవ్వుతో సెల్ఫీ క్లిక్‌మనిపించారు.

# తమిళనాడులో పదేళ్ల బాలిక కిడ్నాప్, హత్య

## నేరాలు పెరిగాయంటూ డిఎంకె ధ్వజం

### నిందితులను అరెస్టు చేశాం, కఠిన చర్యలు తప్పవు: సీఎం విజయ్



**కోయంబత్తూరు, మే 23:** తమిళనాడులోని కోయంబత్తూరు నగరంలోని సూలూరు ఏరియాలో కిరాణా సామాన్లు తేవడానికి వెళ్లిన పదేళ్ల బాలిక కిడ్నాప్‌కు గురైంది. ఆపై ఆ చిన్నారిని దుండగులు దారుణంగా హత్య చేశారు. చెరువు సమీపంలో మృతదేహం దొరికింది. ఈ ఘటనపై తమిళనాడు కొత్త సీఎం విజయ్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి అమానవీయ చర్యలను అస్సలు సహించబోమని స్పష్టం చేశారు. ఈ ఘోర ఘటన దిగ్భ్రాంతిని, వేదనను కలిగించింది. ఇలాంటి అమానవీయ నేరాలను సహించబోం. కుటుంబ సభ్యులకు నా సానుభూతి. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేశారు. సమగ్రంగా విచారణ జరిపి తక్షణమే చార్జ్‌షీట్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించాం. మహిళలు, పిల్లలపై ఇలాంటి ఘోరాలకు ఒడిగట్టే వారికి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా తమిళనాడు ప్రభుత్వం కచ్చితంగా చర్యలు తీసుకుంటుందని విజయ్ స్పందించారు. ఈ హత్య రాష్ట్రంలో పెద్ద రాజకీయ దుమారం రేపింది. కొత్త ప్రభుత్వంపై ప్రతిపక్ష డీఎంకే తీవ్ర విమర్శలు చేసింది. సీఎం విజయ్ పదవి చేపట్టిన 12 రోజుల్లోనే నేరాలు పెరిగాయని ఉదయనిధి స్టాలిన్ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని మండిపడ్డారు. మరోవైపు గత డీఎంకే ప్రభుత్వమే వ్యవస్థను నాశనం చేసిందని బీజేపీ విమర్శించింది. ఈ కేసులో కార్తీక్, మోహన్ రాజ్ అనే ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణను వేగవంతం చేయడానికి తమిళనాడు డీజీపీ స్వయంగా కోయంబత్తూర్ వెళ్లారు. సీఎం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు మృతదేహాన్ని తీసుకోబోమని కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. దీంతో మంత్రులు, ఎమ్మెల్యేలు ఆసుపత్రికి వెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.



# నల్లకోటు న్యాయవాదుల్లో 40% మంది నకిలీలే!

## బార్ కౌన్సిల్ ఛైర్మన్ సిజెఐకి నివేదిక

**న్యూఢిల్లీ, మే 23:** దేశంలో నల్ల కోట్లు వేసుకుని కోర్టుల్లో తిరుగుతున్న న్యాయవాదుల్లో దాదాపు 35 నుంచి 40 శాతం మంది నకిలీలేనని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఛైర్మన్, సీనియర్ అడ్వకేట్ మనన్ కుమార్ మిశ్రా సంచలన నివేదిక ఇచ్చారు. వీరంతా నకిలీ సర్టిఫికెట్లు కొనుగోలు చేసి లేదా సృష్టించి కోర్టుల్లో ప్రాక్టీస్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారం తమ దృష్టికి వచ్చిందని, దీనిపై చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ నకిలీ డిగ్రీల వ్యవహారాన్ని అడ్డుకోవడానికి బీసీఐ కసరత్తు ప్రారంభించింది. అడ్వొకేట్ల డిగ్రీ సర్టిఫికెట్లను పరిశీలించే ప్రక్రియను బీసీఐ మొదలుపెట్టగా దాదాపు 40 శాతం మంది తమ వెరిఫికేషన్ ఫారాలను పూరించలేదు. ఫారాలు నింపని వీరంతా నకిలీ న్యాయవాదులేనని బీసీఐ అనుమానిస్తోంది. ఈ విషయాన్ని ఇప్పటికే భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) దృష్టికి తీసుకెళ్లినట్లు మనన్ మిశ్రా వెల్లడించారు. సోషల్ మీడియాలో సంచలనంగా మారిన కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమం వెనుక ఉన్న నేపథ్యాన్ని కూడా బీసీఐ మనన్ కుమార్ వివరించారు. గత వారం ఒక పిటిషన్‌ను విచారిస్తున్న సమయంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ లాయర్ల డిగ్రీలపై అనుమానం వ్యక్తం చేశారు. నకిలీ డిగ్రీలతో కోర్టుల్లోకి వస్తున్న యువతను ఉద్దేశించే ఆయన కాక్రోచ్ వ్యాఖ్యలు చేశారని, దీనిపై సీబీఐ విచారణ కోరాలని భావిస్తున్నట్లు సీజేఐ చెప్పారని మిశ్రా స్పష్టం చేశారు.

# ఉగ్రవాది అంత్యక్రియలకు టాప్ ఉగ్రవాదనేతలు హాజరు..

**ఇస్లామాబాద్, మే 23:** ఉగ్రవాదానికి తమ దేశం కేంద్రం కాదని పాకిస్థాన్ చెప్పే మాటలు మరోసారి నీటిమూటలయ్యాయి. ప్రపంచంలోనే మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులకు పాకిస్థాన్ సురక్షితమైన అడ్డాగా మారిందన్న ఆరోపణలకు బలం చేకూరుస్తూ, ఇస్లామాబాద్‌లోనే ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. హత్యకు గురయిన ఓ ఉగ్రవాది అంత్యక్రియలకు అనేక మంది టాప్ టెర్రరిస్టులు బహిరంగంగా హాజరై, పాకిస్థాన్ అసలు స్వరూపాన్ని ప్రపంచానికి చూపించారు. నిషేధిత అల్‌బద్ర్ ఉగ్రవాద సంస్థకు చెందిన టాప్ కమాండర్, డాక్టర్ అనే కోడ్‌నేమ్‌తో పనిచేసిన అర్జుమంద్ గుల్జార్ దార్ అలియాస్ హంజా బుర్హాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో గుర్తుతెలియని వ్యక్తుల కాల్పుల్లో మరణించాడు. శుక్రవారం అతని మృతదేహానికి ఇస్లామాబాద్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమెరికాచే ఉగ్రవాదిగా ప్రకటించబడిన హిజ్బుల్ ముజాహిదీన్ చీఫ్ సయ్యద్ సలావుద్దీన్‌తో పాటు అల్ బద్ర్ చీఫ్ బఖ్త్ జమీన్ ఖాన్ వంటి కీలక ఉగ్రవాదులు హాజరయ్యారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోలు, వీడియోలలో ఈ దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా బఖ్త్ జమీన్ ఖాన్ చుట్టూ ఏకే47 వంటి ఆధునిక ఆయుధాలతో ఉగ్రవాదులు కట్టుదిట్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయడం గమనార్హం. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లా రత్నిపొరకు చెందిన బుర్హాన్, చట్టబద్ధమైన పత్రాలతో పాకిస్థాన్‌కు ప్రయాణించి అల్‌బద్ర్ సంస్థలో చేరాడు.

2019లో 40 మంది సీఆర్ పీఎఫ్ జవాన్లను పొట్టనపెట్టుకున్న పుల్వామా దాడిలో ఇతని పేరు తొలిసారిగా తెరపైకి వచ్చింది. కశ్మీర్‌లోని యువతను ఉగ్రవాదం వైపు మళ్లించడం, నియామకాలు చేపట్టడం, పాకిస్థాన్ నుంచి నిధులు సమకూర్చడంలో బుర్హాన్ కీలక పాత్ర పోషించాడని భారత భద్రతా ఏజెన్సీలు చెబుతున్నాయి. 2022లో భారత్ ఇతడిని ఉగ్రవాదిగా ప్రకటించింది.

## త్రిసూరులో ఏనుగు భీబత్సం: అనేక వాహనాలు ధ్వంసం



**త్రిస్సూర్, మే 23:** కేరళలోని త్రిస్సూర్‌లో ఒక దేవాలయంలో జరిగే ఉత్సవం కోసం తీసుకు వచ్చిన ఏనుగు కట్టడినుంచి తప్పించుకుని రెండు కిలోమీటర్లు పెరుగెత్తింది. అంతేకాకుండా అడ్డుగా ఉన్న అన్నింటిని కూల్చివేస్తూ విధ్వంసం సృష్టించింది. రెండుకిలోమీటర్లమేర పరుగులుపెట్టిన ఈ ఏనుగు వాహనాలు, ప్రహరీగోడలు, వాటి గేట్లు నివాసిత ప్రాంతాల్లో ఆస్తులను కూడా ధ్వంసంచేసింది. ఆలయవేడుకల కోసం శివమ్ లక్ష్మీ అయ్యప్పన్ అనే ఏనుగును కొల్లంనుంచి తీసుకు నివచ్చారు. ఉదయం వేడుకలకు ముందే 9.15 గంటలకు చెంబుక్కవు టౌన్‌హాల్‌ప్రాంతంలో ఏనుగు భీభత్సం సృష్టించింది. ప్రతిరోజులాగా ఉదయం ఏనుగును స్నానంచేసేందుకు ఉపక్రమిస్తుండగా మావటిలనుంచి తప్పించుకుని ఒక్కసారిగా ఆవేశపూరితంగా మారింది. అక్కడినుంచి పరారవుతూ పార్కింగ్‌చేసి ఉన్న కార్లు, ఆటోరిక్షాలు, మోటారు సైకిళ్లను ధ్వంసంచేసి వాటిని తిరగబెడుతూ వెళ్లింది. చెంబుక్కవు పోస్టాఫీసు ఆవరణలో కూడా విధ్వంసం సృష్టించింది. చేవురు గాంధీనగర్ హౌసింగ్ కాలనీలో కూడా ప్రవేశించి నివాసితులను భయభ్రాంతులకు గురిచేసింది. ఎవ్వరికీ ప్రాణాపాయం లేనప్పటికీ ఏనుగు భారీ విధ్వంసం సృష్టించిందని, ఆస్తినష్టం రిగిందని అధికారులు చెపుతున్నారు. సంగీత అనే ఒక మహిళతోపాటు కారులోప్రయాణిస్తున్న ఒక బాలికకు కూడా ఏనుగుదాడిలో గాయాలయ్యాయి. పోలీసులు, అటవీ అధికారులు, ఏనుగును కట్టడిచేసే స్క్వాడ్ బృందసభ్యులు, స్థానిక అధికారులు స్పాట్‌కువెళ్లి సుదీర్ఘ కసరత్తులు తర్వాత ఏనుగును తమ అధీనంలోకి తీసుకున్నారు. కాళ్లకు చైన్లు వేయడంద్వారా ఏనుగు ఆవేశాన్ని కట్టడిచేసారు.

# సంక్షిప్తంగా..

## ఇవాంకా ట్రంప్ హత్యకు కుట్ర?



**వాషింగ్టన్, మే 23:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమార్తె ఇవాంకా ట్రంప్ హత్యకు కుట్ర జరిగినట్లు తెలుస్తోంది. ఐఆర్‌జిసితో సంబంధాలున్న ఓ ఉగ్రవాది ఈ కుట్ర పన్నినట్లు అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. 2020లో ఇరాన్ అగ్రశ్రేణి కమాండర్ ఖాసీం సులేమాని హత్యకు ప్రతీ కారంగా ఆమెను హతమార్చేందుకు ఈ పథక రచన చేశాడని పేర్కొంది. కానీ, అతడు ప్లాన్ అమలు చేసేలోపే అరెస్టు అయ్యాడని తెలియజేసింది. 32 యేళ్ల మహమ్మద్ బాఖర్ సాద్ దావూద్ అల్ సాదీ కొంతకాలం క్రితం తుర్కియేలో అరెస్టు అయ్యాడు. ఆ తర్వాత అతడిని అమెరికాకు తరలించారు. అతడిని విచారించిన దర్యాప్తు అధికారులు కీలక విషయాలను గుర్తించారు. మహమ్మద్ వద్ద ఇవాంక కుటుంబం నివసిస్తోన్న ఇంటి బ్లూప్రింట్ ఉందని వెల్లడించారు. ఫ్లోరిడాలోని ఆమె నివాసం ఫొటోను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లు తెలుస్తోంది.

## రోడ్లపై నమాజ్ నిషేధానికి కేంద్ర మంత్రి మద్దతు



**లక్నో, మే 23:** బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై నమాజ్ చేయడాన్ని నిషేధిస్తూ ఉత్తరాఖండ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ శనివారం పూర్తి మద్దతు ప్రకటించారు. మత పరమైన పండుగల సమయంలో శాంతిభద్రతలను కాపాడటానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ మేరకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కొందరు వ్యక్తులు కావాలనే దేశంలో వాతావరణాన్ని పాడు చేయడానికి ప్రయత్నిస్తున్నారని గిరిరాజ్ సింగ్ మండిపడ్డారు. శాంతిభద్రతల దృష్ట్యా ఇటువంటి నిబంధనలు తెచ్చిన ముఖ్య మంత్రులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## బొగ్గుగనిలో గ్యాస్ పేలుడు: 82 మంది కార్మికులు మృతి



**బీజింగ్, మే 23:** చైనాలోని ఓ బొగ్గు గనిలో గ్యాస్ పేలుడు సంభవించడంతో పెద్ద ఎత్తున ప్రాణనష్టం వాటిల్లింది. ఉత్తర చైనా ప్రాంతంలో జరిగిన ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 82 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో తొమ్మిది మంది ఆచూకీ ఇంకా లభించలేదని అక్కడి ప్రభుత్వ అధికారిక మీడియా శనివారం వెల్లడించింది. షాంక్సీ ప్రావిన్స్‌లోని లూషెన్యు బొగ్గు గనిలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. గనిలో ఒక్కసారిగా ప్రమాదకరమైన కార్బన్ మోనాక్సైడ్ గ్యాస్ లీకైంది. ఆ విషవాయువు పరిమితికి మించి వేగంగా వ్యాపించడంతో పేలుడు సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో గని లోపల వందల సంఖ్యలో కార్మికులు పని చేస్తున్నట్లు సమాచారం.

## గ్యాంగ్‌స్టర్ ఉజైర్‌బలోచ్ విందులో క్రికెటర్ అఫ్రిది



**కరాచి, మే 23:** పాకిస్థాన్ మాజీ క్రికెట్ కెప్టెన్ షాహిద్ అఫ్రిదీ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. కరాచీకి చెందిన కరడుగట్టిన గ్యాంగ్‌స్టర్ రహమాన్‌డకైట్ సోదరుడు ఉజైర్ బలోచ్‌తో కలిసి ఆయన విందులో పాల్గొన్న పాత ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగు తోంది. ఈ ఫోటోపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఫోటో 2013లో కరాచీలో తీసినట్లు తెలుస్తోంది. ఇందులో అఫ్రిదీ, ఉజైర్ బలోచ్ మరికొందరితో కలిసి డిన్నర్ చేస్తూ కన్పిస్తున్నారు. ఉజైర్ బలోచ్ కరాచీలోని లియారీ గ్యాంగ్‌కు నాయకుడిగా పేరుగాంచాడు. హత్యలు, దోపి డీలు, బెదిరింపులు వంటి అనేక నేరారోపణలు ఎదుర్కొంటున్న అతడిని 2016లో పాక్ అధికారులు అరెస్ట్ చేశారు.

## తులసి గబ్బర్డ్ రాజీనామాకు ట్రంప్ ఆమోదం



**వాషింగ్టన్, మే 23:** అమెరికా జాతీయ నిఘా సంస్థ (డిఎన్ఐ) డైరెక్టర్, భారత సంతతి మహిళ తులసి గబ్బార్డ్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. తులసి రాజీనామాను ఆమోదించిన అధ్యక్షుడు ట్రంప్, ఆమె సేవలను ప్రశంసించారు. తులసి అద్భుతంగా పనిచేశారు, ఆమె లేని లోటు మాకు తెలుస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రిన్సిపల్ డిప్యూటీ డైరెక్టర్ ఆరోన్ లూకాస్ తాత్కాలిక డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తారని వైట్‌హౌస్ ప్రకటించింది. తన భర్త అబ్రహం విలియమ్స్‌కు అరుదైన బోన్ క్యాన్సర్ సోకినందున, ఆయనకు తోడుగా ఉండేందుకు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు పంపిన తన రాజీనామా లేఖను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

MN 10 final:MN 10 final 01/01/2001 10:48 Page 1



# అభివృద్ధి,సంక్షేమమే కూటమి ధ్యేయం

## ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, మే 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో శనివారం పాలు అభివృద్ధి కార్యక్రమాలను, క్షీర విప్లవ సారథి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రెవెన్యూశాఖామంత్రి స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి వి గ్రహాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామీణ అభివృద్ది లక్ష్యంగా



కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కానీ వైఎస్సార్‌కాంగ్రెస్ నాయకులు కుల రాజకీయాలతో అనవసర ఉద్రిక్తతలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వైకాపా ఐదేళ్ళ పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్లు, తాగునీటి సమస్యలు, మురుగునీటి పారుదల వంటి ప్రాథమిక అవసరాలపైనా దృష్టి పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా చేపడుతున్నామన్నారు. ఇటీవల నియోజకవర్గంలో జరుగుతున్న మొక్కజొన్నల అంశాన్ని వైకాపా నాయకులు కావాలనే రాజకీయ రంగు పులుముతున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా కులాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారన్నారు. రాజకీయంగా మమ్మల్ని ఎదుర్కోలేక కుల రాజకీయాలను తెరపైకి తెస్తున్నారన్నారు. కులాలతో రాజకీయాలు నడవవని స్పష్టం చేశారు. మొక్కజొన్నల అంశంలో వైకాపా నాయకులు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న సమాచారం వాస్తవాలకు విరుద్ధంగా ఉందన్నారు. తహశీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న రైతుల్లో కొందరి పేర్లపై ఈక్రాప్ లేదని, మరికొందరు అసలు మొక్కజొన్న పంటనే వేయలేదని తెలిపారు. కొంతమంది పాప్‌కార్న్, మరికొంతమంది తెల్లజొన్న పంటలు వేసినట్లు రికార్డుల్లో ఉందని పేర్కొన్నారు. కౌలు కార్డులు కూడా వేరే వ్యక్తులపేర్లపై ఉన్నాయన్నారు. మహిళలను ముందుకు నెట్టి రాజకీయాలు చేయడం వైకాపా నాయకుల నీచ రాజకీయాలకు నిదర్శనమని ఎమ్మెల్యే నరేంద్ర అన్నారు. ధైర్యం ఉంటే నాయకులు ముందుకు వచ్చి రాజకీయంగా పోరాడాలని సవాల్ విసిరారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం తెలుగుదేశం కార్యకర్తలపై పోలీసు దౌర్జన్యాలు చేసిందని, తప్పుడు కేసులు పెట్టి వేధించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం మాత్రం అలాంటి పరిస్థితులు లేవన్నారు. అయినా చిన్న సంఘటనలను పెద్దవిగా చూపిస్తూ హంగామా చేస్తున్నారని విమర్శించారు.ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే తాము స్వాగతిస్తాం కానీ కులాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చేస్తే నియోజకవర్గ ప్రజలు అంగీకరించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదల వెంకటేశ్వరావు, బండ్లమూడిబాబూరావు, బొర్రు రామారావు, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, బొప్పన బాపనయ్య, బండారుపల్లి శ్రీనివాసరావు తదితరులున్నారు.

# శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణం వచ్చే ఏడాది జూలై నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం

## ప్రభుత్వ అన్ని విభాగాలతో సమన్వయం చేస్తు ప్రత్యేక దృష్టి

## కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు కార్పొరేషన్, మే 23,( ప్రభాతవార్త ) :** గుంటూరు నగరంలోని శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణం పూర్తి చేసి వచ్చే ఏడాది జూలై నాటికి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్న హామీ మేరకు అన్ని విభాగాలతో సమన్వయం చేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం జిజిహెచ్ వైపు నిర్మాణంలో ఉన్న శంకర్ విలాస్ ఆర్ఓబి పనులను నగర కమిషనర్ కె.మయూర్ అశోక్, ఇతర విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ శంకర్ విలాస్ ఆర్ఓబీ పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్దేశిత సమయానికి పూర్తి చేయడానికి ప్రణాళికాబద్ధంగా నిరంతరం సమీక్షిస్తూ, అడ్డంకులు ఉంటే వాటిని పరిష్కరిస్తూ కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే 38 పిల్లర్లలో 30 పిల్లర్స్ ఫౌండేషన్ పూర్తి చేశారని, గత నెలలో బెంగాల్లో ఎన్నికలు ఉండడం వలన కార్మికులు ఎక్కువ మంది ఓటింగ్ కోసం వెళ్లడం కారణంతో పనుల్లో కొంత జాప్యం జరిగిందన్నారు. ప్రస్తుతం షుమారు 70 మంది పని చేస్తున్నారని త్వరలో 100 మంది పని చేసేలా కాంట్రాక్టర్ కృషి చేస్తున్నారని తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉదయం, సాయంత్ర సమయాల్లో ఎక్కువ సమయం పని జరిగేలా



చూడాలన్నారు. 3 పిల్లర్స్ కి క్యాప్ లు కూడా ఏర్పాటు జరిగిందని, పనులు సమాంతరంగా జరగడానికి గడ్డర్లను వేరే ప్రాంతంలో ప్రీ కాస్ట్ చేసి తీసుకురావడానికి స్థలం కూడా కేటాయించామని పేర్కొన్నారు. కొంత ప్రాంతంలో భూసేకరణ సమస్య ఉందని, దానిని నెలన్నర రోజుల్లో పరిష్కారం అయ్యేలా జిఎంసి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎట్టి పరిస్తితుల్లోను ఆర్ఓబి పనులను గడువుకి ముందుగానే పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ పర్యటనలో మాజీ మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఏపీసిపిడిసిఎల్ ఎస్ఈ రమేష్, ఈఈ హుస్సేన్ ఖాన్, జిఎంసి సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఆర్ బి ఈఈ విశ్వనాథరెడ్డి, డిఈఈ చెన్నయ్య, కాంట్రాక్టర్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : చీఫ్‌విప్ జీ.వీ

**వినుకొండ,మే23,ప్రభాతవార్త:** జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 26వ తేదీ వరకు తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, కార్మికులు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఎండ ప్రభావానికి గురికాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు




అత్యవసరం అయితేనే బయటకు రావాలని, అలా వచ్చేటప్పుడు తగినంత తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని పేర్కొన్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగడం, అధిక దాహం, తలనొప్పి, వాంతులు, అలసట వంటి వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలో ఉన్న వైద్య కేంద్రాలను సంప్రదించాలన్నారు.వేసవిలో కరెంటు కోతలు, లో వోల్టేజీ లేకుండా నిరంతరాయంగా విద్యుత్తును సరఫరా చేయాలని, మున్సిపల్, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖలు సమన్వయంతో పనిచేసి అంగన్‌వాడీలు, పాఠశాలలు, బస్టాండ్లలో తాగునీటి కొరత రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఆరోగ్య శాఖ అధికారులు ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఐవీ ఫ్లూయిడ్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వ్యవసాయ, ఉద్యానవన పంటలకు, మూగజీవాలకు నీటి ఎద్దడి రాకుండా చూడాలని, పరిశ్రమల్లో రసాయనిక పదార్థాల దగ్గర పొలాల్లో వ్యర్థాలను కాల్చేటప్పుడు అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎక్కడా ఎటువంటి లోటు లేకుండా ప్రభుత్వ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని జీవి ఆంజనేయులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పీటా నాగ మోహన్‌కృష్ణ పై పోలీసుల దౌర్జన్యం

## -మోహన్‌కృష్ణను అరెస్టు చేసిన పోలీసులు -చేబ్రోలు, పొన్నూరు స్టేషన్లకు తరలింపు

**పొన్నూరు, మే 23, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా నాగ మోహన్‌కృష్ణను పొన్నూరు రూరల్ పోలీసులు అడ్డుకున్నారు. మోహన్‌కృష్ణపై పోలీసులు దౌర్జన్యం చేశారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో రైతులకు జరిగిన అన్యాయాన్ని, వారిపై నమోదైన కేసులకు సంబంధించి సంఘీభావం తెలియజేసేందుకు పీటా నాగ మోహన్‌కృష్ణ రేపల్లె నుంచి మామిళ్ళపల్లికి బయలు దేరారు. దండమూడి మీదుగా మామిళ్ళపల్లికి వెళ్ళే సమయంలో దండమూడి సమీపంలో రూరల్ సిఐ కృష్ణయ్య, ఎస్సై వాగాల శ్రీహరి నాగ మోహన్‌కృష్ణను మామిళ్ళపల్లి వెళ్ళేందుకు అనుమతి లేదంటూ అడ్డగించారు. అయితే మోహన్ కృష్ణ తాను కేవలం రైతులను పరామర్శించేందుకు మాత్రమే వెళ్తున్నానని, అక్కడ ఎలాంటి రాజకీయ ప్రసంగాలు చేయడానికి కాదని, ఇలాంటి పరిస్థితుల్లో తను అడ్డగించడం సరైన విధానం కాదన్నారు. తాను మామిళ్ళపల్లి వెళ్ళాల్సిందేనని నాగ మోహన్‌కృష్ణ రోడ్డుపై బైఠాయించారు. అందుకు కోపం తెచ్చుకున్న పోలీసులు రోడ్డుపై బైఠాయించిన పీటా నాగ మోహన్‌కృష్ణను అతి క్రూరంగా పట్టుకొని జీపులోకి తోసేశారు. పీటా నాగ మోహన్‌కృష్ణను పోలీసులు మోచేతులతో పొడుస్తూ, పళ్ళు కొరుకుతూ అతి



క్రూరంగా జీపులోకి తోసేశారు. మోహన్‌కృష్ణను ముందు చేబ్రోలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడికి నాయకులు, కార్యకర్తలు చేరుకునే సందర్భంలో అక్కడి నుంచి పొన్నూరుకు తరలించారు.ఏది ఏమైనా ఈరోజు పోలీసుల తీరు మాత్రం ఆక్షేపణీయంగా ఉందని సోషల్ మీడియాలో వచ్చిన వీడియోలను చూసిన ప్రజానీకం చెప్పుకోవడం విశేషం.

# పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ

**పొన్నూరు, మే 23, ప్రభాతవార్త:** ప్రముఖ వైద్య నిపుణులు, జయలక్ష్మి నర్సింగ్ హోమ్ వ్యవస్థాపకులు డాక్టర్ అలపర్తి చిట్టిబాబు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చికిత్స పొందుతున్న చిట్టిబాబును పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా పొన్నూరు కళాపరిషత్ అధ్యక్షుడు ఎస్.ఆంజనేయులునాయుడు ఇటీవల ప్రమాదంలో కాలుకు గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆంజనేయులునాయుడు ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. ఎమ్మెల్యే వెంట లక్ష్మీనారాయణచౌదరి, మాదల వెంకటేశ్వరరావు, చలమశెట్టి సీతారామయ్య తదితరులున్నారు.



# ఆశయ వృద్ధాశ్రమానికి వీల్ చైర్ వితరణ

**పొన్నూరు, మే 23, ప్రభాతవార్త:** సమాజంలో అవసరార్ధులను గుర్తించి వారికి చేయూతనివ్వడమే ధ్యేయంగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ పనిచేస్తోందని అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ అన్నారు. వృద్ధాశ్రమానికి ఒక వీల్ చైర్ అవసరం అని తెలియజేసిన వెంటనే మానవత్వాన్ని చాటుకున్న అసోసియేషన్‌కు కృతజ ్ఞతలు తెలిపారు. బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితుడై వీల్‌చైర్ అందజేసేందుకు ముందకు వచ్చిన దాత వట్టిప్రోలు వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉమాశంకర్ మాట్లాడుతూ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేయడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎంఈఓ-1 గా శ్రీలక్ష్మీ



**కొల్లిపర,మే 23 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర విద్యావనరుల కేంద్రంలో నూతన ఎంఈఓ-1గా శ్రీలక్ష్మి శనివారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఈమె వేమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది.పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీలక్ష్మిని యుటీఎఫ్,ఎస్టీయూ నాయకులతో పాటు ఉపాధ్యాయులు,విద్యావనరుల కేంద్రం సిబ్బంది అభినందించారు.

# బాపట్లలో పోలీసు వాహనాల విడిభాగాలు,స్క్రాప్ బహిరంగ వేలం

**బాపట్ల,మే 23, ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల జిల్లా పోలీసు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో నిరుపయోగంగా ఉన్న వివిధ రకాల విడిభాగాలు , స్క్రాప్ మెటీరియల్‌కు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పోలీసు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే జూన్ నెల 10వ తేదీ (బుధవారం) ఉదయం 10:00 గంటలకు ఈ వేలం పాట ప్రారంభం కానుంది.ఉదయం 9:30 లోపు రిజిస్ట్రేషన్ తప్పనిసరిఈ బహిరంగ వేలంలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న స్థానిక డీలర్లు, స్క్రాప్ వ్యాపారులు, ఇతర వ్యక్తులు నిర్ణీత ధరఖాస్తు సొమ్ము చెల్లించి.. వేలం జరిగే రోజు (జూన్ 10న) ఉదయం 09:30 గంటల లోపు తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.

**నిబంధనలు ఇవే..**

వేలంలో అత్యధిక ధర పాడుకున్న వ్యక్తి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 18 బిళిగితో కలిపి మొత్తం సొమ్మును అక్కడికక్కడే చెల్లించాల్సి ఉంటుంది.

వేలం పాటలో పాల్గొనే వారు తమ ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలి.

ఈ వేలానికి సంబంధించిన మరిన్ని వివరాల కొరకు బాపట్ల జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోని ఏ ఎమ్ టి ఓ బాలు కోటేశ్వరరావు గారిని పనివేళల్లో 9030107879 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని జిల్లా సమాచార అధికారి / పోలీసు పీఆర్వో తెలిపారు.

# విద్యుత్తు సబ్ స్టేషన్లను పరిశీలించిన ఎన్నార్టీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

**నూజెండ్ల,మే23,ప్రభాతవార్త:** నరసరావుపేట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెల్లటూరు చీకటీగల పాలెం,నూజండ్ల ప్రకాశం జిల్లాలోని ఈదర సబ్



స్టేషన్‌లను ఇన్స్పెక్షన్ శనివారం నిర్వహించారు. విద్యుత్ అంతరాయలమీద నూజండ్ల వినుకొండ రూరల్ సిబ్బందికి నూజెండ్ల 33 ఫీడర్ మీద క్రాస్ పెట్రోలింగ్ చేయించి విద్యుత్ అంతరాయాలు లేకుండా తగిన చూచనలను చేయడం జరిగింది,అలానే వెల్లటూరు ఫీడర్ నందు 33 రీజు మరియు 11 రీజు లో పడిపోయిన స్తంభాలను వెరిఫికేషన్ చేయడం జరిగింది,అలానే బొల్లాపల్లి సెక్షన్ సిబ్బంది కి కూడా తగిన చూచనలను చేయడం జరిగింది,అలానే ఎండ తీవ్రత అధికం గా ఉండం వలన ట్రాన్స్ఫార్మర్ లు సాంకేతిక లోపం వలన తరచూ అంతరాయాలు జరుగుచున్నాయన్నారు. నార్మల్ గా నరసరావుపేట డివిజన్ కు సంబంధించి ప్రతి రోజు 2.36 మిలియన్ యూనిట్ లకు గాను సుమారుగా 2.88 మిలియన్ యూనిట్లు లు ఈ హీట్ వేవ్ వలన పెరగటం జరిగింది, ఫీడర్ లు కూడా తరచూ ఈ ఈదురు గాలులకు అక్కడక్కడ పిన్ బైండింగ్ లు పోవడం,స్థంభాలు పడిపోవడం వలన తరచూ అంతరాయాలు వస్తున్నవి,వాటిని డిపార్ట్మెంట్ సిబ్బంది గుర్తించి రిపేర్ చేయడం జరుగుతుంది.కావున ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహరించవలసింగా కోరడమైనది,ప్రజల యొక్క సహకారంతో అవసరమైన పరిసరాలలో లో ఓల్టేజ్ సమస్యను గుర్తించి నూతన ట్రాన్స్ఫార్మర్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వినుకొండ,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వినుకొండ టౌన్,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వినుకొండ రూరల్,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బొల్లాపల్లి,అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూజెండ్ల పాల్గొన్నారు.

# లింగనిర్ధారణ,గర్భస్రావాలు చేయటం నిషేధం

**సత్తెనపల్లి, మే 23, ప్రభాతవార్త:** స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో కె.శ్రీరాములు అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. సత్తెనపల్లిలో 5,6 స్కానింగ్ సెంటర్లు ఉండగా, వాటి అన్నింటికీ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఉండాలన్నారు.ఎలాంటి లింగనిర్ధారణ పరీక్షలు చేయకూడదని సూచించారు. అలా జరిగితే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. స్కానింగ్ సెంటర్లలో ఎలాంటి దేవుళ్ల ఫొటోలు పెట్టకూడదని అన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ కార్యాలయం సత్తెనపల్లి ఇన్‌చార్జి డాక్టర్ హనుమకుమార్, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణ్, గైనకాలజిస్ట్ డాక్టర్‌సుజాత, డాక్టర్ ఎం అనూష, ఎన్జీఓ సభ్యులు కంబాల వెంకటేశ్వరరావు, పి. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ వార్డుల డిలిమిటేషన్ పై అభ్యంతరం

## మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో వైకాపా నేతల వినతి

**సత్తెనపల్లి, మే 23, ప్రభాతవార్త:** పట్టణంలో మున్సిపల్ వార్డుల డీలిమిటేషన్ పై వైయస్ఆర్సీపీ పట్టణ కన్వీనర్ సహారా మోలాలి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ సహారా మోలాలి మాట్లాడుతూ వార్డు డిలిమిటేషన్ నోటిఫికేషన్లో సమాన జనాభా సూత్రం ఉల్లంఘించారని ప్రతిపాదన వార్డులలో జనాభా అధికారకంగా ప్రకటించకపోవడం ఇది సమాన ప్రతినిధిత్వ హక్కును దెబ్బతీస్తుందని తెలియజేశారు. మాజీ కౌన్సిలర్ పెద్దింటి వెంకటేశ్వర్లు (చిట్టి) మాట్లాడుతూ భౌగోళిక సమగ్రత లేకపోవడం ఒకే కాలనీ ప్రాంతాన్ని రెండు లేదా అంతకంటే ఎక్కువ వార్డులుగా విభజించడం జరిగిందని దీనివల్ల ప్రజలకు పరిపాలన ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని సహజ సరిహద్దులను పరిగణలోనికి తీసుకోకపోవడం రోడ్లు కాలువలు రైల్వే లైన్ల వంటి సహజ సరిహద్దులను పరిగణించకుండా వార్డుల సరిహద్దులను నిర్ణయించడం జరిగిందని ప్రజల అభిప్రాయాలు తీసుకోలేదని స్థానిక ప్రజల అభిప్రాయాలు ప్రాంతీయ అవసరాల పరిపాలన సౌలభ్యాన్ని అధికారులు సరైన విధంగా పరిశీలించలేదని తెలియజేశారు.పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసమే సరిహద్దుల మార్పు గా ఉందని కొన్ని ప్రాంతాలను ఉద్దేశపూర్వకంగా విడగొట్టడం కలపడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా డీలిమిటేషన్ చేసినట్టు కనిపిస్తుందని రిజర్వేషన్ల కేటాయింపులో అసమానతగా ఉందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఉమెన్ రిజర్వేషన్ కేటాయింపులు జనాభా నిష్పత్తి రొటేషన్ విధానం సక్రమంగా అమలు కాలేదని తెలియజేశారు.మాజీ కౌన్సిలర్ గని మాట్లాడుతూ గుంటూరు హైదరాబాద్ ప్రధాన రహదారి కి కుడివైపున ఉన్న వార్డు అనగా



పాత 10వ వార్డ్ ప్రస్తుతం 13వ వార్డు రోడ్డుకు ఎడమ వైపున ఉన్న వార్డు గతంలో 11వ వార్డు ఇప్పుడు 14 వ వార్డు కలపటం చట్ట విరుద్ధం అంతేకాకుండా ఓసి ప్రాతినిధ్యం వహించే వార్డులోకి ఎస్సీ అధికంగా ఉండి ఎస్సీలకు రిజర్వేషన్ అయిన వార్డు ఎస్సీ జనాభాను చేర్చడం సహజ సరిహద్దులను పరిగణంలోకి తీసుకోకపోవడం భౌగోళిక సంబంధం లేని రెండు వార్డులను కలపటం అనేక అనుమానాలకు దారితీస్తుందని తెలియజేశారు.

నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు మునావత్ ఏడుకొండలు మాట్లాడుతూ ఒకే వార్డుకు చెందిన ప్రజలను ఒకే ప్రాంతంలో ఉన్న వారిని మూడు లేదా నాలుగు లేదా ఐదు వార్డులలో వారి అభిప్రాయాలను తీసుకోకుండా కలపటం ఒక వార్డులో ఉన్నవారిని ఆ వార్డు కాకుండా పక్కవార్డులో కలపటం వార్డు పునర్విభజనను సక్రమంగా చట్టబద్ధంగా చేయలేదనడానికి నిదర్శనంగా కనిపిస్తున్నాయనీ ఇప్పటికైనా చట్టబద్ధంగా సరిచేయాలని లేని పక్షంలో చట్టపరంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు, పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో

# ఆపరేషన్ క్లీన్ స్వీప్'

**సత్తెనపల్లి, మే 23, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణం, గాంధీ బొమ్మల సెంటర్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం లో



పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సిన్హా పాల్గొన్నారు. పరిసరాల్లో ఉన్న వ్యర్థాలను చీపిరి పట్టి స్వయంగా ఊడ్చి శుభ్రం చేసిన సిబ్బంది అనంతరం కూటమి శ్రేణులు, అధికారులతో కలిసి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రత పాటించడం మనందరి బాధ్యత అని వ్యాపారస్తులను కోరారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

# నిరుపేదలకు ఉచితంగా భోజనం అందజేత

**సత్తెనపల్లి, మే 23, ప్రభాతవార్త:** ఒకవైపు మండుటెండలు దీని ప్రభావంతో నిరుపేదలు పనులుకు వెళ్లలేని స్థితి అందరి ఆకలి తీర్చలేకపోయినా కొందరి ఆకలి అన్నా దాతల సహాయంతో తీరుస్తోంది భరతమాత అన్నప్రసాద వితరణ పథకం. దీనిలో భాగంగా 801 రోజు 70 మందికి పైగా భోజనం అందించారు. సత్తెనపల్లి పట్టణంలోని యానాది కాలనీలో శనివారం మధ్యాహ్నం 1గంటకు సత్తెనపల్లి పట్టణానికి చెందిన



సత్తెనపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మరియు సత్తెనపల్లి తాలుక పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కోటగిరి పోతులూరయ్య చారి , చంద్రకుమారి మనుమరాలు కోటగిరి శ్రీకాంత్ , కావ్యశ్రీ చిన్నారి ఆర్య ద్వితీయ జన్మదిన దిన శుభ సందర్భంగా వీరి యొక్క ఆర్థిక సహాయంతో 70 మంది నిరుపేదలకు పైగా ఉచితంగా భోజనం అందించటం జరిగింది. ఈ సందర్భంగా దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలోనే పెద్దలు పోతులూరయ్య చారి ద్వారా మూడు సార్లు ఈ పథకంలో నిరుపేదలకు ఉచితంగా భోజనం అందించటం జరిగిందని తెలిపారు. ఆర్థిక సహాయం అందించిన వీరికి వీరి కుటుంబ సభ్యులకు మరియు సేవలు అందించిన దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు టీం కు మరియు అతి తక్కువ ధరకు రుచి, శుచి కరమైన భోజనం క్యాటరింగ్ చేసిన ఒగిబోయిన కొండలు కు హృదయ పూర్వక ధన్యవాదాలు అని తెలిపారు.

# ఘనంగా సెల్వశేఖర్ సంస్మరణ సభ

**సత్తెనపల్లి, మే 23, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సత్తనపల్లి పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజు పాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ నేత ఆఫీసు కార్యదర్శి జెట్టి సెల్వ శేఖర్ సంస్మరణ సభ జరిగినది . ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జి చుక్కా చంద్రపాల్ హాజరై మాట్లాడుతూ శేఖర్ సత్తెనపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ




తరఫున ఎన్నో కార్యక్రమాలు తన మీద వేసుకుని చాలా చురుగ్గా పనిచేసేవారని ఒకపక్క పార్టీ ఆఫీస్ బాధ్యతలు మోస్తూ మరో పక్క మంచి క్రైస్తవుడిగా చర్చి కార్యక్రమాలలో పాల్గొంటూ తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. దాసరి జ్ఞానరాజు పాల్ మాట్లాడుతూ ఒక మంచి మిత్రుని కోల్పోయానని అందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ ఆహ్వానిస్తూ నవ్వుతూ ఉండేవారని చెప్పారు నకిరేకల్ మండలం అధ్యక్షుడు బొక్క చిన్న గురువులు ముప్పాళ్ళ మండల అధ్యక్షుడు కోట ఆనంద్, కొరబండి అంతోని ఇంకా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, శేఖర్ శ్రేయోభిలాషులు పాల్గొని నివాళులర్పించారు . అలానే శేఖర్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన జ్ఞాపకార్థ కూడిక పట్టణంలోని ఏ ఈ ఎల్ సి చర్చి లో పాస్టర్ స్వరూప్ కుమార్ ఆధ్వర్యంలో జరిపారు.

# ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

## - సత్తెనపల్లి మండల న్యాయసేవాధికార కమిటీ ఛైర్మన్, సత్తెనపల్లి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విజయ్ కుమార్ రెడ్డి

**సత్తెనపల్లి, మే 23, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణంలోని సబ్ జైలును న్యాయమూర్తులు వి. విజయ్ కుమార్ రెడ్డి మరియు ఖాషిద్ హుస్సేన్ శనివారం సాయంత్రం సందర్శించారు. ముందుగా అక్కడ పరిసరాలను,



ఆహారపదార్థాలు, నిత్యావసర సరులు నాణ్యత పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న ముద్దాలను అడిగి వారు ఎన్నిరోజుల నుంచి ఉంటున్నారు కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్తోమత లేని ముద్దాయిలకు ఉచితంగా న్యాయ సేవలు అందించటం జరుగుతుంది అని పలు అంశాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపర్నెంట్ వెంకటరత్నం మరియు న్యాయవాది బి. ఎల్. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

## డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ కాంచన

**రాజుపాలెం, మే 23, ప్రభాతవార్త:** రాజుపాలెం మండలం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ప్రాంతీయ ఉపసంచాలకులు ఆదేశానుసారం ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారులు డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ కాంచన, ముఖ్య అతిథి ఎంఇఒ ఏ బి ఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని



వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి వేసవి కాలంలో వృద్ధులు గర్భిణీ స్త్రీలు పిల్లలు వడదెబ్బ, నీరసం నుంచి తప్పించుకోవడానికి ప్రతిరోజూ 34లీటర్ల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలన్నారు. ముఖ్యఅతిథి ఎంఇఒ నరసింహారావు ఆధ్వర్యంలో మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు వెంకటేశ్వర్లు, రమాదేవి, గ్రామస్తులు, ఆయుష్ సిబ్బంది జిలాని తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**చిలకలూరిపేట, మే 23, ప్రభాతవార్త:** వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ.. వైద్యసేవలు పొందుతున్న 27 మంది పట్టణ వాసులకు స్థానిక ఎమెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సీఎం.ఆర్.ఎఫ్ నగదు చెక్కులు అందచేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ నాయకులతో కలిసి ఆయన 27 మంది లబ్ధిదారులకు రూ.16.30 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, ముల్లా కరీముల్లా, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో శాశ్వత కుట్టుమిషన్ కేంద్రం ప్రారంభం

**చిలకలూరిపేట, మే 23, ప్రభాతవార్త:** రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో శాశ్వత కుట్టుమిషన్ కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ విసిరెడ్డి బాలకోటి రెడ్డి గారు అలాగే పంగులూరి కళ్యాణ్ చక్రవర్తి 3150 డిస్ట్రిక్ట్ గవర్నర్ రాంప్రసాద్ గారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రదాత అయినటువంటి విసిరెడ్డి బాలకోటి రెడ్డి గారు మాట్లాడుతూ ఈ కుట్టు మిషన్ల కార్యక్రమాన్ని మీరందరూ బాగా ఉపయోగించుకుని ఆర్థిక స్వావలంబన కొరకై ఏర్పాటు చేసినట్లు మీ సొంత కాళ్ళ మీద మీరు నిలబడి మీ ఆర్థిక అభివృద్ధికి చేయూతని ఇవ్వటం కోసం ఏర్పాటు చేసింది గనుక దీన్ని సక్రమంగా ఉపయోగించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భవనం వెంకటేశ్వరరావు కార్యదర్శులు మనోజ్ కుమార్ అలాగే అసిస్టెంట్ గవర్నర్ పోలిశెట్టి రాఘవయ్య రఘురామిరెడ్డి ఆది రెడ్డి సింగారావు ఆలా దాసు నాయన చెంచు పున్నయ్య గోరంట్ల నారాయణరావు ధూళిపాల శ్రీకాంత్ అలంగర్ మోహన్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జనగణనకు పూర్తిగా ప్రజలు సహకరించాలి

## కమిషనర్ శ్రీహరిబాబు

**చిలకలూరిపేట, మే 23, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు విజ్ఞప్తి భారతదేశ జనాభా గణన 2027లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో



జరుగుతున్న ఇండ్ల జాబితా, ఇండ్ల గణన ప్రక్రియకు పట్టణ ప్రజలందరూ పూర్తిగా సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జనాభా గణన అధికారి ఎన్యూమరేటర్ మీ ఇంటిని సందర్శించడానికి చివరి తేదీ 2026 మే 30 అని ఆయన గుర్తుచేశారు. ఒకవేళ ఇప్పటివరకు ఎన్యూమరేటర్ మీ ఇంటికి రాకపోతే, వెంటనే టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ ..1855.. కు కాల్ చేసి ఆ సమాచారాన్ని తెలియజేయాలని కోరారు. బాధ్యతగల కుటుంబంగా ఎన్యూమరేటర్లకు ఖచ్చితమైన సమాచారాన్ని అందించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు ఇచ్చే సమాచారం ఆధారంగానే పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు వంటి ప్రజావసరాల సేవలకు సంబంధించిన ప్రణాళికల రచన జరుగుతుందని కమిషనర్ వివరించారు. జనాభా గణన చట్టం, 1948 ప్రకారం ప్రజలు అందించే వ్యక్తిగత సమాచారం అత్యంత గోప్యంగా, సురక్షితంగా ఉంచబడుతుందని, కాబట్టి ఎలాంటి అపోహలు లేకుండా ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియలో పాల్గొని దేశ ప్రగతికి తోడ్పడాలని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు కోరారు.

# చైతన్య ఎలీట్ విద్యార్థులకు అభినందన

**చిలకలూరిపేట, మే 23, ప్రభాతవార్త:** జాతీయస్థాయి 16వ ఓపెన్ తైక్వాండో పోటీలలో విజయపరంపర కొనసాగించిన చిలకలూరిపేట చైతన్య ఎలీట్ విద్యార్థులను అభినందించిన మాజీ



మంత్రివర్యులు ప్రత్తిపాటి. చిలకలూరిపేట పట్టణం, గాంధీపేట లోని చైతన్య ఎలీట్ పాఠశాల విద్యార్థులు ఈనెల 15, 16, 17 తేదీలలో తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల్, బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించిన 16వ ఓపెన్ తైక్వాండో జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని సబ్ జూనియర్ విభాగము నందు లీ. ప్రణీత బంగారు పతకం, తీ. భవ్యశ్రీ సబ్ జూనియర్ విభాగము నందు రజత పతకం, హనీఫా క్యాడెట్ విభాగము నందు రజత పతకం, గీ. భార్గవ్ నాగసాయి సబ్ జూనియర్ విభాగము నందు కాంస్య పతకం, తి. గణేష్ జూనియర్ విభాగము నందు కాంస్య పతకం సాధించిన విద్యార్థులను మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు ఘనంగా సత్కరించి, వారికి శుభాకాంక్షలు తెలియచేసారు... అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ఈ పోటీలలో దేశవ్యాప్తంగా 23 రాష్ట్రాల నుండి మొత్తం 2250 మంది విద్యార్థులు పాల్గొనగా, చిలకలూరిపేట పట్టణానికి చెందిన చైతన్య ఎలీట్ నుండి ఆరుగురు విద్యార్థులు విజయం సాధించడం ఆనందంగా ఉందని అన్నారు, తైక్వాండో కేవలం ఆత్మరక్షణ విద్య మాత్రమే కాదు, విద్యార్థులలో చురుకుదనాన్ని నాయకత్వ లక్షణాలను మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని, ఈ విద్యలో సర్టిఫికెట్ సాధించడం ద్వారా స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలలో 3 రిజర్వేషన్ కల్పించబడినదని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ విద్యను నేర్చుకోవాలని సూచించారు. పతకాలు సాధించిన విద్యార్థులకు, స్కూల్ యాజమాన్యానికి మరియు కోచ్ శ్రీ. అనురాధయ్య గారికి ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు .

# ఘనంగా భవానీమాత ఆలయ 13వ వార్షికోత్సవం

**మాచర్ల, మే 23 ప్రభాతవార్త:** శ్రీనాగజ్యోతి దుర్గా గంగా భవాని మాత 13వ వార్షికోత్సవం టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చన, అభిషేకం చేశారు. గ్రామస్థులు, భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం యాగంటి ఆధ్వర్యంలో మహాన్నదానం చేపట్టారు. వందలాది మంది భక్తులకు, పేదలకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామరాజపురంలో స్వయంభువుగా వెలసిన నాగజ్యోతి దుర్గా గంగా భవానిమాత ఆశీస్సులు మనందరిపై ఉండాలన్నారు. అమ్మవారి కృపతో మాచర్ల నియోజకవర్గం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నారు. పేదవాడి ఆకలి తీర్చడం అన్నదానం కంటే గొప్ప సేవ లేదన్నారు. ఎన్టీఆర్ చూపిన బాటలో, చంద్రబాబు స్ఫూర్తితో ప్రతి ఏటా ఇక్కడ అన్నదానం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గి టీడీపీ సీనియర్ నాయకులు నారయ్య, బూత్ ఇన్‌ఛార్జి బుజ్జి, గ్రామ టీడీపీ అధ్యక్షులు డాన్‌శ్రీను, గ్రామ మాజీ సర్పంచ్ తాటి రామారావు, కండె నాగేశ్వరరావు, డీలర్ నాగేశ్వరరావు, సీతయ్య, హనుమంతరావు, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



# వ్యాపారి అదృశ్యం ఆందోళనలో బాధితులు

**ముప్పాళ్ల మే 23, ప్రభాతవార్త:** ముప్పాళ్ల మండలంలోని మాదల గ్రామానికి చెందిన మందుల దుకాణం వ్యాపారి సుమారు రూ.20లక్షల వరకు అప్పులు తీసుకొని అదృశ్యమవటంతో అప్పు లిచ్చిన వారంతా లబోదిబోమంటున్నారు. సదరు వ్యాపారి మాదల గ్రామంలోని ప్రదాన కూడలిలో అద్దె ఇంట్లో ఉంటూ మందుల దుకాణం నిర్వహిస్తూ గ్రామంలోను, సత్తెనపల్లి లోను పలువురి వద్ద వడ్డీకి నగదు తీసుకు న్నాడు. అప్పులు ఇచ్చిన వారంతా ఒత్తిడి చేస్తుండటంతో కాలయాపన చేస్తూ మాదల గ్రామంలో తనకున్న 147 చదరపు గజాల ఖాళీ స్థలాన్ని ఈ ఏడాది మార్చి 23, 2026న విజయవాడకు చెందిన వారికి అమ్ముకొని సొమ్ము చేసుకున్నాడు. ఆ తర్వాత రాత్రికి రాత్రే గ్రామం విడిచివెళ్లిపోయాడు. వ్యాపారి నుంచి అప్పులు ఇచ్చిన వారందరికీ ఈ నెల 18 వ తేదీన ఐ.పీ నోటీసులు అందటంతో ఖంగు తిన్నారు. వడ్డీకి ఆశపడి కష్టపడి సంపాదించు కున్న సొమ్మును ఇచ్చింది కాక నోటీసులు రావ టంతో గ్రామంలో కలకలం నెలకొంది. కోర్టు నుంచి నోటీసులు అందుకోవటంతో బాధి తులు లబోదిబో మంటున్నారు. బాధితుల్లో ఒకరైన యర్రంశెట్టి సుబ్బారావు అనే వ్యక్తి సదరు వ్యాపారి 2024 ఏప్రిల్ 4వ తేదీన రూ.రెండు లక్షలు మధ్యవర్తి ద్వారా తీసుకు న్నాడని, న్యాయం చేయాలంటూ ఈ ఏడాది ఏప్రిల్ 20వ తేదీన జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్లోను ఫిర్యాదు చేశారు.

# మంత్రి నారాయణను కలిసి ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, మే 23 ప్రభాతవార్త :** రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణను గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు శనివారం కలిశారు. దాచేపల్లిలో నూతన మున్సిపల్ బిల్డింగ్‌కు రూ. 2 కోట్లు, గురజాల మున్సిపల్ నూతన బిల్డింగ్ రూ.2కోట్లు మంజూరు చేశారు. దీంతో రెండు



మున్సిపాలిటిల నూతన బిల్డింగ్‌లకు రూ. కోటి చొప్పున నిధులను విడుదల చేశారు. గురజాల పట్టణంలోని సుంకరకుంట చెరువు ఆధునీకరణకు రూ.2.5 కోట్లు ప్రతిపాదనలు పంపగా మంత్రి నారాయణ నిధులు మంజూరు చేస్తానని హామీనిచ్చినట్లు ఎమ్మెల్యే యరపతినేని చెప్పారు. అలాగే పిడుగురాళ్ల పట్టణంలో పెద్ద చెరువు సుందరీకరణ పనులను రూ.11 కోట్లతో వెంటనే ప్రారంభించాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారన్నారు. అలాగే మూడు మున్సిపాలిటీల్లో కూడా వాటర్ వర్క్స్ పనులు వెంటనే ప్రారంభించాలని కోరినట్లు చెప్పారు. పెండింగ్ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రి నారాయణను కోరినట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు.

# గురజాలలో ఆపరేషన్ క్లీన్ స్వీప్

గురజాల, మే 23 ప్రభాతవార్త : పట్టణంలో శనివారం నగర పంచాయతీ అధికారులు, కార్మికులతో కలిసి కూటమి నేతలు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా రోడ్లను



శుభ్రపరిచారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కాసి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు, టీడీపీ నేతలు నేలవెల్లి బొల్లయ్య, పోటు నాగేశ్వరరావు, శరమాల హనుమంతురావు, అడపా శ్రీనివాసరావు, చాగంటి శ్రీను, నవులూరి శ్రీరామ్మూర్తి, పాతూరి రామకృష్ణ, దావీదు, మక్కెన శ్రీనివాసరావు, టీడీపీ మహిళా నేత శివనాగేంద్రం, జనసేన మండల అధ్యక్షుడు ఉప్పిడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# విషపూరితమైన గడ్డి మందు అమ్మకాలు నిలిపివేయాలి

## ఏవో సంధ్యారాణి

**పిడుగురాళ్ల, మే23, ప్రభాతవార్త :** మండలంలోని పురుగుమందుల దుకాణాల్లో విషతపూరితమైన పారాక్వాట్ డిక్లోరైడ్ 24% ఎస్ఎల్ గడ్డి మందు నిల్వ, అమ్మకాలు, వాడకాన్ని 60 రోజులపాటు నిలిపివేయాలని ఏవో సంధ్యారాణి అన్నారు. శనివారం మండలంలోని పురుగుమందుల దుకాణాలను పరిశీలించి దుకాణాల యజ మానులకు పలు సూచనలు చేశారు. ప్రజారోగ్యంను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా పారాక్వాట్ డిక్లోరైడ్ 24% ఎస్ఎల్ గడ్డి మందు అమ్మకాలను ప్రభుత్వం నిషేదించిందన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. మండలంలోని గుత్తికొండలో గల శ్రీవెంకటసాయి ఫర్టిలైజర్స్ షాపులో 4.5 లీటరున్న, నాగ వెంకట శివ ట్రేడర్స్‌లో 10 లీటర్లు, వీరాపురం గ్రామంలోని సీతారామాంజనేయ ఫర్టిలైజర్స్ షాపులో 50.5 లీటర్లు చొప్పున మొత్తం 65 లీటర్ల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు ఏవో సంధ్యారాణి తెలిపారు.

# కొండవీడు ఘాట్ రోడ్, జాతీయ రహదారితో అనుసంధానంతో కోటకు పూర్వ వైభవం : ప్రత్తిపాటి

**యడ్లపాడు, మే 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సొలసలో రూ.4 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ప్రారంభించిన ప్రత్తిపాటి. శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతతతో మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చుని, మందుల వాడకం.. వైద్యసేవలతో పనిలేకుండానే ఎల్లప్పుడూ



ఉల్లాసంగా, ఉత్సాహంగా జీవించవచ్చని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం యడ్లపాడు మండలం సొలస గ్రామంలోని చెరువు కట్టపై రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో రూ.4 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రత్తిపాటి లాంఛనంగా ప్రారంభించారు. రోటరీ క్లబ్ సభ్యులు, స్థానికులతో కలిసి కాసేపు జిమ్ లో వ్యాయామం చేసిన అనంరతం ఆయన మాట్లాడారు. కొండవీడు ఘాట్ రోడ్డును జాతీయ రహదారికి అనుసంధానిస్తూ త్వరలోనే నూతన రోడ్డు మార్గం ఏర్పడనుందని ప్రత్తిపాటి చెప్పారు. కొత్త రహదారి నిర్మాణ వివరాలు, అంచనా వ్యయం సమాచారాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, తాను కేంద్ర మంత్రి గడ్కరీకి అందచేశామన్నారు. కేంద్రం నుంచి నిధులు, పరిపాలనా అనుమతి లభిస్తే, ముఖ్యమంత్రి ఎప్పటినుంచో నిర్మించాలనకుంటున్న చౌడవరం టన్నెల్ నిర్మాణం కూడా పూర్తవుతుందన్నారు. జాతీయ రహదారి నుంచి నేరుగా రోడ్డు అందుబాటులోకి వస్తే, కొండవీడు కోటకు పూర్వ వైభవం లభిస్తుందన్నారు. గతంలో యడ్లపాడు మండలంలో ఎక్కడా చూసినా రోడ్లు అధ్వాన్నంగా ఉండేవని, కూటమిప్రభుత్వం వచ్చాకే అన్నిరోడ్లను అద్దాల్లా తీర్చిదిద్దామన్నారు. రోటరీ క్లబ్ నిర్వాహకులతో పాటు.. గ్రామ నాయకులు వీరారెడ్డి తదితరుల కృషి వల్లే సొలస గ్రామస్తులకు మంచి వ్యాయామశాల అందుబాటులోకి వచ్చిందన్నారు. సీఎస్సార్ నిధులతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌ను కులమతాలు, పార్టీలకు అతీతంగా అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 27, 28 తేదీల్లో వర్చువల్ గా నిర్వహించే మహానాడుని అన్ని గ్రామాల ప్రజలు విజయవంతం చేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రోటరీ క్లబ్ గవర్నర్ డాక్టర్ ఎస్వి రామ్ ప్రసాద్, రోటరీ సభ్యులు వాసిరెడ్డి బాలకోటి రెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్, బోడె రామ సుబ్బారావు, చిలుకూరి శ్రీనివాసరావు, కళ్యాణ్, అడుసుమల్లి మోహన్ రావు, సాంబశివరావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రజల మనసుల్లో నాటుకుపోయేలా చేయండి : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మే 23, ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చినప్పటినుంచి చేసిన మంచి, సాధించిన ప్రగతిని ప్రజల మనసుల్లో నాటుకుపోయేలా చేయాలని, కేవలం రెండేళ్లలోనే రెండు దశాబ్దాల అభివృద్ధిని చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం రాష్ట్రానికి అందించిందనే సత్యం ప్రతి ఒక్కరికీ తెలియాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్ ఛార్జులు, టీడీపీ ప్రధాన నాయకులతో హైబ్రిడ్ మహానాడు విజయవంతంపై చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన ఆర్థిక సంక్షోభాన్ని గమనించి, ప్రధాని మోదీ సూచించిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి చెప్పారు. దేశ హితం కోసమే టీడీపీ అధినాయకత్వం త్వరలో నిర్వహించే మహానాడును వర్చువల్ గా నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఎలాంటి హంగులు, ఆర్భాటాలు లేకపోయినా.. మహానాడు నిర్వహణ ఉత్సాహానికి ఏమాత్రం తీసిపోని విధంగానే టీడీపీ శ్రేణులు ప్రజలకు తమ సందేశాన్ని అందించాలన్నారు. వర్చువల్ మహానాడు వీక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమానికి హాజరయ్యే టీడీపీ అభిమానులు, కార్యర్తలతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ప్రత్తిపాటి స్థానిక నాయకుల్ని ఆదేశించారు. రెండు రోజులకు సరిపడా వసతి, భోజన ఏర్పాట్లలో ఎలాంటి లోపం లేకుండా చూడాలన్నారు. పట్టణంతో పాటు.. మండల కేంద్రాలు, గ్రామ పార్టీ కార్యాలయాల వద్ద భారీ ఎల్ ఈడీ



స్క్రీన్స్ ఏర్పాటు చేసి, ప్రజలు మహానాడు వీక్షించేలా చూడాలన్నారు. టీడీపీ అధినేత. మన నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశం, లోకేశ్ ప్రసంగంపై ప్రజల అలోచనలు, అభిప్రాయాల్ని కేడర్ తెలుసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. సూపర్ 6 హామీల అమలుతోపాటు.. 23 నెలల్లో రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు. చంద్రబాబు, లోకేశ్ లు శ్రమించి తీసుకొచ్చిన జాతీయ అంతర్జాతీయ సంస్థలు. వాటివల్ల కలిగే ప్రయోజనాల్ని ప్రజలకు, ముఖ్యంగా యువతకు వివరించాల్సిన బాధ్యత క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జులపైనే ఉందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, క్లస్టర్ ఇంచార్జీలు, పట్టణ, మండల, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రజల దినచర్యగా మారాలి : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మే 23, ప్రభాతవార్త:** ప్రజల భాగస్వామ్యం, వారి బాధ్యతాయుత పనితీరుతోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన చిలకలూరిపేటలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో పాల్గొన్నారు. స్వయంగా చీపురు పట్టిన ప్రత్తిపాటి పుల్లారావు. స్థానిక నాయకులతో కలిసి రోడ్డు శుభ్రం చేశారు. అనంతరం ఒక కూడలిలో తాటిముంజలు అమ్ముతున్న చిన్నారులతో మాట్లాడి, ఎక్కడి నుంచి వచ్చారు. తాటికాయలు ఎక్కడ తెచ్చారు.. అన్నీ అమ్మితే ఎంత లాభం వస్తుందని వారిని ప్రశ్నించగా, పిల్లలు ఉత్సాహంగా ప్రత్తిపాటికి సమాధానమిచ్చారు. అనంతరం వారి వద్ద ముంజలు కొనుగోలు చేసి రుచిచూసిన ప్రత్తిపాటి బాగున్నాయని వారిని మెచ్చుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్ని ప్రజలు తమ సొంతపనులుగా భావించాలి అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ క్లీన్ స్వీప్ అయినా.. స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతాయన్నారు. ప్రభుత్వం వీధులు, పట్టణాలు, గ్రామాల శుభ్రతను ఒక ప్రాజెక్టులా నిర్వహిస్తోందని, అలాంటప్పుడు ప్రజలు ఇష్టానసారం వ్యవహరిస్తే ఉపయోగం ఏముంటుందని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో ప్రభుత్వం ఒక మంచి ఆశయంతో చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే, దానిని ప్రజలు తమ సొంత పనిగా భావించాలన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రజల దినచర్యలో భాగం కావాలన్న ప్రత్తిపాటి.. పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలే సుస్థిర అభివృద్ధికి అసలైన ప్రామాణికాలుగా నిలుస్తాయన్నారు. హరితాంధ్ర, స్వచ్ఛాంధ్ర అనేవి కేవలం నినాదాలు కావని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే గొప్ప కార్యక్రమాలని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన వ్యర్థాల నిర్వహణ, రీ సైక్లింగ్, హరితాంధ్ర కార్యక్రమాలతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మస్తాన్ వలి, బేరింగ్ మౌలాలి, తుపాకుల అప్పారావు , మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ సీఐ సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మహిళల భద్రత పై అవగాహన సదస్సు

**చిలకలూరిపేట, మే 23, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని శారద హైస్కూల్ లో మహిళల భద్రత అవగాహన సదస్సు ను చిలకలూరిపేట రూరల్ సీఐ బి. సుబ్బా నాయుడు, చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ డబ్ల్యు.ఎస్.ఐ కె. లేఖ ప్రియాంక ఆధ్వర్యంలో 11:20 గంటల నుంచి 11:55 గంటల వరకు నిర్వహించారు. చిలకలూరిపేట రూరల్ సీఐ మాట్లాడుతూ గృహహింస మరియు వరకట్నం వేధింపులు జరిగిన వెడల 181 నెంబరు కాల్ చేసి మీ సమస్యను తెలియపర్చాలి అని. . అత్యవసర సేవలు కొరకు 112 నెంబర్ కు కాల్ చేయాలని. మహిళా వేదింపులు మరియు అక్రమ రవాణా జరిగిన యడల 1091 కు కాల్ చేయాలని , పిల్లల మీద లైగిక వేదింపులు జరిగిన యడల 1098 నెంబరు కు కాల్ చేయాలని. సైబర్ నేరము జరిగిన యడల 1030 నెంబరు గల ఫోన్ చేయాలి అని. గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి బాలికలకు తెలియజేశారు.. అదేవిధంగా రోడ్డు ప్రమాదల గురించి కూడా తెలియపర్చినారు. ఈ కార్యక్రమములో సుమారుగా 60 మంది టొబాకో కంపెనీలో పని చేసే మహిళలు పాల్గొన్నారు.



# వైకాపా కార్యకర్తల జోలికి వస్తే భవిష్యత్తులో ఎవరిని వదిలిపెట్టం : డాక్టర్ గోపిరెడ్డి

**రొంపిచర్ల,మే 23 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలం తురుమెళ్ళ గ్రామంలో పాలెపోగు జయరావు, జయమ్మ దంపతులకు చెందిన పది ఎకరాల గడ్డివామును నిన్న సాయంత్రం ఐదు గంటలకు అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు మరియ బాబు తగలబెట్టడం జరిగిందనీ వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. శనివారం సంఘటన స్థలాన్ని సందర్శించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఈ ఘటనలో సుమారు లక్ష రూపాయల విలువగల వరిగడ్డి దగ్ధమైందని, సగం వాము తగలబడేదాకా మరియబాబు అక్కడే ఉన్నాడని ,వారించిన గ్రామస్తురాలిని నిన్ను కూడా గడ్డివాములో వేసి తగలబెడతానని బెదిరించాడ న్నారు. పశువులు తినే మేతను ఈ రకంగా తగలబెట్టడం అమానుషమని, ఇటువంటి వారిని పోలీసులు తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మేము ఎటువంటి పరిస్థితుల్లోనూ ఇటువంటి వారిని వదిలిపెట్టడం జరగదని హెచ్చరించారు. పోలీసులు తక్షణమే స్పందించి మరియబాబును అరెస్ట్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నష్టపోయిన పాలె పోగు జయరావు , జయమ్మ దంపతులకు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండలం నాయకులు ,తురుమెళ్ళ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సుబ్బారెడ్డి చిత్ర పటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

**రొంపిచర్ల, మే 23 ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విశ్రాంత విఆర్ఓ పడాల సుబ్బారెడ్డి (మునసబు)దశదిన కర్మ కార్యక్రమం శనివారం మండల కేంద్రమైన రొంపిచర్లలో జరిగింది. ఆయన స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి అంబటి రాంబాబు పాల్గొని విశ్రాంత విఆర్ఓ సుబ్బారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుమారుడు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి, గురజాల నియోజక వర్గ వైసిపి పరిశీలకులు పడాల శివారెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విఆర్ఓగా, మునసబుగా రెవెన్యూ శాఖకు, రైతులకు, ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన మృతి రెవెన్యూ శాఖకే కాకుండా రైతాంగానికి తీరని లోటని పేర్కొన్నారు. అదే విధంగా పలువురు వైసీపీ, టిడిపి, సిపిఐ,సిపియం నాయకులు, రైతులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి పడాల చక్రారెడ్డి, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు అన్నెం పున్నారెడ్డి, మాజీ ఎంపిపి టి. మంగమ్మ,కుమ్మరి శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు టి. అంజయ్య, వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు చపారపు గోపాలరెడ్డి, వైసిపి మండల కార్యదర్శి కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి,మార్కట్ యార్డు మాజీ చైర్మన్లు పచ్చవ రవీంద్రాబాబు,బత్తుల రామకృష్ణ, మాజీ సర్పంచ్ గెల్లి చినకోటిరెడ్డి, పలువురు వైసీపీ, టిడిపి నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# నిరాధార,పునరావృత పి.జి.ఆర్.ఎస్ అర్జీలను నిలువరించండి

**నరసరావుపేట టౌన్, మే 23 ప్రభాతవార్త ::** గ్రీవెన్స్ లో అర్జీ దారులు కొందరు వారు చేస్తున్న తప్పులలోనుండి బయట పడి వారి పైన జరుగుతున్న ప్రభుత్వ విచారణను ప్రక్కదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులుఆరోపించారు. ఆదివారం సమావేశంలో మాట్లాడారు . ప్రభుత్వ అధికారులకు అనవసర పనిభారంకల్పిస్తున్నారని, అందువలన పి.జి.ఆర్.ఎస్ అర్జీ లను నిశితంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నా రు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా శాఖ జిల్లా కలెక్టర్ కు ఈ మేరకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా వారు జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రం లో పలు అంశాలను ప్రస్తావించారు. కొంతమంది అర్జీ దారులు ఒకే విషయం పై పలు మార్లు కంటెంట్ ను కొంచెం మార్చి పిటిషన్ ను దాఖాలు చేసి అర్జీ ని పునరావృతం చేస్తున్నారని వివరించారు. జిల్లా కోర్ట్ లేదా హై కోర్ట్ పరిధి లో ఉండి విచారణ జరుగుతున్నప్పటికి ని వారు ఆ విషయాన్ని చెప్పకుండా అర్జీ లు పెడుతున్నారని తెలిపారు. కొంతమంది అర్జీ దారుల పై నిధుల దుర్వినియోగం, అవినీతి, మోసం, రికార్డు లు తారుమారు వంటి తీవ్రమైన అభియోగాలు ఉండి ప్రభుత్వ విచారణ జరుగుతుంటే వారు పి.జి.ఆర్.ఎస్ ద్వారా విచారణ ప్రక్క దోవ పట్టించే ప్రయత్నలు చేస్తున్నారని పేర్కొన్నారు.,సదరు అర్జీ దారుల ను సమస్య పరిష్కార నిమిత్తం ప్రభుత్వ ఎంక్వయిరీ అధికారి నోటీసు ఇచ్చి పిలువగా వారు సరియైన వివరాలు, ధ్రువీకరణ పత్రాలు, ఆధారాలు సమర్పించడం లేదన్నారు. అనవరమైన అర్జీ లను విచారణ చేయడానికి ఉద్యోగులు వృధా ప్రయాసకు గురి అవుతున్నారని అందువల్లనే సమస్యను జిల్లా కలెక్టర్ గారి దృష్టి కి తీసుకెళ్లామని పల్నాడు జిల్లా ఏ పి జి ఇ ఎ అధ్యక్షుడు స్వర్ణ చిన రామిరెడ్డి అన్నారు. ఈ సమావేశం లో సంఘ జిల్లా కార్యదర్శి చుక్కా. వెంకటేశ్వర్లు, జాయింట్ కార్యదర్శి షేక్. బాజీ,నరసరావుపేట తాలూకా అధ్యక్షులు యం. ఫ్లోరెన్స్, కార్యదర్శి జి.వందనం బాబు,రేణుక, మాధవీ లత, లక్ష్మి జ్యోతి, కుంచాల. శ్రీనివాసరావు,కె. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# వినేశ్ కుస్తీకి గ్రీన్ సిగ్నల్

## ఢిల్లీ హైకోర్టులో ఊరట



**న్యూఢిల్లీ:** భారత రెజ్లింగ్ సమాఖ్యతో కుస్తీపట్లలో వినేశ్ ఫోగట్ విజయం సాధించింది. ఢిల్లీ హైకోర్టులో ఆమెకు ఊరట లభించింది. ఆసియా క్రీడల సెలెక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనేందుకు న్యాయస్థానం రూట్ క్లియర్ చేసింది. ప్రధాన న్యాయమూర్తి డి.కె. ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కరియాలతో కూడిన ద్విసభ్య బెంచ్.. వినేశ్‌ను ఆసియా క్రీడల ట్రయల్స్‌లో పాల్గొనేందుకు అనుమతించింది. కుస్తీ గోదాలోకి తిరిగి రీఎంట్రీ ఇవ్వాలనుకున్న వినేశ్ ఫోగట్... యూపీలోని గోండాలో జరిగిన జాతీయ ఓపెన్ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొనేందుకు రెడీ అయింది. పోటీల కోసం యూపీకి సైతం వెళ్లింది. అయితే రెజ్లింగ్ సమాఖ్య వినేష్‌ను అడ్డుకుంది. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో డిస్క్వాలిఫై అయిన వినేష్... రెజ్లింగ్ సమాఖ్య విధివిధానాలను పాటించలేదని నేపాన్ని నెగ్గి ఆమెపై వేటు వేసింది. దీని వెనక రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషన్ ఉన్నాడని ఆరోపించిన వినేశ్‌కు మద్దతుగా పలువురు మాజీ రెజ్లర్లు నిలిచారు.

**రెజ్లింగ్ సమాఖ్యకు చెంపదెబ్బ**

రెజ్లింగ్ సమాఖ్య తీరుపై ఢిల్లీ హైకోర్టును వినేశ్ ఫోగట్ ఆశ్రయించింది. దీనిపై ప్రధాన న్యాయమూర్తి డి.కె. ఉపాధ్యాయ, జస్టిస్ తేజస్ కరియాలతో కూడిన ద్విసభ్య బెంచ్ ముందు వాదనలు జరిగాయి. తల్లైన రెజ్లర్ల విషయంలో డబ్ల్యూఎఫ్ఐ నిబంధనలు అనుచితంగా ఉన్నాయని పేర్కొన్న ధర్మాసనం వినేశ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ తీర్పునిచ్చింది.ఎంపిక ప్రక్రియను వీడియో రికార్డు చేయాలని రెజ్లింగ్ సమాఖ్యను కోర్టు ఆదేశించింది. భారత స్పోర్ట్స్ అథారిటీ, భారత ఒలంపిక్ సంఘానికి చెందిన స్వతంత్ర ప్రతినిధులు ట్రయల్స్‌ను పర్యవేక్షించాలని పేర్కొంది. మే 30, 31 తేదీల్లో ఆసియా క్రీడల సెలెక్షన్ ట్రయల్స్ జరుగనున్నాయి. ఆసియా క్రీడలతో పునరాగనం చేయాలనుకున్న వినేశ్ ఫోగాట్ కల నిజమవ్వనుంది.

**ఫోగట్ కుస్తీమే సవాల్**

మహిళా రెజ్లింగ్‌కు పేరు తెచ్చిన వినేశ్ ఫోగట్...రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్ మెడలిస్ట్. ఆసియా క్రీడల్లో స్వర్ణం, సిల్వర్ మెడల్స్.. కామన్‌వెల్త్ క్రీడల్లో మూడు స్వర్ణాలు, ఏషియన్ ఛాంపియన్ షిప్‌లో మెడల్స్‌తో మెరిశారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో ఏకంగా ఫైనల్ చేరింది. అయితే ఫైనల్‌కు ముందు నిర్వహించిన వెయిట్‌లో వంద గ్రాములు ఎక్కువగా ఉందని వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటు పడింది. దీన్ని ఛాలెంజ్ చేసిన ఫోగట్... అదే ఏడాది అగస్టులో రెజ్లింగ్‌కు గుడ్‌బై చెప్పింది. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి 2024లో హర్యానాలోని జులానా నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2023లో డబ్ల్యూఎఫ్ఐ అప్పటి అధ్యక్షుడు భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలపై మహిళారెజర్లకు మద్దతుగా ఫోగట్ నిలిచింది.

# వైభవ్‌పైనే ఫోకస్

## నాలుగో బెర్త్ కోసం ముంబైతో రాజస్థాన్ కీలక పోరు

*ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నేడు రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. వాంఖడే స్టేడియం వేదికగా జరిగే తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ తలపడనుండగా.. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పోటీ పడతాయి. ప్లే ఆఫ్‌లోని నాలుగో బెర్త్ ఎవరిదన్నది ఈ మ్యాచ్‌లు తేల్చనున్నాయి. రాజస్థాన్, ముంబై మ్యాచ్‌తో ఇది తేలనుంది. దీంతో ఈ మ్యాచ్ తీవ్ర ఆసక్తి రేపుతున్నా... అందరి చూపు 15 ఏళ్ల కుర్రాడి పైనే.*



**ముంబై:** రాజస్థాన్ రాయల్స్ నాలుగో బెర్త్ అందుకుంటుందా? లేదా? అన్నది ముంబై ఇండియన్స్ తేల్చనుంది. ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించిన ముంబై... సొంతగడ్డపై రాజస్థాన్‌రాయల్స్‌తో తలపడనుంది. ఈమ్యాచ్ గెలుపు ఓటములు ముంబైకు నామమాత్రమే. అదే రాజస్థాన్‌కు వస్తే ఈ మ్యాచ్‌లో గెలిస్తే 16 పాయింట్లతో నాలుగో జట్టుగా ముందంజ వేస్తుంది. లేదంటే కోల్‌కతా నైట్‌రైడర్స్-ఢిల్లీ మ్యాచ్ డిసైడ్ చేస్తుంది.

ఐపీఎల్ మొదటి దశ లీగ్ స్టేజ్‌లో చక్కని విజయాలు అందుకున్న రాజస్థాన్ రాయల్స్ వరుసగా హ్యాట్రిక్ ఓటములతో ప్లే ఆఫ్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. తప్పక గెలవాల్సిన లక్నోను ఓడించి రేసులో నిలిచింది. లక్నో ఉంచిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని కూడా రాజస్థాన్ అలవోకగా చేధించింది. ఈ క్రెడిట్ వైభవ్ సూర్యవంశీకే దక్కుతుంది. దీంతో మరోసారి వైభవ్ గెలిపిస్తాడన్న ధీమా రాజస్థాన్ ఫ్యాన్స్‌లో ఉంది.

రాజస్థాన్ బ్యాటింగ్‌కు ప్రధాన బలం ఓపెనర్లు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీలే. వీరు క్రీజ్‌లో ఓ పది ఓవర్లు ఉన్నా రాయల్స్‌కు తిరుగుండదు. గత మ్యాచ్‌లో స్వభావానికి భిన్నంగా వైభవ్ క్రీజ్‌లో నిలిచేందుకు ప్రాధాన్యత ఇచ్చాడు. ఈ ఆలోచన దొరణే బిగ్ ఇన్నింగ్స్ ఆడేందుకు ఉపయోగపడింది. ముంబైపై మ్యాచ్‌లోనూ వైభవ్ క్రీజ్‌లో నిలబడితే ముంబై బౌలర్లకు చుక్కలే. ఇక యశస్వి జైస్వాల్, ధృవ్ జురెల్ మరోసారి బ్యాటింగ్‌లో మెరవాల్సి ఉంటుంది. రియాన్ పరాగ్ చక్కని ఫామ్‌లో ఉండడం, సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అనుభవం ప్లస్ కానుంది. ఇక అర్చర్ రూపంలో ఆరంభంలోనే వికెట్లు తీయగల బౌలర్ ఉన్నాడు. అతనికి తోడు పెరేరా, సందీప్, యష్ రాజ్...ప్రత్యర్థి జట్టును కట్టడిచేయాల్సి ఉంటుంది. గత మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై 27 పరుగుల తేడాతో నెగ్గిన రాజస్థాన్ రాయల్స్.. దాన్ని రిపీట్ చేసి ప్లే ఆఫ్‌లో ప్రవేశించడంపై ఫోకస్ పెట్టింది.

**హెడ్ టు హెడ్**

ఇరు జట్లలో ముంబై ఇండియన్స్‌దే కాస్తంత పైచేయి. 32 మ్యాచ్‌ల్లో తలపడగా ముంబై 16 మ్యాచ్‌ల్లో, రాజస్థాన్ 15 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. అయితే వాంఖడేలో తలపడ్డ గత 9 మ్యాచ్‌ల్లో అయిదింటిలో రాజస్థాన్ రాయల్స్ విజయం సాధించింది.

**రాజస్థాన్ రాయల్స్:** యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధృవ్ జురెల్, రియాగ్ పరాగ్(కెప్టెన్), ఫెరీరా, రవీంద్ర జడేజా,రవి సింగ్, జోఫ్రా అర్చర్, యష్ రాజ్, మఫాకా, సందీప్ శర్మ, నండ్రే బర్గర్

**ముంబై ఇండియన్స్:** ర్యాన్ రికల్టన్, రోహిత్ శర్మ, నమన్ ధీర్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, విల్ జాక్స్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్, జస్‌ప్రీత్ బుమ్రా, ఘజన్‌ఫర్, షార్దుల్ ఠాకూర్

# పంజాబ్ నెగ్గింది.. రాయల్స్ ఓడితేనే ఛాన్స్?

లక్నో: తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జోరు చూపింది. లక్నో సూపర్ జెయింట్స్‌ను దాని సొంతగడ్డపై ఏడు వికెట్ల తేడాతో ఓడించింది. ఈ విజయంతో పంజాబ్ పాయింట్ల సంఖ్య 15కు చేరింది. అయినా ప్లే ఆఫ్ బెర్త్ కోసం రాజస్థాన్-ముంబై మ్యాచ్ ఫలితం కోసం వెయిట్ చేయాల్సిన పరిస్థితి. రాజస్థాన్ రాయల్స్ గెలిస్తే మాత్రం పంజాబ్ ప్లే ఆఫ్‌కు ముందే నిష్క్రమిస్తుంది.

197 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్‌ను ఆరంభంలోనే షమీ బెంబేలెత్తించాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే ప్రియాన్ష్ ఆర్యను డకౌట్‌గా, రెండో ఓవర్లో కూపర్ కొన్నోలీ(18)ని క్లీన బౌల్డ్‌గా అవుట్‌చేశాడు. 22 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన పంజాబ్‌ను మరో ఓపెనర్ ప్రభ్ సిమ్రాన్ సింగ్(39 బంతుల్లో 69; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు)తో కలిసి కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(51 బంతుల్లో 101 నాటౌట్; 11 ఫోర్లు, 5 సిక్స్‌లు) గెలుపు దిశగా నడిపించాడు. ఇద్దరూ లక్నో బౌలర్లపై విరుచుకు పడుతూ మూడో వికెట్‌కు 140 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించారు. ప్రభు సిమ్రాన్‌ను అర్జున్ అవుట్ చేయగా, శ్రేయాస్ చివరి వరకు క్రీజ్ లో నిలిచాడు. దీంతో పంజాబ్ 18 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి గెలుపందుకుంది.




అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన లక్నోకు పవర్‌ప్లేలోనే పంజాబ్ బౌలర్లు గట్టి షాక్ ఇచ్చారు. తొలి మ్యాచ్ ఆడుతున్న అర్షిన్ కులకర్ణి డకౌట్ కాగా, నికోలస్ పూరన్(2) మరోసారి నిరాశపరిచాడు. దీంతో 20 రన్స్‌కే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.కష్టాల్లో ఉన్న జట్టును ఆయుష్ బదోనీ తన మెరుపు బ్యాటింగ్‌తో ఆదుకున్నాడు. ముఖ్యంగా మార్కో జాన్సెన్ వేసిన పవర్‌ప్లే ఆఖరి ఓవర్లో 4, 6, 6, 2, 4 లతో ఏకంగా 24 పరుగులు సాధించాడు. కేవలం 18 బంతుల్లోనే 43 రన్స్ చేసిన బదోనీని చాహల్ కంగుతినిపించాడు.మరో ఎండ్‌లో ఓపెనర్ జోస్ ఇంగ్లిస్ పంజాబ్ బౌలర్లను వణికించాడు. నలు మూలలా షాట్లు ఆడుతూ కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 72 పరుగులు చేశాడు. చివర్లో వచ్చిన ఇంపాక్ట్ ప్లేయర్ అబ్దుల్ సమద్ బౌండరీలతో విరుచుకుపడటంతో లక్నో 20 ఓవర్లలో 196 రన్స్ చేసింది.




# ఎట్టకేలకు అర్జున్ తెండూల్కర్ షో

**లక్నో:** క్రికెట్ దిగ్గజం సచిన్ తెండూల్కర్ తనయుడు అర్జున్ తెండూల్కర్‌కు ఎట్టకేలకు ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆడడమే కాక అదరగొట్టాడు. లెఫ్టార్మ్ పేసర్ అయిన అర్జున్ పూర్తి కోటా 4 ఓవర్లు వేశాడు. 9 ఎకానమీతో 36 పరుగులిచ్చి ఓ వికెట్ పడగొట్టాడు. చివరి మ్యాచ్‌లో లక్నో తుది జట్టులోకి వచ్చిన అర్జున్ బ్యాటింగ్ లో 5 బంతులు ఎదుర్కొని 5 పరుగులు చేశాడు. ఆతర్వాత బౌలింగ్‌లో సత్తా చాటాడు. తొలి ఓవర్ మొదటి రెండు బంతులను డాట్స్ చేసిన అర్జున్... ఆ ఓవర్లో నాలుగు సింగిల్స్ మాత్రమే ఇచ్చి ఆకట్టుకున్నాడు. రెండో ఓవర్‌లో లయ తప్పి మాత్రం 15 పరుగులిచ్చినా.. మూడో ఓవర్లో జోరు మీదున్న ప్రభుసిమ్రాన్‌ను అద్భుత బంతితో ఎల్బీగా అవుట్ చేశాడు.

అర్జున్ తెండూల్కర్‌కు ఈ సీజన్‌లో ఇదే తొలి మ్యాచ్. కాగా ఇప్పటివరకు 6 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడాడు. మొత్తంగా 4 వికెట్లు తీశాడు. 2021 ఐపీఎల్ వేలంలో అర్జున్‌ను ముంబై ఇండియన్స్ 20 లక్షల బేస్ ధరకు దక్కించుకుంది. 2022లో 30 లక్షలకు ముంబై రిటేన్ చేసుకుంది. 2023 సీజన్‌లో కోల్‌కతాపై తొలి మ్యాచ్ ఆడే అవకాశం దక్కింది.సన్‌రైజర్స్‌పై తొలివికెట్ సాధించి జట్టు విజయంలో కీ రోల్ పోషించాడు. 2024 సీజన్‌లో ఒకే ఒక మ్యాచ్ ఆడాడు. 2025లో లక్నో సూపర్ జెయింట్స్‌కు మారినా ఈ సీజన్‌లో కానీ అర్జున్‌కు ఆడే అవకాశం రాలేదు.

# 75వేల మద్దతు స్థాయిని బ్రేక్ చేసిన బిట్‌కాయిన్

**న్యూఢిల్లీ, మే 23:** క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో బిట్‌కాయిన్ అత్యంత కీలకమైన 75వేల మద్దతు స్థాయిని శనివారం బ్రేక్ చేసింది. అంతర్జాతీయ క్రిప్టో మార్కెట్ మానిటరింగ్ సంస్థ ట్రేడింగ్ వ్యూ లైవ్ చార్ట్ ఆధారాల ప్రకారం బిట్‌కాయిన్ ప్రస్తుతం 74,678 వద్ద ట్రేడవుతోంది. ఇటీవలి కాలంలో సాధించిన గరిష్ఠ స్థాయిల నుంచి ఇది ఒక గమనించదగ్గ పతనంగా అంచనావేస్తున్నారు. గడచిన రోజులుగా బిట్‌కాయిన్ 77,000 నుంచి 78,000 రేంజ్‌లో గట్టి పట్టు సాధించడానికి ప్రయత్నించింది.మార్కెట్లో కొనుగోళ్ల మద్దతు గట్టిగానే కనిపించింది. శనివారం మాత్రం భారీ పతనం చవిచూసింది. ఈ మధ్యాహ్నం తర్వాత మార్కెట్ సెంటిమెంట్ ఒక్కసారిగా మారిపోయింది. 76,500 స్థాయిల వద్ద ఉన్న సపోర్ట్‌ను బ్రేక్ చేస్తూ ధర నేరుగా 74,250 వరకు పడిపోయింది. ప్రస్తుతం అక్కడ నుంచి స్వల్పంగా కోలుకుని 74,678 వద్ద కొనసాగుతోంది. గ్లోబల్ ఫైనాన్షియల్ మార్కెట్లలో నెలకొన్న అనిశ్చితి మధ్య బిట్‌కాయిన్ ఒడుదొడుకులను ఎదుర్కొంటోంది.ఈ తాజా పతనానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి.



అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు. పెద్ద పెద్ద సంస్థలు, ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల వ్యూహాలను మార్చుకోవడం. ఇటీవలి కాలంలో బిట్‌కాయిన్ దిగువ స్థాయిల నుంచి భారీగా పుంజుకోవడంతో, ట్రేడర్లు ఈ స్థాయిలో లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వంటి కారణాలను చెప్పుకొస్తున్నారు.సాధారణంగా బిట్‌కాయిన్ పతనమైతే దాని ప్రభావం మొత్తం క్రిప్టో మార్కెట్‌పై పడుతుంది. లైవ్ వాచ్‌లిస్ట్ డేటా ప్రకారం బిట్‌కాయిన్ పతనం కారణంగా ఇథీరియం మైనస్ రేంజ్‌లోకి వెళ్లగా, మిగిలిన ప్రధాన ఆల్ట్‌కాయిన్స్ కూడా తీవ్ర విక్రయాల ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. దీనివల్ల గ్లోబల్ క్రిప్టో మార్కెట్ క్యాపిటలైజేషన్ కూడా కొంత మేర కుంచించుకుపోయింది.

ప్రస్తుత మార్కెట్ సెంటిమెంట్ కాస్త ప్రతికూలంగా ఉన్నప్పటికీ, సుదీర్ఘ కాలంలో డిజిటల్ అసెట్ గా బిట్‌కాయిన్‌కు ఉన్న క్రేజ్ కొనసాగుతుందని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. స్వల్పకాలిక ట్రేడర్లు మార్కెట్ స్థిరీకరణ కోసం వేచి చూడాలని, ఇటువంటి సమయంలో ఎలాంటి భావోద్వేగ లేదా తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, రిస్క్ మేనేజ్‌మెంట్‌ను కఠినంగా పాటించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# మైక్రోసాఫ్ట్‌ను వీడుతున్న మెహదీ



**శాన్‌ఫ్రాన్సిస్కో, మే 23:** ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌లో 35 ఏళ్లుగా పనిచేస్తున్న కీలక నిపుణుడు, కన్స్యూమర్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ యూసఫ్ మెహదీ తన పదవి నుంచి వైదొలుగుతున్నారు. ఉద్యోగులకు పంపిన ఒక అంతర్గత మెమోలో ఆయన తన నిర్ణయం వెల్లడించారు. మైక్రోసాఫ్ట్ చరిత్రలో అత్యంత సుదీర్ఘకాలం పని చేసిన వారిలో మెహదీ ఒకరు. వచ్చే ఏడాది జూన్ వరకు, మైక్రోసాఫ్ట్ తదుపరి ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు ఆయన కంపెనీలో కొనసాగుతారు. ఈ సమయంలో ఏఐ ఆధారిత ఏజెంట్ల కోసం విండోస్‌ను పునర్ నిర్వచించడం, మైక్రోసాఫ్ట్ 365 వృద్ధి, వన్ కోపైలట్ విజన్‌ను ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారిస్తానని తెలిపారు. సున్నితమైన మార్పు ప్రక్రియ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇంటర్న్‌గా ప్రస్థానం మొదలుపెట్టిన మెహదీ మైక్రోసాఫ్ట్ చరిత్రలో అనేక కీలక భాగమయ్యారు.విండోస్ 95, సెర్చ్ ఇంజిన్ బింగ్, ఎక్స్‌బాక్స్ వన్, విండోస్ 10, ఇటీవలి కోపైలట్ ప్లస్ పీసీల ఆవిష్కరణలలో ఆయన కీలకపాత్ర పోషించారు. మైక్రోసాఫ్ట్‌లో 35 ఏళ్ల అసాధరణ ప్రయాణం తర్వాత నా తదుపరి సాహసయాత్రను ప్రారంభించడానికి ఇదే సరైన సమయమని నిర్ణయించుకున్నట్లు మెహదీ తన మెమోలో పేర్కొన్నారు. సీఈఓ సత్య నాదెళ్ల నేతృత్వంలో మైక్రోసాఫ్ట్ ఏఐపై భారీగా దృష్టి సారిస్తున్న తరుణంలో జరుగుతున్న నాయకత్వ మార్పులలో భాగంగానే యూసఫ్ మెహదీ నిష్క్రమణను విశ్లేషకులు చూస్తున్నారు.




## సెంట్రల్ బ్యాంకులో ఆఫర్ ఫర్ సేల్

# 8శాతం వాటా విక్రయం

**న్యూఢిల్లీ, మే 23:** లాభదాయకతలేని ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకుల్లో వాటాలను తగ్గించుకునేప్రక్రియను కేంద్రం వేగవంతంచేసింది.ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒకటైన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కూడా ఆఫర్ ఫర్‌సేల్ పద్ధతిలో వాటాల్ని అమ్మేస్తుంది. శుక్రవారం రోజే నాన్ రిటైల్ ఇన్వెస్టర్లకు అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే ఇక్కడ ఇన్వెస్టర్ల నుంచి ఊహించని స్థాయిలో అదిరిపోయే రెస్పాన్స్ వస్తుండటంతో అదనంగా వాటా విక్రయించేందుకు సిద్ధమైంది. ముందుగా 4శాతం వాటానే విక్రయించాలని నిర్ణయించి మరో 4శాతం గ్రీన్ షూ ఆప్షన్ లేదా ఓవర్ సబ్‌స్క్రిప్షన్ ఆప్షన్ కింద ఉంచింది.ఇప్పుడు మంచిరెస్పాన్స్ లభించగా మిగతా 4శాతం వాటాను కూడా ఓఎఫ్ఎస్ కింద అంటే మొత్తం 8శాతం వాటాలను ఆఫర్‌ఫర్‌సేల్‌కింద విక్రయిస్తోంది. నాన్ రిటైల్ ఇన్వెస్టర్లకు షేర్లను విక్రయించేందుకు ఓఎఫ్ఎస్ ప్రక్రియ చేపట్టింది. ఇక్కడ మొత్తంగా 32.58 కోట్ల షేర్లను రిజర్వ్ చేయగా ఇలా అందుబాటులో ఉన్న షేర్లు 2 రెట్లకు మించి రెస్పాన్స్ వచ్చింది. మొత్తం 76.86 కోట్ల షేర్లకు బిడ్స్ దాఖలయ్యాయి. ముందురోజు క్లోజింగ్ ధర రూ. 33.92 తో చూస్తే చాలా తక్కువ ధరకే రూ. 31 నే ఫ్లోర్ ధరగా నిర్ణయించింది.మార్కెట్లో ఉన్న ధర కంటే కాస్త తక్కువకే షేర్లను కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పిస్తోంది. వారాంతంలో మాత్రం షేరు ధర దాదాపు 8 శాతం తగ్గి రూ. 31.22 వద్ద స్థిరపడింది.ఈనెల 25 రెగ్యులర్ ఇన్వెస్టర్లు లేదా రిటైల్ ఇన్వెస్టర్లకు ఓఎఫ్ఎస్ అందుబాటులో ఉంటుంది.సోమవారం రోజు షేర్లకు బిడ్స్ దాఖలు చేసేందుకు వీలుంటుంది. ముందుగా 4 శాతం వాటా 36.20 కోట్ల షేర్లు అందుబాటులో ఉంచగా, ఇప్పుడు మరో 4శాతం అంటే మొత్తంగా 72.41కోట్ల షేర్లను అందుబాటులోకి తెచ్చింది.

# పెట్టుబడులకు లాంగ్‌టర్మ్ ఫండ్స్ మేలు

**ముంబయి, మే 23:**పెట్టుబడులకోసం స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రియల్ ఎస్టేట్, గోల్డ్, ఆర్బీఐ సేవింగ్స్ బాండ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉంటాయి. బ్యాంక్ ఎఫ్‌డీలు, పోస్టాఫీస్ పథకాలు వంటివి రిస్క్ లేకుండానే మంచి రిటర్న్లు ఇస్తాయి. గోల్డ్, రియల్ ఎస్టేట్ వంటివి అనిశ్చితిలో ఉంటాయి. రిటర్న్లు నిలకడగా ఉండవు. వీటికి ప్రత్యామ్నాయంగా స్టాక్ మార్కెట్లు, మ్యూచువల్ ఫండ్లు ఉన్నాయి. ఇక్కడ పెట్టుబడులు పెట్టే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. రిస్క్ ఫ్యాక్టర్ ఎక్కువగానే ఉంటుంది. దానికి తగ్గట్లుగానే రాబడి కూడా ఆకర్షణీయంగా ఉంటుంది. ఇక్కడ చాలా వరకు లాంగ్ రన్ పెట్టుబడుల కోసమైతేనే ఇన్వెస్ట్ చేయడం మంచిది. స్వల్ప కాలంలో రిస్క్ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఇప్పుడు మే నెలలో పెట్టుబడులు పెట్టేందుకు టాప్ మ్యూచువల్ ఫండ్స్ కొన్ని మార్కెట్‌కు వచ్చాయి. వీటి పెర్ఫామెన్స్ తెలుసుకునేందుకు ఇన్వెస్టర్లు మూడేళ్ల రాబడుల్ని ప్రాతిపదికగా తీసుకుంటారు.

యాక్సిస్ స్మాల్ క్యాప్ ఫండ్ 2013 నవంబరులో లాంఛ్ అయింది. గత మూడేళ్ల వ్యవధిలో ఇక్కడ సగటున వార్షిక ప్రాతిపదికన 24.5 శాతం రిటర్న్లు అందించింది. 2009 డిసెంబరులో లాంఛ్ అయిన ఎస్బీఐ స్మాల్ క్యాప్ ఫండ్ సగటున వార్షిక ప్రాతిపదికన 23.4 శాతం రాబడి అందించింది. కోటక్ స్మాల్ క్యాప్ ఫండ్ చూస్తే సగటున గత మూడేళ్లలో వార్షికంగా 25.1 శాతం రాబడి ఇచ్చింది. నిప్పన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ వార్షిక ప్రాతిపదికన సగటున 31.6 శాతం రాబడి అందించింది.







# టిసిఎస్ కొత్త విధానంపై ఉద్యోగుల్లో ఆందోళన

**ముంబయి, మే 23:** వరస లేఆఫ్స్‌తో టెక్ రంగంలో తీవ్రస్థాయి అనిశ్చితి నెలకొంది. ప్రస్తుతం దేశంలో అతిపెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నిర్ణయం ఉద్యోగుల్లో ఆందోళన పెంచుతోంది. వేరియబెల్ పే విధానాన్ని మార్చి, ఆఫీస్ హాజరుతో లింక్ చేయడంపై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.6లక్షల మంది ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతోంది.ఇప్పటి వరకు వేరియబుల్ పే రూపంలో నెలవారీగా లేదా క్వార్టర్లీ వారీగా అందుతున్న మొత్తాన్ని ఇప్పటి నుంచి మంత్లీ పర్ఫామెన్స్ పేగా మార్చారు. దీంతో ఉద్యోగులు ఆఫీస్ హాజరు, ప్రాజెక్ట్ డిప్లాయ్‌మెంట్ ఆధారంగా నిర్ణయించనున్నారు. దీని కారణంగా ఆఫీస్ తక్కువగా వచ్చే ఉద్యోగులకు టేక్‌హోమ్ సాలరీ తగ్గే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు, ఈ ఏడాది టీసీఎస్ సాధారణంగా 5 శాతం నుంచి 8 శాతం వరకు జీతాలను పెంచినట్లు సమాచారం. మంచి పనితీరు కనబరిచిన ఉద్యోగులకు ఎప్లస్ కేటగిరీలో చేర్చి, 10 శాతం నుంచి 13 శాతం వరకు పెంచినట్లు తెలుస్తోంది. తక్కువ రేటింగ్ పొందిన వారికి కేవలం 2 శాతం నుంచి 3 శాతం వరకు మాత్రమే పెరిగినట్లు తెలుస్తోంది.




## రూ.2 వాటా రూ.250కి కొనుగోలు

# విప్రో బైబాక్ తేదీ ఖరారు

**బెంగళూరు, మే 23:** దేశంలోని అతిపెద్ద ఐటీ సంస్థ విప్రో ఇటీవల ఏప్రిల్‌లో 2025-26 ఆర్థిక సంవత్సరం క్యూ4 ఫలితాల్ని ప్రకటన సందర్భంలోనే షేర్ హోల్డర్లకు ఒక బంపర్ ఆఫర్ ప్రకటించింది. రూ.15 వేల కోట్ల విలువైన షేర్ బైబ్యాక్ ఆఫర్ చేయగా ఇప్పుడు దీనికి రికార్డ్ డేట్ ప్రకటించింది. 2026, జూన్ 5 ను రికార్డ్ డేట్‌గా నిర్ణయించింది. ఆతేదీ లోపు విప్రో షేర్లను కలిగి ఉంటే షేర్ బైబ్యాక్‌కు అర్హత సాధిస్తారు. విప్రో షేర్లను ఆ తేదీ లోపు కొనుగోలు చేసి డీమ్యాట్ ఖాతాలో ఉంచుకుంటే బైబ్యాక్‌కు అర్హత సాధిస్తారు. అర్హులైన షేర్ హోల్డర్లు ఇందులో టెండర్ ఆఫర్ ద్వారా పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఈ మేరకు రికార్డు తేదీ గురించి స్టాక్ ఎక్స్చేంజీలకు విప్రో సమాచారం అందించింది. రూ. 2 ఫేస్ వాల్యూ (ముఖ విలువ) కలిగిన ఒక్కో షేరును రూ. 250 చొప్పున తిరిగి కొనుగోలు చేయనున్నట్లు ప్రకటించింది. మొత్తం 60 కోట్ల షేర్లను టెండర్ ఆఫర్ ప్రాసెస్ ద్వారా విప్రోనే తిరిగి షేర్ హోల్డర్ల దగ్గరి నుంచి కొనుగోలు చేస్తుంది.

విప్రో షేరు ధర వారాంతపు సెషన్‌లో రూ. 203 వద్ద ముగియగా.. దాని కంటే సుమారు 25 శాతం వరకు అధిక ధర చెల్లించి తిరిగి షేర్లను కొనుగోలు చేస్తుండటం విశేషం. ఈ లెక్కన షేర్ హోల్డర్లకు స్వల్ప కాలంలో మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. జనవరి మార్చి త్రైమాసికంలో విప్రో లాభం కూడా 2 శాతం తగ్గింది. మరోవైపు ఐటీ స్టాక్స్‌లో ఒకవైపు తీవ్ర అమ్మకాల ఒత్తిడి పెరిగిన సమయంలో విప్రో ఇలా బైబ్యాక్ ప్రకటించడం గొప్ప విషయంగా మార్కెట్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. కంపెనీ తన సొంత వాటాలను బహిరంగ మార్కెట్ నుంచి లేదా ప్రస్తుత వాటాదారుల నుంచి నేరుగా తిరిగి కొనుగోలు చేసే ప్రక్రియనే షేర్ బైబ్యాక్ అంటారు. షేర్ బైబ్యాక్ ద్వారా కంపెనీ తన వద్ద ఉన్న మొత్తం షేర్ల సంఖ్యను తగ్గిస్తుందని చెప్పొచ్చు. ఇలా మార్కెట్లో షేర్ల సంఖ్య తగ్గడం వల్ల ఒక్కో షేరుపై వచ్చే ఆదాయం పెరుగుతుంది. ఇంకా కంపెనీనే అధిక ధర చెల్లించి తిరిగి కొనుగోలు చేయడం వల్ల వాటికి డిమాండ్ పెరిగి.. షేరు ధర మళ్లీ పెరిగే అవకాశం ఉంటుంది. డివిడెండ్ ద్వారా కంపెనీ తన లాభాల్ని షేర్ హోల్డర్లతో పంచుకునేందుకు ప్రత్యామ్నాయంగా షేర్ బైబ్యాక్ ఆప్షన్ ఎంచుకుంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14